ఉత్తరాలు

దీపావళి ప్రత్యేక సంచిక

ఎంతో ఆశతో ఎదురు చూచిన ఆంధ్రపత్రిక వారపత్రిక దీపావళి సంచిక చాలా నిరాశ కలిగించింది. ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందిన కథలు చాలా అసహజంగా వున్నాయి. మూడవ బహుమతి పొందిన కథ చాలా సహజంగా, ఉదాత్తంగా వుంది. మూర్తి లాంటి అమాయకులను, సహృదయులను మనం జీవితంలో అప్పుడప్పుడూ అక్కడక్కడా కలుసుకుంటుంటాము. శ్రీరంగధామ్ గారు కథను అతి మెలకువతో సహజంగా చిత్రించారు. దీనికి ప్రథమ బహుమతియిచ్చి వుండాల్సింది. "కీలుబొమ్మలు" రచయిత రంగధామ్ గార్కి అభినందనలు.

అనసూయబేగ్ [మద్రాసు]

*　　*　　*

దీపావళి సంచిక ఆశించినంతగా ఆనందాన్ని కలిగించలేక పోయిందని తెలుపుటకు చింతిస్తున్నాను. ముఖ్యంగా కథల విషయం తీసుకుంటే, వచ్చిన కథలను సరిగ్గా పరిశీలించకుండా మీరు బహుమతులను నిర్ణయించినట్లు తోస్తోంది. మొదటి బహుమతి కథ "కోరిక" లో రచయిత్రి ఒక చిన్న పొరపాటు రాశారని తెలుపుటకు విచారిస్తున్నాను. అదేమంటే 42 వ పేజీలో రావు గారిని రెవిన్యూ ఇన్స్పెక్టరుగా గుంటూరు వేసినట్లును, తరువాత కాకినాడ ట్రాన్సుఫర్ చేసినట్లు రాశారు. రాష్ట్ర ప్రభుత్వోద్యోగులను రిటైరు అయ్యేవరకు ఒకే జిల్లాలో ట్రాన్సుఫరు చేస్తూ వుంటారు. కాని, రచయిత్రి గుంటూరు జిల్లా నుండి తూర్పు గోదావరికి [అమాంతంగా] బదిలీ చేసినట్లు రాశారు. రచయిత్రి యీ పొరపాటును గమనించ కోరుతున్నాను.

ఎ. ఎస్. వి. ఎల్. నరసింహాచారి, [మైసూరు]

*　　*　　*

దీపావళి కథల పోటీలో ప్రథమ బహుమతి పొందిన శ్రీమతి పత్రి రామసీత కథ 'కోరిక' ఆసక్తిజనకంగా వుంది.

ద్వితీయ బహుమతి పొందిన శ్రీశలేళ్లపల్లి వెంకటలక్ష్మీనారాయణ కథ 'స్వార్థంలో నిస్వార్థం' ఏప్రత్యేకతా లేకుండా అతి సాధారణంగా వుంది.

మూడవ బహుమతి పొందిన శ్రీ రంగధామ్ కథ 'కీలుబొమ్మలు' బహుమతి యోగ్యంగా లేదు.

శ్రీ శ్రీకృష్ణ 'న్యూఢిల్లీ లేఖ'లో 'శ్రీమతి ఇందిరా గాంధి పద్మ వ్యూహం!' గూర్చి లోతుకువెళ్ళి చర్చించారు. క్రమక్రమంగా 'ఆంధ్ర సచిత్రవారపత్రిక' ఒక సినిమా పత్రికగా మారిపోతుందేమోనని భయంగా వుంది!

పండుగలకు పబ్బాలకు తప్ప కవితలు తరచుగా ప్రచురించటం లేదు!

ఏ. సూర్యప్రకాశ్, [నిజామాబాద్]


*　　*　　*


దీపావళి కథల పోటి నిర్ణయాలు చాలా అన్యాయంగా ఉన్నవి. ప్రథమ బహుమతి కథ ఆశించినంత ఉత్తమంగా లేదు. కీలుబొమ్మలు బాగున్నది. ఏమైనా న్యాయంగా నిర్ణయం జరగలేదు. మీరు కొందరు రచయితలనే దృష్టిలో పెట్టుకుంటారనుకుంటాను. మీరీ లేఖ ప్రచురిస్తారనే ఆశతో వ్రాయుటంలేదు.


శ్రీమతి శ్రీదేవి, [అనంతపురం]

*　　*　　*


దీపావళి సంచిక చాలా బాగున్నది. అందులో "స్వార్థంలో నిస్వార్థం" కథ నాకు చాలా బాగా నచ్చినది. వ్రాసిన రచయితకు, ప్రకటించిన మీకును నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు. ఇంకా "ఒకవారం విపరీతం" "ధర్మపథం వంటి శీర్షికలు చాలా బాగున్నవి. బహుమతులు పొందిన కథలు కూడా చాలా బాగున్నవి. ఈ దీపావళి శుభసమయముతో







సవ్యమైన పెంపకానికి రక్తి బోర్న్‌విటా శక్తి!



ఎదిగే వయసులోని చదువుకొనే పిల్లలకు రోజువారీ భోజనంవలన చేకూరే శక్తి చాలదు. వారికి కలిగే శక్తి అంతా చదువుల్లో ఆటలల్లో హరింపు అయిపోతుంది. పిల్లల సవ్యమైన పెంపకానికి సరియైన పోషణకు అధిక శక్తి చాల అవసరం. తగిన శక్తిని సమకూర్చేందుకు వారికి ప్రతిరోజూ బోర్న్‌విటా ఇవ్వాలి. బోర్న్‌విటాతో పిల్లలు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండగలరు.

రుచికరమైన శక్తి పోషకమైన బోర్న్‌విటా కోకో, పాలు, మాల్ట్, పంచదారల సంతులిత మిశ్రమము, షరి దీనిని, తయారుచేసేవారు—క్యాడ్‌బరీస్



శక్తి, ఉత్సాహం — మరియు రుచికోసం క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా!

ఉత్తరాలు

మీరు ప్రచురించిన అన్ని శీర్షికలు పత్రికకు వన్నె తెచ్చినవి.

ప్రభాకరరావు, [విజయవాడ]

*　　*　　*

'కోరిక' : వస్తువు సామాన్యమైనదే అయినా చెప్పిన విధానంలో కథకి అందమూ, బలమూ చేకూరాయి. భార్యా విధేయులైన భర్తల గురించిన వ్యంగ్యచిత్రాలు చూడగా చూడగా జనించిన కథలా వుంది. వేరుశనగ కాయల ద్వారా—మనస్తత్వం పరిశీలనలో రచయిత్రికి గల పదును కనిపిస్తుంది. రావుగారి కోరిక సమర్థనీయమైనది కాకపోయినా, ఆయన మీద సానుభూతి మిగులుతుంది.'

'స్వార్థంలో నిస్వార్థం' : చెప్పిన విషయం చక్కటిదే. కాని కథలో బలం కనిపించడం లేదు. కామేశ్వరమ్మ లాంటి మనుష్యులు చూద్దామంటే కనిపించరు సాధారణంగా . కనుకనే కథలో అసహజత్వం కనిపిస్తుంది. 'కీలుబొమ్మలు' మంచి కథ. చెప్పిన విధానంలో గొప్పతనం లేకపోయినా, మనస్తత్వ చిత్రణలోనూ, సంఘటనా కల్పనలోనూ అందం వుంది. కష్టాలు అనుభవించి, జీవితాన్ని బాధల్లో రంగరించి వృద్ధిలోకి వచ్చిన మనిషిలో సర్వసాధారణంగా ఔదార్యం చోటు చేసుకుంటుంది.. కలెక్టరు గార్ని ఆదిలో కఠినంగా చూపించడం వల్ల రచయిత తప్పటడుగు వేశారా అనిపిస్తుంది. మొత్తానికి కథల్లో వెలుతురుంది.

"మధురమూర్తి" [పిఠాపురం]

వ్యాసాలు

మీరు 14-11-69 ఆంధ్ర సచిత్రవార పత్రికలో ప్రచురించిన డాక్టరు మర్రి చెన్నారెడ్డి గారి 'ప్రత్యేక తెలంగాణా ఎందుకు' అన్న వ్యాసం చదివాను. అందరికీ అర్థమయేటట్టుగా ఆయన వివరించాననుకున్నారేమో గాని జరిగిన అనర్థాలకు, ధన మాన ప్రాణ నష్టాలకు, అలముకున్న అశాంతికి, పోగొట్టుకున్న శాంతి భద్రతలకు కారణం ఎవరో ఏమిటో సూచాయగానైనా వ్యాసంలో పేర్కొన్నారు కారు. జరిగిన నష్టానికి బాధ్యులు ఎవరు? భర్తీ ఎవరు చేస్తారు? పోయిన ప్రాణాల్ని ఎవరు తిరిగి తెస్తారు? అత్తమీది కోపం దుత్తమీదలా అమాయకులైన ప్రజలమీదా ప్రభావం! దీనివల్ల ఒరిగింది ఏమిటి? ఉన్న కొద్దిపాటి సానుభూతినైనా పోగొట్టుకోవడం. జరుగుతున్నది గాంధి శతజయంతి సంవత్సరం ! అందరూ అహింసావాదులే. జరుగుతూన్న కాండ ప్రత్యక్ష నిదర్శనం. ఏమంటారు?

పె. జ. అ., (ఆగ్రా)

*　　*　　*

రాయలసీమ వాసిగా అటు సర్కారాంధ్రులకు తెలంగాణా తెలుగువారికి నా విన్నపము.

రాయలసీమలో స్వతంత్రానంతరము చెప్పుకోదగిన అభివృద్ధి తుంగభద్ర 'హైలెవెల్ కాలువ' దానిక్రింద మెట్ట భూములు తరి భూములుగ మార్చడం ఒక క్రొత్త సమస్య యీ ప్రాంతానికి. సర్కారాంధ్రులు కాలువక్రింద భూముల్ని ఎకరా 200, 300 రు. లకు కొని వాటిని తరభూములుగా మార్చి యిప్పుడు ఎకరా 3000 రు. లనుండి 5000 రు. ల వరకు అమ్ముతున్నారు. ఒక విధంగా సర్కారాంధ్రులు యీ ప్రాంతాన్ని మాగాణి భూములుగా మార్చడానికి ముఖ్య కారకులైరి. మరి యీ విషయాన్ని రాజకీయపు పెట్టుగా వుపయోగించుకోవచ్చు. మరి ఒక సత్యం మాత్రము మరువకూడదు. వారు యీ దూరప్రాంతాలకు లాభాపేక్షతో నైనగాని వచ్చి చాల మార్పుకు కారకులైనారు. మరి యీ నాడు వారిని తరిమికొట్టడం ఏదో రాజకీయ సాకుతో వివేకము అనిపించుకుంటుందా!

ఒక విషయము గమనించవలసిన దేమనగా వుద్యోగులలో చాలమటుకు సర్కారాంధ్రులే కలరు. ఉపాధ్యాయులు, కాలేజి లెక్చరర్లు, మునిసిపాలిటీ వుద్యోగాలలో ఎక్కువగ వీరు కలరు. ఇది కొంత యిప్పుడు ఆందోళనకు కారణమవుతుంది. ఇది వీరి తప్పుకాదు. వుద్యోగాలిచ్చే అధికారులదీ తప్పు. వీరు యీ విషయము గమనించి ప్రవర్తించటము చాల ముఖ్యము. పై ఉద్యోగ నియామకాల్లో ఆయా ప్రాంతాల వారికి ప్రాముఖ్యము యివ్వడము అతి అవసరము. క్రొత్త ప్రాంతాలకు వచ్చి నివసించువారికి ఆయా ప్రాంతాల వారితో కలసి మెలసి జీవించడము చాల అవసరము. ఉన్న సర్కారాంధ్రులలో మెజారిటీ కొంత ఎక్కువ తనాన్ని ప్రదర్శించుతారు. తామెక్కువని, యితరులు చాల వెనుకబడిన వారని వారి మాటలలో చేష్టలలో ఎదుటవారు బాధపడునట్లు వ్యక్తీకరించుచున్నారు. ఇది వెంటనే సర్కారాంధ్రులు, ముఖ్యంగా అట్లా ప్రవర్తించేవారు గమనించవలయునని నా విన్నపము. ఇటు వుద్యోగాల్లో వున్న సర్కారాంధ్రులు 'యివి ప్రాంతాలా? మీరు మనుషులా?' అన్నట్టు ప్రవర్తించడము చాల గమనించుచున్నాము.

ఈ సర్దుబాట్లు చేసికొంటె అఖండ ఆంధ్ర వర్ధిల్లడము చాల సులభము. బుద్ధిమంతులైనవారు, జ్ఞానులైనవారు వివేకవంతులైనవారు యీ విషయాల్ని తప్పక గమనించుతారను నమ్మకముతో యిది వ్రాస్తూవున్నాను.

—కె. శివశంకర్, (కర్నూలుజిల్లా) ●

పై వారమే ప్రారంభం!

1970 లో

మీ రాశి ఫలం

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 12-12-'69
శ్రీ సౌమ్యనామ సం॥ మార్గశిర శుద్ధ చవితి

సంపుటము : 63 సంచిక : 13

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్


సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక


సరే క్రమశిక్షణ చర్య తీసుకోండి
అయితే వాళ్ళు త్వరలో చీలిపోతున్నారన్న
ఇందిరా కాంగ్రెస్‌లో
మనస్పర్థలు
పశ్చిమ బెంగాలులో పరిస్థితి
జ్యోతిబాసు
అజయ్
యువతుర్కులు
పాత కాంగ్రెస్ వారు
సంస్థానాధీశ్వరులు
కమ్యూనిస్టులు
ఇందిరా కాంగ్రెస్

22 సంవత్సరాల చరిత్ర పరిశీలన అవసరం

శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ఒక ఆశా జనకమయిన సందేశాన్ని ఇచ్చారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తూ—జవహర్‌లాల్ నెహ్రూ కుటుంబం లేని కాంగ్రెసు కాంగ్రెసు కాదన్నారు. భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టగలిగినవారు మేడమ్ గాంధిగారే అన్నారు.

'మేడమ్ గాంధిగారి తర్వాత ఎవరు?' అన్న వ్యర్థ ప్రశ్నలకి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు చక్కటి సమాధానాన్ని ఇచ్చారు. మేడమ్ గాంధి గారి తర్వాత శ్రీ సంజీవగాంధి, వారి ఇటాలియన్ భార్యా. బ్రిటన్‌లో జార్జి—6 తర్వాత ఆయన కుమార్తె సింహాసనం అలంకరించారు. అలాగే, పండిత జవహర్‌లాల్ నెహ్రూకి కుమారుడు లేక పోవటంవల్ల వారిపుత్రిక గద్దె ఎక్కవలసి వచ్చింది. నేపాల్‌లో రాజగారి కొడుకు పుట్టగానే సేనాధి పతి అయిపోతాడు. మన దేశంలో—తూర్పు ప్రాంతంలోకెల్లా పెద్ద ప్రజాస్వామ్యం అయిన మన దేశంలో—ప్రధాన మంత్రి పదవికి అర్హత పుట్టుకతోనే వచ్చేస్తుంది.

దేశసేవ...

జాతీయ పతాకం గత ఇరవయిరెండు సంవత్స రాలుగా ఎగురుతోంది. ఈ కాలంలో నెహ్రూ కుటుంబంవారు భారతదేశానికి చేసిన సేవని ఎవరూ తూచి చూడలేదు. భారతదేశం ముక్కలవటానికి వారు చేసిన కృషిని ఎంచలేదు.

కాంగ్రెస్‌నుంచి ముందు మౌలానా మహ మ్మదలీని, తర్వాత శ్రీ జిన్నాని తరిమివేసిన వారు పండిత మోతిలాల్ నెహ్రూగారే కదా? కాంగ్రెసుని చీల్చి స్వరాజ్య పార్టీని ఏర్పరిచింది వారేకదా? ఉత్తరప్రదేశంలో [లేక అప్పటి సంయు క్త రాష్ట్రంలో] ముస్లిమ్‌లీగు ఒంటి మంత్రి వర్గం ఏర్పరచటానికి నిరాకరించి వారిని అసమ్మతి వాదులుగా మార్చిన ఘనత పండిత జవహర్ లాల్ నెహ్రూదే కదా? జరిగినదంతా జరిగిన తర్వాత జ్ఞానం పెరగటం సహజం. కాంగ్రెసువారి జ్ఞానం పెరిగిందా, అన్నది ప్రశ్న.

...మూడు వంశాలు

స్వతంత్రం తర్వాత ఖ్యాతి పొందిన వంశాలలో మూడు ముఖ్యమయినవి— నెహ్రూవంశం, పంత్ వంశం, శుక్లా వంశం. రాజేంద్రప్రసాద్ వంశం, లాల్‌బహదూర్ శాస్త్రి వంశం — వీటిని కూడా నెలకొల్పటానికి ప్రయత్నాలు జరిగాయికాని అవి నెగ్గలేదు. నెగ్గకపోవడానికి కారణం, వాటికి తగి నంత మస్తత్వం లేకపోవటమే.

తమ తండ్రి తాతల గురించీ, వారు దేశానికి చేసిన సేవని గురించీ మేడమ్ గాంధిగారు చెప్పారు. ఈ సందర్భంలో మహమ్మద్ గురించిన కథ ఒకటి చెప్తాను. ఆయన ప్రతిరోజూ తన ఏకైక పుత్రిక ఇంటికివెళ్ళి ఆమెతో మాట్లాడి వస్తూ ఉండేవాడు. ఒకనాడు ఆమె నిరుత్సాహంగా ఉండటం చూసి కారణం అడిగాడు. ఆమె, ఆ దినం పని ఎక్కువ అవటంచేత అలిసిపోయాననీ, ఇస్లామ్ ప్రవక్త అయిన తండ్రి తనకి ఇద్దరు బానిసలని కుదిరిస్తే ఏమిటనీ అన్నదిట.

'తలిదండ్రు లెవరు?'

అందుకు మహమ్మద్ ఇలా సమాధానం చెప్పా డుట —'కూతురా! దేవుడు గమనించేది నీ చేతలని గాని నీ తలి దండ్రు లెవరనికాదు!?' అని.

ఈ వారం ఇండియన్ నేషనల్ కాంగ్రెసు చీలిపోయింది. ఇప్పుడు మేడమ్ ఇందిరాగాంధి కాంగ్రెసు ఒకటీ, 'పాతకాలపు' కాంగ్రెసు ఒకటి ఉన్నాయి. ఇంకా చీలికలు అతి వేగంగా ఏర్పడు తున్నాయి.

దక్షిణం — ఉత్తరం

ఈ వారం జరిగిన మరొక విశేషం హిందీ ప్రాంతం సమయిక్యత. దీనితోబాటు దక్షిణ ప్రాంతం చీలిపోవడం కూడా జరిగింది. మూడేళ్ళ క్రితం దక్షిణ భారతదేశం కలిసికట్టుగా నిలిచి భారతదేశ వ్యవహారాలలో మంచి పలుకుబడిని సంపా దించుకుంది. నేడు రెడ్డి రెడ్డితో పోట్లాడు కుంటున్నారు, సుబ్రమణ్యాలు కామరాజులతో పోట్లాడుకుంటున్నారు. మైసూరు కాంగ్రెసులో చీలిక లేవదియ్యటానికి ప్రయత్నాలు జరుగు తున్నాయి.

ఆర్థిక విధానం?

మేడమ్ గాంధిగారి మంత్రిసభ ఆర్థిక విధా నాన్ని తయారుచేసి ఇస్తుందని వార్తా పత్రికలు చాటాయి. మేడమ్ గాంధిగారు సంయుక్త ప్రభుత్వ సేవకులని నిందిస్తున్నారు. కాబట్టి మంత్రిసభ ప్రముఖులు బాబూ జగజీవన్‌రామ్, మియ్యాన్ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్‌లు అయి ఉంటారు.

అయితే పార్లమెంటు సెషంతో మేడమ్ గాంధి గారు ఆర్థిక విధానం గురించి ప్రకటనలు చెయ్య లేదు. పది నిపుణుల సంఘాలని నియమించామనీ, ఇవి కొన్ని ప్రత్యేకమయిన ప్రతిపాదనలని చేస్తా యనీ, ఇవి దేశాన్ని సోషలిజమ్ అనే లక్ష్యానికి మరింత దగ్గిరగా తీసుకుని వెడతామనీ అన్నారు.

పార్లమెంటు సమావేశంవల్ల దేశానికి ఆర్థిక, రాజకీయ రంగాలలో మార్గదర్శనానికి తోడ్పడే విధానాలు ఏవయినా వెలువడ్డాయా అంటే అదీ లేదు.

ప్రగతికి అడ్డంకులు తొలగాయని కొన్ని పత్రికలు అన్నాయి.

శ్రీ నెహ్రూ 17 సంవత్సరాలు ప్రధాన మంత్రిగా ఉన్నారు.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి 18 నెలలు ప్రధాన మంత్రిగా ఉన్నారు.

మేడమ్ ఇందిరాగాంధిగారు మూడు సంవత్స రాలుగా ప్రధానమంత్రిగా ఉంటున్నారు.

ప్రగతికి అడ్డు ఎవరు?

ఈ కాలంలో ప్రగతికి అడ్డు పెట్టినవారు ఎవరు? తమ కాబినెట్‌లో మేడమ్ గాంధికి అడ్డుగా ఏ ఒక్కరయినా ఏ ఆర్థిక విధానం విషయంలో నయినా అడ్డువచ్చారా? బాంకుల 'సోషల్ కంట్రోల్' లేక సామాజికాధికారానికి ఆమె కూడా అంగీకరించ లేదా? చిన్న పిల్లలకోసం పథకం తయారు చేశా మని ఆమె అన్నారు. ఆ పథకాన్ని ఆమె శాసన సభలో వెల్లడించారా? ఎవరయినా విరోధంగా వోటు వేశారా? 'సిండికేట్'వారు అడ్డుపడే ఆర్థిక సాంఘిక సంస్కరణలు ఏమిటి?

మేడమ్ గాంధిగారు కమ్యూనిజమ్‌ని ఖండిం చారు. తాము కూడా వారి పద్ధతులనే అనుస రిస్తున్నారా, లేదా? వర్గ యుద్ధం అనేది కమ్యూ నిస్టుల ఆయుధం. ఈ ఆయుధాన్ని ఆమె తండ్రి గారయిన శ్రీ నెహ్రూ ఎప్పుడూ వాడలేదు. రెండు కాంగ్రెసు సభలూ తీర్చలేని ఈ సమస్యని ఎన్నికలే తీరుస్తాయని శ్రీ కామరాజు అన్నదాంట్లో అతిశయోక్తి లేదు.

22 ఏళ్ళ ఫలితం

గత 22 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలన ఫలితం ఏమిటి? ప్రత్యక్ష స్వరూపంలేని కార్మికవర్గం, అశక్తతతో నీరసించిపోయిన మేధావులు, నిరాశతో కుంగి పోయిన మధ్య తరగతి, ఇవే. బ్రిటిషు పరిపాలన ఊపు వల్ల ననండి, కొందరు అగ్రనాయకుల నిస్వార్థకృషివల్ల ననండి — భారతదేశంలో కొన్ని ఏళ్ళు నిలకడగా ఉంటూ వచ్చింది. పాకిస్తాన్, బర్మా, సిలోన్‌లతో పోల్చి చూస్తే ఇది హర్షణీయంగా కనిపించేది. ఈ నిల కడ వల్ల పరిశ్రమలు అభివృద్ధి అయ్యాయి, సంపద పెరిగింది.

భయాందోళనలు

ఆరు నెలలుగా ఈ పరిస్థితి మారిపోతోంది. భద్రత నశించి పోతోంది. నాయకులలో భయాందోళనలు అధికం అయ్యాయి. ఎవరిని చూసినా ఎవరికీ నమ్మకం కలగటం లేదు.

నిలకడని ఈ విధంగా ధ్వంసం చేసినది ఎవరో ముందు చరిత్రకారులు నిర్ణయిస్తారు. అయితే విధ్వంసం జరిగిందన్న సత్యాన్ని మాత్రం కాదనలేము. ఇటీవల పంటలు బాగా పండాయి కాని ఆర్థిక పరిస్థితి బాగా లేదు. దీనికంతా కారణం రాజకీయాలలో కల్లోల పరిస్థితులే. పరిపాలనలో ప్రజాసేవకుల స్వాతంత్ర్యాన్ని పార్లమెంటులో బిల్లుల ద్వారా తగ్గిస్తున్నారు.

నిస్వార్థమా ?

ప్రతిపక్షాల మద్దత్తుతో మేడమ్ గాంధి ప్రభుత్వం నిలవగలుగుతోంది. (ఈ మద్దత్తు నిస్వార్థమయినది కాదు.) 'రాబాత్' మీద వోటింగు దీనిని నిరూపించింది. అప్రమత్తతలో ప్రవర్తించక పోతే ఎటువంటి ప్రభుత్వమయినా పడిపోగలదు.

అప్పుడు రాజ్యాంగం ప్రకారం జరగవలసినవి రెండు — మేడమ్ గాంధిగారు ప్రతిపక్షాల వారితో అయిక్య సంఘటన నయినా నిర్మించవచ్చు, లేదా పార్లమెంటుని రద్దు చెయ్యమని రాష్ట్రపతి నయినా అడుగవచ్చు.

ఎన్నికలు


అంటే, మధ్యంతర ఎన్నికలు తప్పవని తోస్తుంది. భారతదేశపు ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగుస్తుంది. ఫిబ్రవరి 28నాడు బడ్జెటుని సమర్పించి పార్లమెంటుని రద్దు చెయ్యవచ్చునని ఒకవర్గం వారు అంటున్నారు. ఆరు నెలలదాకా ఎకవుంట్లని వోటు చెయ్యవచ్చునని వీరి అభిప్రాయం. ఇది రాజ్యాంగానికి విరుద్ధం. ఎందుచేతనంటే ఈ 'ఎకవుంట్లని వోటు' చేసే పద్ధతి బడ్జెటు మీద సమగ్ర చర్చ కోసం చేసినదికాని కొత్త ఎన్నికలు జరపటానికి కాదు. అదీకాక, నేటి అస్థిమిత వాతావరణంలో మేడమ్ గాంధిగారు తిరిగి అధికారం చేజిక్కించుకోగలరా అనేది ఆలోచించతగ్గ విషయం. ఇంకా చెప్పాలంటే, నేటి ప్రభుత్వం తన వారసులకి వర్తించే కర్చులనిగాని సుంకాలనిగాని ఎలా నిర్ణయించగలదు? నిలకడగా ఉన్న పరిస్థితులలోనే 'కుంటి ప్రభుత్వం' బడ్జెటుకి, గౌరవం ఉండదు.

రాజ్యాంగం దుర్వినియోగం

బడ్జెటునంతటినీ ఆర్డినెన్సుల ద్వారా జారీ చెయ్యటం రాజ్యాంగాన్ని దుర్వినియోగం చెయ్యటమే అవుతుంది. దీనిని ఎందరో కోర్టులద్వారా ఎదురిస్తారు.

దీనంతటిని బట్టీ మనం గ్రహించగలిగేది — 31—3—1970 తర్వాత కర్చులకి పార్లమెంటు ఆమోదం లభించేట్లు ఎన్నికలు జరపాలి. ముందు ఎన్నికలు పెట్టి 15—2—1970 నాటికి కొత్త పార్లమెంటు వచ్చే ఏర్పాట్లు చెయ్యవచ్చును. 15—2—1970 గడువు తేదీ కాబట్టి తగిన ఏర్పాట్లు బాగా ముందు జరగాలి.

మేడమ్‌గాంధిగారు ఇప్పుడు వోటర్లని ఆకర్షించటం అవసరం. అందుకనే ఆమె మూడవ భత్యాల సంఘం ఏర్పరుస్తున్నట్లు ప్రకటన వెలువడింది. దీనిద్వారా రక్షణశాఖ వారికి లాభం కలుగవచ్చు. ఇదంతా రాజకీయ సుస్థితిని నెలకొల్పగలదా? ఏమో! ●



26—11—69 తేదీ 'దినతంతి' దినపత్రికలో కింది వ్యాసానికి సంబంధించిన ప్రకటన ఒకటి పడింది. పయి కార్టూను ఆ ప్రకటనలోనిది.

[పెద్ద సర్క్యులేషన్, ద్రావిడ మున్నేట్ర కజగమ్‌తో దగ్గిర సంబంధంకల 'రాణి' అనే తమిళ వార పత్రికలో పడిన ఒక వ్యాసంలో కొంతభాగం అనువాదం చేసి ఒకరు పంపగా ఈ కింద వేస్తున్నాము —సం॥]

'ఇందిరవద్ద కాంగ్రెసువారికే లేని పలుకుబడి ద్రా. ము. క. వారికి ఉంది' అని కొందరు కాంగ్రెసువారు అసూయ పడుతున్నారు. ఈ పలుకుబడి ఇంకా పెరుగుతుంది. కజగమ్‌వారు ఇందిరని బంగారు గుడ్లుపెట్టే బాతుగా చేసుకుంటున్నారు !

దీనివల్ల ఇందిర పరిస్థితి ఏ విధంగా తయారవుతుంది ?

రాష్ట్రపతి ఎన్నికలో ఇందిర కజగమ్, కమ్యూనిస్టులు మొదలయిన వారి ఆదరణతోనె సంజీవ రెడ్డిని వోడించ గలిగారు. ఆ ఆదరణతోనే ఇప్పుడుకూడా 'సిండికేట్'ని వోడించి ప్రధానిగా నిలబడ గలుగుతున్నారు.

ఈ ఆదరణ మూలంగా అసలు 'ఢిల్లీలో కాంగ్రెసు ప్రభుత్వం నడుస్తోంది' అనటానికి వీలు చేకూర్చే పరిస్థితే పోయింది ఇక ఐక్య సంఘటన ఏర్పరిచే పరిస్థితి రానున్నది. దానికి ఇందిర ఒప్పుకొనకపోతే మధ్యంతర ఎన్నికలు జరుగుతాయి. ఎలాగూ 1972 లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయి.

అప్పుడు ఇందిర వేరుగా నిలిచి పోటీచెయ్యటం వీలు కాదు. అందరితోనూ కలిసి మాత్రమే పోటీ చెయ్యటానికి వీలు కలుగుతుంది. వేరుగా పోటీ చేసినట్లయితే ఆమెని ఎవరూ ఆదరించరు. కాంగ్రెసు వోట్లు తగ్గిపోతాయి. కాంగ్రెసు పెద్ద నష్టానికి పాలవుతుంది.

(30-11-69 'రాణి' వారపత్రిక సౌజన్యంతో)

(ముగ్గురు మూర్ఖులు)

రామలింగని ప్రశ్న



'సినిమాల్లో మత ప్రచారం' అనే విషయాన్ని యిదివరకు నువ్వు చెప్పినప్పుడు 'సంఘర్ష' సినిమాను గురించి ప్రస్తావించావు' అంటూ చిదంబరం చెప్పడం ప్రారంభించాడు:

'రాక్షసులు (దుర్మార్గులు) హిందువుల్లోనే ఉంటారు' అని అర్థం వచ్చేటట్లుగా 'హిందూ ఓం మేహీ ఐసీ బడే బడే రాక్షస్ హోతేహై' అని సదరు సినిమాలో ఉందని నువ్వు అన్నావు. 'హిందూ ఓం మేహీ' అని కాకుండా హిందూ ఓం మేభీ' అని ఉందని కొందరు అనవచ్చును. 'హిందూ ఓం మేభీ' అని అంటే 'హిందువుల్లో కూడా రాక్షసులు ఉంటారు' అనే అర్థం వస్తుంది'

'మంచి వాళ్లు, చెడ్డవాళ్లు అన్ని మతాల్లోను ఉన్నారు. అందుచేత హిందూ మతంలో కూడా రాక్షసులు ఉన్నారు అనే అర్థంలో 'హిందూ ఓం మేభీ' అని ఉంటే నీ అభ్యంతరం యేమిటి?' అని చిదంబరం ప్రశ్నించగా చూడామణి చెప్పడం ప్రారంభించాడు.

'సంఘర్ష' సినిమాలో 'హిందూ ఓం మే హీ' అనే ఉన్నది కాని హిందూ ఓం మే భీ' అని లేదు. అలాగ ఉండడానికి అవకాశం కూడా లేదు.

'హిందువులకు అవమానాన్ని కలిగించేటట్లుగా హిందూ ఓం మేహీ ఐసే బడే బడే రాక్షస్ హోతేహై' అనే సంభాషణ 'సంఘర్ష' సినిమాలో ఉన్నదని తే 26–1–1959 దీ ఆర్గనైజరు పత్రిక ప్రకటించింది. ఆ పత్రిక ఈ విషయాన్ని ప్రకటించి యిప్పటికి సుమారు పది నెలలు గడిచినా 'ఆ సంభాషణ అలాగున లేదు' అని యింతవరకూ యెవరూ ఖండించ లేదు.

'అదీ గాకుండా 'హిందువుల్లోకూడా రాక్షసులు ఉన్నారు' అని యెవరైనా అనదల్చుకొన్నట్లయితే, ఆ వాక్యానికి ముందు కనీసం యింకొక వాక్యమైనా చేర్చవలసి ఉంది. 'కూడా' అని ఒక వాక్యంలో చేర్చాలంటే, దానికి ముందు మరొక వాక్యం ఉండి తీరాలి కదా!

'ఉదాహరణకు 'యెల్లయ్య చెడ్డవాడు' అని ముందు వాక్యం ఉంటే తరువాత వాక్యంలో 'పుల్లయ్యకూడా చెడ్డవాడు' అని అనవచ్చును. అంతేగాని ముందుగానే పుల్లయ్య కూడా చెడ్డవాడు' అని అనడానికి అవకాశం లేదుకదా!

అందుచేత 'సంఘర్ష' సినిమాలో 'హిందూ ఓం మేహీ' అని లేదు హిందూ ఓం మేభీ' అని ఉన్నదని యెవరైనా నీతో అన్నట్లయితే, తెనాలి రామలింగడు వేసిన ప్రశ్నలాంటి ప్రశ్న నువ్వు వారిని వేయవచ్చును' అన్నాడు చూడామణి.

'తెనాలి రామలింగడు వేసిన ప్రశ్న యేమిటి?' అని చంద్రలావు ప్రశ్నించగా

చూడామణి తిరిగి చెప్పడం ప్రారంభిం చాడు.

'ఒకప్పుడు శ్రీకృష్ణదేవరాయలు ఒక శత్రురాజుతో ఒడంబడిక చేసికోవలసి వచ్చింది. రాయల ఆస్థానంలో ప్రసిద్ధులైన కవులు చాలామంది ఉన్నారు అని అందరకూ తెలుసును కాబట్టి ఆ శత్రు రాజు ఒడంబడికలో ఒక షరతును చేర్చాడు రాయల ఆస్థానంలో ఉన్న కవులు మహా భారతాన్ని తన పరంగా రచించి తనకు అంకితం యివ్వాలని ఆ శత్రురాజు కోరాడు. శ్రీకృష్ణదేవరాయలకు తిమ్మరుసుకూ కూడా ఆ షరతు యిష్టం లేదు కాని రాజకీయ పరిస్థితుల ఒత్తిడివలన ఆ షరతుకు వారు అంగీకరించక తప్పలేదు.'

'తరువాత శ్రీకృష్ణదేవరాయలు శత్రు రాజుయొక్క షరతును గురించి పెద్దన మొదలైన కవులకు తెలియజేశాడు. మహా భారతాన్ని ఆ శత్రురాజు పరంగా రచించి అతనికి అంకితం యివ్వవలసినదిగా రాయలు పెద్దనాదులను ఆజ్ఞాపించాడు.'

'మహాభారతాన్ని ఆ శత్రురాజుకు అంకితం యివ్వడం పెద్దనకే గాకుండా మిగిలిన కవులలో యెవరికీ కూడా యిష్టం లేదు. అయినా రాజాజ్ఞను ఉల్లంఘించ కూడదు గదా.'

'ఈ పరిస్థితినుంచి యేదో ఒక యుక్తి పన్ని తమను రక్షించగల శక్తి ఒక్క తెనాలి రామలింగనికె ఉన్నదని కవులందరూ అనుకొన్నారు. భారతాన్ని శత్రు రాజుకు అంకితం యివ్వకుండా ఉండేలాగున చేయ మని కవులందరూ రామలింగాన్ని ప్రతి మాలారు. రామలింగడు 'సరే' అన్నాడు.

తరువాత రామలింగడు కొత్త తాటాకు పుస్తకాల కట్టలు పది బళ్ళకు సరిపోయే టన్ని తయారుచేయించాడు. కొద్ది రోజులు పోయిన తరువాత ఆ పది బళ్ళ తాటాకు పుస్తకాలతో కవులనందరనూ తీసికొని రామలింగడు శత్రురాజు వద్దకు వెళ్ళాడు:

'మహాభారతం వ్రాయడం పూర్తి అయి పోయిందా?' అని శత్రురాజు రామలింగాన్ని ప్రశ్నించాడు.

'ప్రభూ! మహాభారతాన్ని రాయడం పూర్తి అయిపోయింది కాని అందులో ఒక సందేహం రావడం వలన కొంచెం ఖాళీ ఉండి పోయింది. మీరు ఆ సందేహాన్ని తీర్చి నట్లయితే ఒక్క రోజులో ఖాళీని పూర్తి చేసేస్తాము' అన్నాడు రామలింగడు,

ఏమిటి ఆ సందేహం ?

'భారతంలో పాండవులు, కౌరవులు యుద్ధం చేస్తారు. అందులో పాండవులు జయిస్తారు. అందుచేత తమను పాండవులనుగా వర్ణించాము.'

'బాగా ఉంది'

తమ శత్రువులందరూ కౌరవులు అయినట్లు రాశాము.

'సరిగ్గానే ఉంది'

'పాండవులు అయిదుగురు అన్నదమ్ములు. వారి భార్య ద్రౌపది. అందుచేత తమరు పాండవుల్లో పెద్దవాడు అయిన ధర్మరాజు అయినట్లుగాను రాణీవారు ద్రౌపది అయినట్లుగాను వర్ణించాము.

'అదీ బాగానే ఉంది.'

'ఇందులో పాండవులు అయిదుగురూ ద్రౌపదికి భర్తలే. అందుచేత రాణీవారికి

ముగ్గురు మూర్ఖులు

మీరు మొదట భర్త అయినట్లుగా వర్ణించాము. ఇక రాణీవారికి మిగిలిన నలుగురు భర్తలుగా యెవరిని రాయమంటారో తాము ఆజ్ఞాపిస్తే, ఆ ప్రకారమే రాయగలం. దానితో భారత రచన పూర్తి కాగలదు.'

'భారతం అంటే యిదా? అయితే అసలు మాకు భారతమే వద్దు' అన్నాడు శత్రురాజు కోపంతో.

'అయితే యింతవరకూ రాసిన భారతాన్ని యేం చెయ్యమంటారు?

\ 'తగల వెయ్యండి.'

'వెంటనే రామలింగడు తాను తీసికొని వచ్చిన పది బళ్ల తాటాకు పుస్తాలకట్టలను తగులబెట్టించి వేశాడు. అప్పుడు శత్రురాజు రామలింగడు మొదలైన కవులకు దారిఖర్చులు యిచ్చి పంపివేశాడు.'

'అలాగే హిందువుల్లో కూడా దుర్మార్గులు ఉన్నారు అనే అర్థంలో 'హిందూ ఓంమేఖీ' అని 'సంఘర్ష' సినిమాలో ఉన్నదని అన్నవారిని మవ్వు యిలాగ ప్రశ్రించవచ్చును.

'హిందువుల్లో కూడా దుర్మార్గులు ఉన్నారు. అనే మాటను మేము అంగీకరిస్తాం. అయితే 'కూడా' అని హిందువులకు చేరుస్తున్నారు కాబట్టి అంతకు ముందు 'యింకో మతంలో దుర్మార్గులు ఉన్నారు' అని ఉండాలికదా! ఆ మతం యేమిటో చెప్పండి?'

ఈ ప్రశ్నకు యెవరైనా సమాధానం చెబితే దీనిమీద ఆలోచించవచ్చును.

'ఇంతకూ సంఘర్ష' సినిమాలో ఉన్న ఆ సంభాషణను పరిశీలిస్తే యేదో ఒక విధంగా హిందూమతాన్ని దూషించడమే ఆ సంభాషణయొక్క లక్ష్యం అయినట్లు యెవరికైనా కన్పిస్తుంది.'

బాల్‌రాజ్ సహానీ తన తండ్రియొక్క హత్యకు ప్రతీకారం చేయడానికి ప్రతిజ్ఞ చేస్తాడు. 'బనారస్‌లో ఒక పెద్ద రాక్షసుడు ఉన్నాడు' అని ఆ సందర్భంలో అతను పిల్లలకు చెబుతాడు.

'బనారస్ అనబడే కాశీక్షేత్రం హిందూ మతానికి కేంద్రం. ఏ పేరూ లేకుండా 'ఒక పెద్ద రాక్షసుడు బనారస్‌లో ఉన్నాడు' అని అనడం హిందూమతాన్ని దూషించడంకాదా? ఆ పెద్ద రాక్షసుడు' 'హిందూ మతమే'నని యెవరైనా ఊహించవచ్చును కదా!

ఏ పేరూ లేకుండా! 'ఒక పెద్ద రాక్షసుడు మక్కాలో ఉన్నాడు అంటే మహమ్మదీయులు యెంతటి ఆందోళన చేస్తారో యెవరైనా ఊహించ వచ్చును.


అలాగే 'ఒక పెద్ద రాక్షసుడు వాటికన్ పట్టణంలో ఉన్నాడు' అంటే క్రైస్తవులు యెంతటి ఆందోళన చేస్తారో తేలికగా ఊహించవచ్చును.

'ఈ పరిస్థితిలో 'ఒక పెద్ద రాక్షసుడు బనారస్‌లో ఉన్నాడు' అనే సంభాషణను సెన్సారుబోర్డు ఆమోదించిందంటే 'హిందూమతానికి అవమానం జరిగినా ఫరవాలేదు' అనే కదా దాని అభిప్రాయం.'

డాక్టర్ కబుర్లు

ఎల్. ఎస్. డి.

ఈ పేరు (ఇంగ్లీషు అక్షరాలలో) తరుచు వార్తా పత్రికలలో కనిపిస్తూనే ఉంటుంది ఇది 'లయసర్జిక్' ఆమ్లానికి సంబంధించిన రసాయనపదార్థం.



ఇది కొంచెం తింటే మనస్సుని మార్చివేస్తుంది. కలలు వస్తాయి, రంగులు మారుతాయి, భ్రమ కలుగుతుంది – ఇంచు మించు పిచ్చి ఎక్కుతుంది. అందుకనే మరణానికి దగ్గిరగా ఉన్న వారికి ఇది ఇచ్చి చూశారు. ఆ విధంగానయినా ఆ వ్యక్తిమనస్సు మారుతుందేమో ననీ, చావుభయం తగ్గుతుందేమో ననీ, చక్కటి కలలు వస్తాయేమో ననీ. ఈ 'చికిత్స' కొంతదాకా పని చేసిందని వింటాము. 50 మందికి ఇవ్వగా 12 మంది ఇంకా కావాలన్నారుట; 8 మంది అసలే వద్దన్నారు. (బహుశః కలకన్నా నిజమే మెరుగని ఏమో!); తక్కినవారు ఎలాగయినా ఫరవాలేదన్నారుట. ఇంకా పరిశోధన జరగాలి. (స్టాన్లీ కుబ్రిక్ స్పేస్ ఒడిస్సే. 2000 చూసినవారు 'ఎల్. ఎస్. డి. కళ'ని కొన్ని ఫ్రేమ్‌లలో చూసి ఉండవచ్చునని కొందరు అంటారు!)

హెచ్. ఎల్. హెర్షెన్‌సోన్
(కాపీరయిటు)

'హిందువులకు అవమానాన్ని కలిగించే సినిమా ప్రదర్శింపబడితే, సినిమాథియేటర్ల ఎదుట హిందువులందరూ శాంతియుతంగా పికెటింగ్ చేయాలని యిదివరకు చెప్పాను. అంతేకాదు హిందువులందరూ శాసనసభ్యుల మీద ఒత్తిడి తీసికొనివచ్చి శాసనసభల్లోను పార్లమెంటులోనుకూడా ఈ విషయంమీద చర్చ జరిగేటట్లుగా చూడాలి.'

'హిందువులు తప్పుదారులను పట్టి చెడిపోతున్నప్పుడు, ఆ హిందువులను హిందూ మతస్థునితో సంస్కరించినట్లుగా చూపించాలి. మరొక మతస్థులు వచ్చి హిందువులను సంస్కరించినట్లుగా చూపించడం హిందూమతానికి అవమానం. అలాగే హిందువులను అసమర్థులుగాను అవినీతి పరులుగాను చూపించి, అదే సినిమాలో యింకొక మతస్థులను సమర్థులుగాను నీతిమంతులుగాను చూపించడం హిందూ మతానికి అవమానం.'

'అటువంటి సినిమాలు ప్రదర్శింపబడితే, రాజకీయ భేదాలను, కులభేదాలను విస్మరించి, హిందువు లందరూ ఏకగ్రీవంగా తమ అసమ్మతిని తెలియపరచాలి. ఇటువంటి విషయాల్లో ఐకమత్యాన్ని ప్రదర్శించడం హిందువుల పవిత్ర కర్తవ్యం. మతం విషయంలో మహమ్మదీయులు చూపే పట్టుదలను హిందువులు గమనించవలసి ఉంది' అన్నాడు చూడామణి.

'ఇప్పటికే ఆలస్యం అయింది' అంటూ చంద్రలావు లేవగానే మిగిలిన యిద్దరూ అతన్ని అనుసరించారు. ●

'ఆంధ్ర' - 'తెలుగు' ఒక్కటా? వేర్వేరా?

[[ద్రావిడ భాష(లు) మాట్లాడేవారు కొందరు క్రీస్తు పూర్వం కొన్ని శతాబ్దాల క్రితం సముద్రంమీదుగా దక్షిణ భారతదేశం నైరుతి ప్రాంతానికి వచ్చి క్రమంగా తక్కిన చోట్లకి వ్యాపించారనే సిద్ధాంతాన్ని కొంతకాలంకింద హేయిమెన్ డోర్ఫ్ ప్రతిపాదించాడు 'పెద్ద రాతి సమాధుల' పరిశీలనమీద ఆధారపడిన ఈ సిద్ధాంతాన్ని కొందరు పండితులు ఖండించారు, పెద్ద రాతిసమాధులు ఉత్తర భారతదేశంలో కూడా కనిపించాయి కాబట్టి. మొత్తంమీద ద్రావిడభాషలు అనటోలియా కొండ ప్రాంతంనుంచి వచ్చినవేనని ఎందరో పండితులు నమ్ముతున్నట్లు కనిపిస్తుంది. మొహెంజదారో ముద్రలమీది 'భాష' ద్రావిడభాష అని కొందరు చెప్పగా, సంస్కృతం అని మరికొందరు అంటున్నారు. సుప్రసిద్ధ చరిత్రకారుడు రేమండ్ ఆల్చిన్ ప్రస్తుతం ముద్రల బొమ్మలని కావలిస్తే జపాన్ భాషగా కూడా నిరూపించవచ్చునన్నాడు! --సం॥]

'ఆంధ్ర', 'తెలుగు' అను ధ్వనులలో ఒకే భావము స్ఫురించుచున్నదా, లేక వేర్వేరు అర్థములు వచ్చుచున్నవా? అను అంశమును చర్చించుటయే యీ వ్యాసముయొక్క ప్రధానోద్దేశ్యము. పురాతత్వ శాస్త్రమును, ప్రాచీన భారతదేశ చరిత్రను, భాషా శాస్త్రమును సూక్ష్మముగా పరిశీలించినచో ఆంధ్ర జాతివేరు, తెలుగుజాతి వేరనియు, ఆంధ్రులభాష వేరు తెలుగుల భాష వేరనియు, రమారమి యిప్పటికి ఇరవై ఇరవై అయిదు వందల సంవత్సరముల కాలము నుండి యీ జనులు కలిసిమెలిసి ఒకే భూభాగములో వుంటూ క్రీస్తుశకము పదకొండవ శతాబ్దమునాటికి ఒకే జాతిగాను ఒకే భాష మాట్లాడు వారుగను పరిగణింప బడుతున్నారనియు తీర్మానించవచ్చును. ఆంధ్రులు ఆర్యసంతతి వారు. తెలుగువారు ద్రావిడ సంతతి వారు. సంస్కృత ప్రాకృత పాళీ భాషలు ఆంధ్రుల మాతృ భాషలు. మూల ద్రావిడ భాష కన్నబిడ్డ తెలుగు. ఆర్యులును ద్రావిడులును భారతదేశమునకు దాని వెలుపల నుండి వచ్చినవారే.

సింధూనదీ లోయలోని మహెంజదారో, హరప్పా మొదలగు బహు పురాతన నగరములందలి శిధిలాలను పరిశీలించిన శాస్త్రజ్ఞులు కొందరు అవి సుమారు క్రీస్తుకు పూర్వము 2500—2000 మధ్యకాలమునకు చెందినవని వీటిలో ద్రావిడ సంస్కృతి ఎక్కువగా గోచరించుచున్నదని అభిప్రాయమును వ్యక్తపరచిరి. అట్లైనచో ఇప్పటికి సుమారు నలుబై నలుబై అయిదు వందల సంవత్సరములకు పూర్వమే ద్రావిడ సంస్కృతి కన్యాకుమారము నుండి కాశ్మీరము వరకు వ్యాప్తి చెందినదని చెప్పవచ్చును. ఈ సింధూలోయ నాగరికతను ఆ తరువాత భారతదేశమునకు వచ్చిన ఆటవిక జాతివారైన ఆర్యులు ధ్వంసము చేసినారన్న అభిప్రాయమును కొందరు పండితులు కలిగియున్నారు. ఈ అభిప్రాయమందలి నిజానిజము లెట్లున్నను క్రీస్తుకు పూర్వము 2000—1500 సంవత్సరముల మధ్యకాలమందు ఇండో యూరోపియన్ కుటుంబమునకు చెందిన కొన్ని తెగలు యేవో తెలియరాని కారణాలవల్ల నేటి దక్షిణ రష్యా భూభాగము నుండి విడిపోయిరని అందలి ఒకానొక శాఖ తూర్పుగా బయలుదేరి బెలూచిస్థానపు ఉత్తర పర్వతశ్రేణిని దాటి హిందూ దేశమునకు వాయువ్యమూలగా వచ్చి నేటి పంజాబు ప్రాంతమున క్రీస్తుకు పూర్వము 1500నాటికి స్థిరపడినారని వారే 'ఆర్యు'లని పిలువబడుచున్నారని పెక్కుమంది చరిత్రకారులు అంగీకరించుచున్నారు.

ఋగ్వేదము ఆర్యుల మత గ్రంధము. ఋగ్వేదమునకు పూర్వపు సాహిత్యము నేటి వరకును బయలు పడలేదు. ఆర్యులు పంజాబు ప్రాంతమున వుండగా క్రీస్తుపూర్వము 1500—1000 సంవత్సరముల మధ్యకాలమందు యీ ఋగ్వేదమును ఋషులు కూర్చి యుంచవచ్చునని పలువురు చారిత్రకారులు చెప్పుచున్నారు. ఋగ్వేదమును పరిశీలించినచో ఆర్యులు భారతదేశము వచ్చునాటికే యీ దేశమందు కొన్ని జాతులవారు గలరనియు వారిని 'దస్యులు' 'దాసు'లు 'రక్షసు'లు 'అసురు'లు 'నిషాదు'లు అని ఆర్యులు పిలిచెడి వారనియు తెలియుచున్నది. ఈ జాతుల మతములు వేరు మరియు భాషలు వేరు.

వేద సాహిత్యములో చేరిన ఐతరేయ బ్రాహ్మణము గూడ యీ విషయమునే ధృవీకరించుచున్నది. ఈ బ్రాహ్మణము క్రీస్తుకుపూర్వము ఐదవ శతాబ్ది నాటిదని కొందరు చెప్పుచున్నారు. ఈ గ్రంథమందిట్లున్నది.

> త ఏ తే౽౦ధ్రాః పుండ్రాః శబరాః పులిందా
> మూతిబా ఇత్యుదంత్యా బహవో భవంతి
> వైశ్వామిత్రా దస్యూనాం భూయిష్ఠాః

పై మంత్రము వలన రెండు విషయములు స్పష్టముగా తెలియుచున్నవి. నేటి ఆంధ్రప్రదేశ్‌లోని సముద్రతీర ప్రాంతమందును శిలభూమియందును క్రీస్తుకు పూర్వము ఐదవ శతాబ్దినాటికి 'దస్యులు' అని పిలువబడే జాతులవారుండెడి వారనియు ఉత్తర భారతదేశమునుండి దక్షిణ దిశగా తూర్పు సముద్ర తీర ప్రాంతమునకే వచ్చిన ఆర్యగణము ఆంధ్రులనియు, దస్యులు ఆర్యులు క్రీస్తుకుపూర్వమే ఐదవ శతాబ్ది నాటికే కలిసిరనియు తేలుచున్నది. క్రీస్తుకు పూర్వము ఐదవ శతాబ్దినాటికీ ఆంధ్రులు నేటి ఆంధ్రప్రదేశ్‌నందు స్థిరపడిరని చెప్పవచ్చును. ఆ నాటి ఆంధ్రులభాష సంస్కృత, ప్రాకృతములు మరియు వారి మతము వైదీకమో బౌద్ధమో.

ఆంధ్రులు తమతోబాటు ఆర్యమతములైన వైదిక బౌద్ధములను, ఆర్యభాషలైన సంస్కృత, ప్రాకృత, పాళీలను యీ ప్రాంతమునకుగొని వచ్చిరి. వీరు స్థానికులైన దస్యులను లోంగగొట్టిరి మరియు వారి మతమును అణగద్రొక్కిరి. దేశీయ భాషలను నిరాదరించిరి. ఈ ఆంధ్రులే రాజ్యములను సామ్రాజ్యములను, మహాసామ్రాజ్యములను స్థాపించిరి. వీరి యొక్క వైదిక బౌద్ధమతములు విలసిల్లినవి. వీరి యొక్క మాతృభాషలైన సంస్కృత ప్రాకృతములు గ్రాంధికములై రాజస్థానముల నలంకరించి గౌరవమర్యాదల నందినవి. ఇన్నిటికు పెక్కు ఆధారములు గలవు. మౌర్యచంద్రగుప్తుని కాలమునాటి గ్రీకురాయబారి మెగస్తనీసు వ్రాతలు, అశోకచక్రవర్తి పదమూడవ శిలాశాసనము, కృష్ణానదిలోయలోని భట్టిప్రోలు అమరావతి నాగార్జునని కొండలలో గల బౌద్ధ చైత్యములు స్థూపములు విహారములు అందలి శిల్ప కళాఖండములు, శిలాశాసనములు నాణెములు, మత్స్య వాయు బ్రహ్మాండ భాగవత విష్ణుపురాణములు సంస్కృత ప్రాకృత తమిళ గ్రంధము లనేకములు విదేశీయుల రచనలు యీ విషయమున ప్రబల నిదర్శనముల నిచ్చుచున్నవి.

ఆర్యులు ఆర్యావర్తనము నుండి దక్షిణాపదమునకు వచ్చి దండకారణ్యమున గోదావరీ తీరమున స్థావరములు ఏర్పరచుకొను సందర్భములలో వీరికి స్థానికులతో ఎన్నో పోరాటములు చేయవలసి వచ్చియుండెడిది. ఈ సంఘర్షణలే సంస్కృతమున ఆదికావ్యమైన వాల్మీకి రామాయణము నందు ప్రతిబింబించుచున్నవి. వాల్మీకి రామాయణమును క్రీస్తుపూర్వము ఒకటవ శతాబ్ది నాటిదిగా కొందరు లెక్కించుచున్నారు. రామాయణమందు విశ్వామిత్రుడు దశరథునితో అంటాడు గదా—

> అహం నియమ మాతిష్ఠే సిద్ధ్యర్థం పురుషర్షభ!
> తస్య విఘ్నకరే ద్వౌతు రాక్షసౌ కామరూపిణౌ
> వ్రతేతు బహుశశ్చీర్ణే సమాప్త్యాం రాక్షసౌ

విశ్వామిత్రుడు

యాగరక్షణకై సుబాహు మారీచులను గురించి విశ్వామిత్రుడు ఇట్లు చెప్పెను. "నేను యజ్ఞయాగాదులను వ్రతములు జరుపుచుండగా మారీచ సుబాహులను రాక్షసులిద్దరు వచ్చి అటంకములు కలుగజేయుచున్నారు" ఇట్లు చెప్పి విశ్వామిత్రుడు తన వెంట రామలక్ష్మణులను తాటక వనమునకు తీసికొని పోయెను. అట విశ్వామిత్రుడు రామలక్ష్మణులతో తాటక మారీచులను గురించి వివరిస్తూ తాటకను యక్షిణిగాను, మారీచుని యక్షుని గను వర్ణిస్తాడు. ఇందువల్ల మనకు తెలియవచ్చునదేమనగా క్రీస్తుకు పూర్వమే దండకారణ్య మందలి గోదావరీ తీరమున రక్ష, యక్ష గణములు అను పేర్లతో పిలువబడే స్థానిక జాతులుండెడివారు. అమరావతి, నాగార్జునుని కొండ లలో దొరికిన పెక్కు యక్షిణీ యక్షుల శిలా విగ్రహములు, ప్రతిమలు యీ విషయమును బలపరచుచున్నవి. రామాయణమందలి సంఘటనలలో నేటి 'ఆంధ్ర గోదావరి' అను పుణ్యభూమి చిహ్నములు కనిపించుచున్నవి.

ఉత్తర భారతదేశము ఆర్య సంస్కృతికిని, దక్షిణ భారతదేశము దక్షిణ ప్రాంతము ద్రావిడ సంస్కృతికిని యీ రెండు భాగములు ఆర్య ద్రావిడ సంస్కృతుల రెండిటి సమ్మేళనమునకును నిలయములైనవి.

క్రీస్తుశకము పదకొండవ శతాబ్దము వరకు నేటి "ఆంధ్రప్రదేశ్" లో చేరిన భూభాగమును ఏలిన మండలాధిపతులు సామంతులు చక్రవర్తులు మహారాజులు అందరును తాము ఆర్య సంతతికి చెందినవారమని సగర్వముగా చెప్పుకొనిరి శాతవాహనులు ఇక్ష్వాకులు పల్లవులు బృహత్ఫలాయనులు ఆనందగోత్రికులు శాలంకాయనులు విష్ణుకుండినులు చోడులు చాళుక్యులు వీరందరును తాము బ్రహ్మర్షి సంతతి వారమనియో సూర్య వంశపు చంద్రవంశపు క్షత్రియులమనియో చెప్పుకొన్నారు ఈ రాజు లందరును వైదిక మతమునో బౌద్ధ మతమునో అవలంబించినవారే. వీరలందరకును సంస్కృతమో ప్రాకృతమో మాతృభాషగనో రాజభాషగనో వుండెడిదియే క్రీస్తుశకము 1956 వ సంవత్సరమునకు పూర్వము యున్నప్పుడును నేటి 'ఆంధ్రప్రదేశ్'లో చేరిన భూభాగమంతయు ఒకే పరిపాలన క్రింద ఉండి వున్నట్లుగా చారిత్రక ఆధారములు లేవు.


క్రీస్తుశకము పదకొండవ శతాబ్దమునకు పూర్వపు సాహిత్యమునందుగాని శిలాశాసనాదు లందుగాని నాణెముల మీదగాని తదితర చారిత్రక ఆధారములందెందును గాని 'తెలుగు' అను శబ్దమును గాని 'తెనుగు' అను శబ్దమును గాని ఉపయోగింపి యుండ లేదు అన్నిని తెలుగు అను జాతి వారుగాని తెలుగు అను భాషగాని క్రీస్తుశకము పదకొండవ శతాబ్దమునకు పూర్వము లేవనుట నిజముకాదు నాడు గోదావరి, కృష్ణ, తుంగభద్ర, పెన్నా నదుల మధ్యగల సీమభూమి ప్రాంతమున, తూర్పు తీరపు మైదానమున నివాసముండి గలిగి పేరనాట్యమయ్యూదనమును రామాయణ మహాభారతాది పురాణములనబడు దస్యులు, దానవులు, రక్షసులు అసురులు నిషాదులు అను పేర్లతో పిలువబడే గణములవారే తెలుగువారని నా మతము. ఈ గణములు మాట్లాడు భాషలే దేశియములు లేక దేశ భాషలు

క్రీస్తుశకము పదకొండవ శతాబ్దమునకు పూర్వపు సంస్కృత ప్రాకృత గ్రంథములందును శిలాశాసనములందును 'ఆంధ్ర' అను శబ్దమును ఉదహరించిరి. కాని 'ఆంధ్ర' అను శబ్దమును జాతిపరముగానో దేశపరముగానో చెప్పిరి కాని భాషాపరంగా ఒక్క తావునందును చెప్పినట్లు తోచదు. ఆంధ్ర అను శబ్దము భాషాపరంగా మొట్టమొదట నన్నయ భారతములో గద్య భాగమందు కానవచ్చుచున్నది అటులనే 'తెనుగు' అనే శబ్దము భాషాపరంగా మొట్టమొదటిసారిగా నన్నయ భారతము నందే కనిపించుచున్నది కనుక నన్నయ కాలము నాటికే అనగా పదిపదకొండు శతాబ్దములనాటికే ఆంధ్రులు తెలుగువారు అని నిర్ధారణ చేయుటకు వీలుగానంతగా పూర్తిగా జాతి సంపర్కము కలిగినది మరియు యీ ప్రజలు భాష సంస్కృత ప్రాకృతములా లేక దేశియములా అన్న భాషా విభాగములు విచక్షణలు మాయమైనవి ఆ నాటికే ఆంధ్రులు, తెలుగువారు ఒకే జాతికి చెందినవారుగా వెలుగులోకి అగుచూ వచ్చిరి

క్రీస్తుశకము పదిపదకొండు శతాబ్దములలో ఆనాటి రాజకీయ సాంఘిక మత పరిస్థితుల ప్రభావముల వలన సంస్కృత భాషా లక్షణములను వ్యాకరణమును చివరకు లిపిని దేశియపు తెనుగుకు అంటగట్టి కృత్రిమమైనదియు కేవలము గ్రంథములలో మాత్రమే నిలిచి పోయినదియు నగు 'ఆంధ్రము' 'తెనుగు' 'తెలుగు' అను పేర్లతో పిలువబడే నూతన భాషకొకదానిని సృష్టించిరి 'నన్నయభట్టు తెనుంగున నీ మహాభారత సంహితా రచన బంధురుడయ్యె జగద్ధితంబుగాన్' అని నన్నయ చెప్పుకొన్నాడే గాని నన్నయ 'ఆంధ్ర మహాభారతము' అట ఆంధ్రుల భాషయైన సంస్కృతము కాదు, యిట తెలుగువారి దేశియపు తెనుగు భాషయు కాదు సంస్కృతము రానివారికి నన్నయ భారతము అర్థము కాదు. అటులనే దేశియపు తెనుగు తెలియనివానికి కూడ యీ భారతము అర్థము కాదు. సంస్కృతము, మరియు దేశియపు తెలుగు యీ రెండు భాషలను తెలిసినవారే నన్నయ భారతమును అర్థము చేసుకొనగలరు ఇటులనే నన్నెచోడుని 'కుమారసంభవము' సంస్కృతము కాదు, దేశియపు తెనుగు కాదు. 'జాను తెనుగున' కావ్యములను వింపెదనని వాగ్దానము చేసెనేగాని నిలబెట్టుకొనలేక పోయెను. 'రంగనాథ'రామాయణమందు గోన బుద్ధారెడ్డి 'తెనుగున రామాయణము' చెప్పదలచెను రామాయణమును 'ఆంధ్రభాష'లో చెప్పదలచెను. కాని సంస్కృత భాషను విడనాడలేక పోయెను. పాల్కురికి సోమనాథుని యంతటి మహాపండితుడును "పండితారాధ్య చరిత్రము" 'తేట తెనుంగున ద్విపద రచింతు' అని దీక్షబూనియు, 'జాను తెనుగు విశేషము ప్రసన్నతకు' అని పొగడియు, 'ఆంధ్ర దేశంబు నరున బంతులు గట్టి పాడు చెన్నలర' అని ప్రస్తావించియు, ఆ ఆంధ్రదేశం పరు ను జాను తెనుగుతో నింపలేక పోయినాడు తిక్కన మహాకవి 'నిర్వచనోత్తర రామాయణము'న 'తెనుగు కవిత్వము'న చెప్పదలచెనే గాని దేశియపు తెనుగులో చెప్పలేక పోయెను. ప్రబంధ పరమేశ్వరుడైన ఎఱ్ఱాప్రగడ 'హరివంశము'న 'తెనుగుగ' నిర్వహించ పూనుకొనెను గాని అటుల చేయలేక పోయెను.

ఇట్లు ఒకానొక నాడు ఆంధ్రులు, తెలుగువారు వేర్వేరు జాతులకు చెందిన వారైనను యీనాడు ఒక్కటివారే ఆంధ్రుల భాష, తెలుగువారి భాష ఒకానొకనాడు భిన్నములైనను యీనాడు ఒక్కటె

—అన్నెం నాగేంద్రరెడ్డి



దక్షిణభారత నటీనట సమాఖ్య (న్యూఢిల్లీ) నాటక రచనల పోటీలో ఉత్తమ రచనకు బహుమతితోపాటు ఇటీవల గూడూరు, గుంటకల్లులలో జరిగిన నాటకపోటీలో (ఉత్తమ ప్రదర్శన, రచన సహా) అనేక బహుమతులు అందుకున్న 'మారీ వారని మనుషులు' నాటకం నటీనటవర్గం.

విజయవాడ రైల్వే ఇన్‌స్టిట్యూట్ (ఫోటోలో కూర్చున్నవారు ప్రదర్శించిన ఈ నాటకంలో—కూర్చున్నవారిలో (కుడినుంచి) రెండవవారు ప్రముఖ రచయిత శ్రీ శెట్టి లక్ష్మణరావ్; మూడవవారు దర్శకులు శ్రీ వి సాంబశివరావు.

ఒక వారం విపరీతం

ఫాలాక్షుడు

వంట చేస్తుండగా కొంగుకి మంట

కన్నమ్మ అనే ఆమె వంట చేస్తుండగా ఆమె కొంగుకు మంట అంటుకుని చూస్తుండగానే చీరంతా వ్యాపించిందట. ఆమె కేకలకు పరుగెట్టుకు వచ్చిన ఆమె భర్త 27 ఏళ్ళ మోహన్ మంటనార్పడానికి చేసిన ప్రయత్నంలో అతని ఒళ్ళు కూడా కాలిందట. ఇద్దర్నీ ఆసుపత్రిలో చేరుస్తే— కన్నమ్మ మాత్రం చనిపోయిందట. ఇది గుడియాతంలో జరిగింది.

కుటుంబ కలహం — ఆత్మహత్య

ఆరణికి చెందిన చిన్న సందనాసలై అనే ఒక వూళ్ళో గోవిందస్వామి అనే అతను కుటుంబ కలహా



నికి తట్టుకోలేక ఉరి పోసుకుని, దారుణంగా ఆత్మహత్య చేసుకున్నాడట. అంత దారుణమైన కుటుంబ కలహాలు ఏవిటో పోలీసు విచారిస్తోంది.

వృధా అవుతున్న ఆహార పదార్థాలు

ప్రపంచంలో ఆహార పదార్థాలు పిచ్చిగా వృధా అవుతున్నాయనీ, యీ వృధాలను 10 శాతానికి తగ్గిస్తే ప్రపంచంలో ఏ ఒక్కడికి తిండి కొరత వుండనే వుండదని రోమ్‌లో డాక్టర్ ఎడ్మన్డ్ హావ్‌మన్ అన్నారట. దేశదేశాలలో ఎలుకలు మానవుని శత్రువులనీ, ఒక ఎలుక కనీసం ఏటికి 11 కిలోల ఆహార ధాన్యం తిని, దానికి మూడు రెట్లు నాశనం చేస్తోందని కూడా ఆయనన్నారట. బ్రదర్! మీ యింట్లో ఎన్ని ఎలుక లున్నవి!! చూడుడు.

* * *

చిత్తూరులో ఒక హోటల్లో మేనేజరుగా పని చేస్తున్న రామ్మూర్తి అనే ఆయన 18వ తేదీ సాయంత్రం నాలుగ్గంటలకు మీద కిరసనాయిలు పోసుకుని నిప్పు అంటించుకున్నాడట. చావు బ్రతుకుల మధ్య ఆసుపత్రిలో చేర్చాక పోలీసులాయన్ని, "ఎందుకింత అఘాయిత్యం చేశారు" అని అడిగితే, "ఇది ఎవరి తప్పూ కాదు. నే బ్రతికి బయటపడితే మీకు కొన్ని విషయాలు చెప్తాను"అని, ఆ కొన్ని విషయాలు చెప్పే వరకూ నయినా బ్రతుకలేదట పాపం!

దేవుని పూజలో మనస్పర్థలు

తుమ్కూరుకు చెందిన కల్లుమూట అనే గ్రామంలో 500 సంవత్సరాలకు చెందిన వీరభద్రస్వామి విగ్రహమున్న ఆలయం ఒకటి వుందట. ఆ వూరిలో స్వామినిపూజించే విధానంలోనూ, పూజించే హక్కులలోనూ మనస్పర్థలు వచ్చి, ఒక వర్గంవారు రహస్యంగా ఆలయం నుంచి వీరభద్రస్వామి విగ్రహాన్ని తీసి కునిగాల్ తాలూకా మోదూరు అనే వూరుకు రవాణా చేస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారట. ఆవేశం వచ్చి, తన పంతమే నెగ్గాలి అని ఆరాటపడ్డ మానవుడు గుడ్డివాడికన్నా గుడ్డివాడై, చేసే పనులకు ఒక అంతుండదనడానికి నిదర్శనం యిదే—య్యస్

* * *

బెంగుళూరులో సుట్టిపాళయ అనేచోట కొందరు డబ్బుపెట్టి పేకాడుతున్నారట. విల్సన్‌గార్డెన్ పోలీసు స్టేషనుకు చెందిన పుట్టరాజి అనే పోలీసు అక్కడికి వెళ్ళి, వాళ్ళను అటకాయించి ఆ డబ్బు కాజేద్దామని చేసిన ప్రయత్నం వ్యర్థమయ్యేసరికి, స్టేషనుకు వెళ్లి కొంతమంది సహాయంతో అక్కడకు మళ్ళీవెళ్లి వారిని అటకాయించాడట. పేకాడుతున్న వారిని యీ పోలీసులు యిష్టారాజ్యంగాకొట్టారట. ఈ కొట్టడంలో షేక్‌అమీర్ అనే అతన్ని పోజామ తోటవైపు తరిమి తరిమి కొట్టారట. ఆ మర్నాడు అమీర్ శవం ఆ తోటలో కనబడిందట. ఈ సందర్భంలో పుట్టరాజిని, అతనితోపాటు మరో యిద్దరు పోలీసులనూ పోలీసు నిర్బంధంలోకి తీసుకుంది. కనీసం యీ మనుష్యులు తమ దుస్తులకైనా గౌరవం యివ్వకుండా తమ చెడ పనులకు యీ దుస్తులు అంతదగా తీసుకోడం కళంకం.

భార్యని హత్యా చేసిన భర్త


దశగ్రహ అనే గ్రామంలో శాంతి అనే ఒకావిడ అక్టోబరు 30వ తేదీన చనిపోయిందట. అంత్యక్రియలా అవీ జరిగాక, ఆమె చావు సహజమైనది కాదనీ, ఆమె భర్త ఆమెను హత్య చేశాడనీ పోలీసులకు అందిన వార్తను బట్టి వారు కూపీలాగి, అతన్ని అరెస్టు చేశారట. తన భార్య విద్యావతి కానందువల్ల విద్యావతి అయిన ఒక స్కూలు వుపాధ్యాయినితో అక్రమ సంబంధం పెట్టుకుని, అతను యీ పనికి ఒడిగట్టాడట— పాపాత్ముడు.....

కసికి బలి

ఏకటి రకం వ్యాపారాన్ని — దాని కర్తలనూ గురించి పోలీసులకు ఆచూకీ యిచ్చిన యూసప్ అనే ఒక వ్యక్తి ఆ ముఠా కసికి బలి అయిపోయాడు. నీ అంతు చూస్తాం అని అతన్ని బెదిరించి, ఒకనాడు హోటలునుంచి బయటికి వస్తుండగా గుర్తుతెలీని వ్యక్తి యూసప్‌ను తుపాకీతో కాల్చి పారిపోయాడట. అతనితో వున్న మరో యిద్దరిలో ఒకతనికి కూడా తుపాకి గుండు తగిలి మరణించాడట, ఇది బెంగుళూరులో జరిగింది.

భూత గృహం


శ్రీ నిజలింగప్ప ప్రస్తుత పరిస్థితికి ఆయనో వుంటున్న యిల్లే కారణమనీ, ఆ యిల్లు అచ్చిరానిదనీ, భూతగృహమనీ చెపుతూ, మిస్టర్ కృష్ణప్ప తను కొన్నాళ్ళ క్రితం ఆ యింట్లో వున్నప్పుడు నానా కష్టాలు పడ్డాననీ చివరికి తన భార్యకూడా తనతో పోట్లాడిందని చెప్పారట. అంతేగాక, ఆ యింట్లో భూతాన్ని, దయ్యాన్ని తన నౌకరు చూసినట్టు తనతో చెప్పాడని కూడా ఆయనన్నారట. ఆ యిల్లు వదిలేయడం మంచిదని కూడా కృష్ణప్ప సూచించారట. మన అపజయాలను పరిస్థితులకు, దైవానికి నైవేద్యం పెట్టడం మన మతంలోనే వుంది.



పట్టుబడినది !

పట్టుబడనిది ?

పోయిన ఏప్రిల్ నుంచి 1969 సెప్టెంబరు నెల చివరకు కస్టమ్స్ శాఖ వారు దేశం మొత్తం మీద పట్టుకున్న దొంగబంగారం విలువ 145 లక్షలనీ, ఇంతేగాక, 44 లక్షల విదేశీ స్వదేశీ మారక ద్రవ్యాన్ని 98 లక్షల యితర వస్తు సామగ్రిని పట్టుకుందనీ యీ సందర్భంలో అరెస్టయిన వారి సంఖ్య 1160 అనీ ఆ శాఖకు సంబంధించిన మిస్టర్ పి. సి. సేత్ తెలియజేశారట. పట్టుబడిన అంకె లేయింతుంటే పట్టుబడని అంకె యింకెంతో!! హన్నోస్!



నమ్మ శక్యం కాని నిజం

సైన్సు అభివృద్ధి చెందుతున్న కొద్దీ దాన్ని సవాలు చేసే సంఘటనలు కొన్ని పుడుతూనే వున్నాయి. సామాన్యంగా శిశువు తల్లి కడుపులో అందుకు ప్రత్యేకించిన సంచివంటి దాంట్లో వుంటుంది [ట] కానీ, స్టాకేస్ అనే ఆమె కడుపులో పిండం వుండాల్సిన చోటలోగాక, నేరుగా పొట్ట [స్టొమక్] లోనే పెరిగిందట. ఇది నమ్మశక్యం కాని నిజమనీ, కోటి శిశువులలో ఒక్క శిశువు కూడా యిలా పుట్టదనీ, పుట్టినా బ్రతకదనీ, గర్భంలో నేరుగా పొట్టలోని శిశువుండడం కేవలం అసంభవమనీ డాక్టర్లు ఆశ్చర్య పోయారట. వేల్స్ ఆసుపత్రిలో గంటసేపు జరిగిన శస్త్ర చికిత్సతో తల్లి పొట్టలోనుంచి పిల్లను తీశారుట. తల్లీ పిల్లా ఖులాసాగా వున్నారట.

దొంగతనం - హత్య

ధర్మపురిలో 70 ఏళ్ళ చిన్నమ్మాళ్ (పేరు అనే ఆమె తాకట్టూ, వడ్డీవ్యాపారం చేసేదట. దీనివల్ల ఆమె దగ్గర తాకట్టుకు వచ్చిన నగా నట్రా, బట్టా పాతా బోలెడు చేరాయుట. అయితే నవంబరు 7వ తేదీన యీమె యింటికి తాళంవేసివుండి, 14వ తారీఖువరకూ తెరచిన జాడ లేకపోయేసరికి చుట్టు పక్కలవారికి అనుమానం వచ్చిందట. దాంతోపాటు ఆమె యింట్లోంచి ఒకరకమైన దుర్గంధం రావడం ప్రారంభించేసరికి యిరుగు పొరుగు వారు గ్రామాధికారితో చెప్పారట. ఆయన పోలీసు సహాయంతో తాళం పగులగొట్టి లోపల కెళ్ళిచూస్తే, కుళ్ళిపోయిన చిన్నమ్మాళ్ శవం వుందట. నగానట్రా దొంగిలించుకుని పోయిన గుర్తులున్నాయట. దొంగతనం కోసం జరిగిన యీ హత్యను పోలీసు విచారిస్తోంది. ●

ప్రశ్నోత్తరం

....కె. రామలక్ష్మి....

ఎస్. ఏ. ఆర్, జంషెడ్‌పూరు

తెలుగు సామెతల పుస్తకం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు ప్రచురించారు. వారి చిరునామా కళాభవన్, సైఫాబాదు, హైదరాబాదు—4.

జి. ఆర్. కె, కామారెడ్డి

అక్కా, చిన్నలు తెలియక ఏదో తప్పు చేస్తే పెద్దలు సాధిస్తారే అదే పెద్దలు తెలిసికూడా తప్పుచేస్తే ఎవరు సాధిస్తారు?

పెద్దల నెవరూ సాధించనక్కరలేదు చిట్టితల్లీ. వాళ్ళు అనుభవిస్తారు!

కె ఎస్. ఆర్, బెక్కం

గాంధీ శత జయంతి ఉత్సవంలో మీరిచ్చే అమూల్య సందేశం ఏమిటండీ?

'మూడు కోతులని అనుసరించండి అని సందేశ మిచ్చేద్దా మనుకున్నాను కాని ఎలా? చూడగూడనివి చూస్తూ, విన కూడనివి వింటూ, అనకూడనివి అంటూ బ్రతుకుతున్న మనం— ఏం చేయగలం..... పోనీ కనీసం రోజుకో గంట మౌనవ్రతం చేస్తే, అని ఆలోచించాను, కాని ఆ గంటలోనూ ఎన్ని పేజీలు నింపాలో అనిపిస్తుంది. ఖద్దరు కట్టండి అని చెప్దామనుకున్నాను. కాని అది మిల్లుబట్టలాగా మన్ని చావదు. సరికదా ఖరీదెక్కువ.... మౌనంగా గాంధీ జీవితాన్ని ఆరాధించడమే గాని వారి ననుసరించడం మన తరం కాదని తేలిపోయింది.....

ఆర్. ఎస్. ఎస్, హుజూర్ నగరు

స్త్రీకి పురుషునితో సమాన హక్కు లేదంటాను!

ఉన్న హక్కులని మీ రెవరు లేదనడానికి?!

ఎస్. ఆర్, రాజమండ్రి

మీరు మాతో మాట్లాడుతారా? లేక ఇంటికి వస్తే వెళ్ళమంటారా?

ఏమిటి కథ. మీ యింటికెవరేనా వస్తే అలాగే చేస్తారా ఏం?

టి. ఆర్. ఎన్. ఆర్, గుంటూరు

మీకు సంతాన మున్నదా?

ఆహా! ముగ్గురు ఆడపిల్లలూ, ఓ అభిమాన పుత్రీ, ఓ పెంపుడు కొడుకూ.. ఇంతకీ మీకు పెళ్ళిళ్ళు అయ్యాయా అబ్బాయిలూ?!

ఎస్ వి. ఆర్. ఆర్, కొల్లాపూరు

తెనుగు సాహిత్యంలో గొప్ప విప్లవం తెచ్చామనుకొంటున్న దిగంబర కవులపై మీ అభిప్రాయం తెలుసుకోవాలని ఉంది...

నేను వాళ్ళలో ఇద్దరు ముగ్గురిని చూశాను ... మామూలుగా బట్టలూ అవీ వేసుకుని నీట్‌గా 'తెల్ల కాలరు' ఉద్యోగుల్లాగే ఉన్నారు.... వారి కవిత్వానికీ వారికీ పోలిక కనబడలేదు మరి!

కె ఎమ్ ఆర్, తిరుపతి

వెనిదివరలో ఉద్యోగం పురుషలక్షణమ్ 'అనువాక్యానికి అర్థం వివరించమంటే' 'ఉద్యోగమే పురుషలక్షణమ్' అని అర్థ మిచ్చారు. ఈసారైన దాని గూఢార్థము వివరిస్తే చాలా కృతజ్ఞుణ్ణి.

పోనీ యీ సారి 'ఉద్యోగం చేయడం పురుషులకు లక్షణం', అని చెప్తాను— గూఢార్థం తెలుస్తుందేమో మీకు.

లక్కయ్యా మీరు బావగారిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నారా? లేక పెళ్ళి చేసుకొని ప్రేమించారా?

ప్రేమించి పెళ్ళి చేసుకున్నాను. పెళ్ళి చేసుకున్నాక కూడా యింకా ప్రేమిస్తూనే ఉన్నాను. అదీ విశేషం తమ్ముడూ!

వి. వి. ఎల్, మొలగవల్లి

దేశంలో వ్యభిచారం యీ విధంగా వ్యాప్తి చెందుటకు కారణం?

ప్రతి చిన్న వస్తువూ వెల అధికం కావడం. ప్రతిచిన్న సరదామీదా ఆంక్షలు అధికం కావడం. ప్రతిచిన్న కోరికా గగనకుసుమం కావడం. ప్రతి చిన్న తప్పూ కొండంత కావడం. ప్రతి చిన్న పనీ కూడని ప్రతిఫలం కోరడం.... ఇంకా ఎన్నో చిరు చినుకులలాంటి సమస్యలు సముద్రాల్లా పెరిగి.... పతనానికి వేగం హెచ్చించుతూంది.

వి. ఆర్. ఎస్, ఛేబ్రోలు

అమ్మాయి ఘనంగావుంటే కట్నం 'వరస్ట్'గా ఉంటుంది. కట్నం ఘనంగా ఉంటే అమ్మాయి వరస్ట్. అబ్బబ్బ ఎలా గండీ పెళ్ళి చేసుకోవడం?

కట్నాని కొకత్తెనీ, ఘనంగా ఉండని ఒకత్తెనీ చేసుకోవడం మంచిది—[ఏ తురక మతమో పుచ్చుకుని మరీ చెయ్యి. లేకుంటే కృష్ణ జన్మస్థానం ప్రాప్తిస్తుంది!]

కె. ఎస్. ఆర్, బెక్కం

వాటీజ్ యువర్ ఒపీనియన్ ఆన్ కిస్సింగ్ సినిమాస్?

ఆఫ్‌కోర్స్! ఇట్ డిపెండ్స్ ఆన్, విత్ హూమ్ యు గో, టు ది సినిమాస్ మాన్!!

రవిగాననిచో కవిగాంచు దీనికి సరైన అర్థం.

రవి గారిది ఉట్టి కే. కాని కవిగారిది ఎక్సరే మెషిన్ అని అర్థం. ●



అరచి అరచి అలసి ఆగిపోయిన గయ్యాళి అర్ధాంగిలాగ కురిసీ కురిసి వెలిశిపోయింది వాన. ఆకాశం మాత్రం తెరిపిలేని వెలిశారిన మబ్బులతో నిండి వున్నది. దూరం నుంచి అసమర్థుడు గొణుగుతున్నట్లు సగం సగం విన్పిస్తూన్నది ఉరుము.

మృగశిర వెళ్ళనే లేదు. రోళ్ళు పగుల గొడ్తానంటూ వచ్చిన రోహిణే పోలేదు. ముత్యాలమ్మ దేవతకు వాణాకులు పుట్టేట్లు నీళ్ళెవరూ పొయ్యలేదు. శివాలయం నీటికన్నాలు మూసివేసి సహస్ర ఘటాభిషేకం యెవ్వరూ చెయ్యలేదు.

ఇంకా దంతెల తాకుడుకి చెలకలు పులకరించి సేద్యానికి సిద్ధపడలేదు. వేసంగి దూగాడ్పులకు లేచిపోయిన పునుగు గడ్డి కప్పుకి సజ్జ చొప్పకట్టల మాసికలు వేసుకోలేదు గ్రామీణులు. తాటాకు గోడగులకి మారాకు వేయించుకోలేదు. దబ్బనాలతో గూడచాప చిరుగుల్ని సంధించలేదు. బసవన్న కొమ్ములకి రాసిన మడ్డి ఆముదం తడి ఆరలేదు. చెరువు తూము మరగొమ్మ మూయలేదు. పెద్ద కాల్వ సరిజేయలేదు. అలగామారీ పిల్లలు వచ్చి బాలింతరాలు కప్పతల్లిని నూరేగిస్తూ పాటలు పాడలేదు.

మరి? మరి? ఎవరికోసం ఈ వర్షం? ఎవరికోపం యీ వర్షం? చిక్కిపోయిన, పొరపొచ్చాలతో వొక్కి వాడిలిపోయిన తెలుగులపైన దిక్కులేనుగులకీ పయ్యెర దేవునికీ యెందుకింత కోపం?

ఎందుకు ఈ వర్షం? ఖాండవం దహించుకు పోతున్నదనా? ధాతునాటి క్షామం తిరిగి తారసిల్లాలనా? చేదాళ్ళకి నార సరిపోలేదనా—గోదావరికి వరద రాలేదనా—కృష్ణమ్మ కోపంతో పొంగిపోలేదనా—కొంపా గూడు కూలిపోలేదనా?

ఇవ్వాల్టికి నాల్గు రోజులు. ఇప్పుడు వాచాలుడ గోలనించి నిశ్శబ్దంలాగ వాన నించి తెరిపి.

ఊపిరి పీల్చుకున్నారు జనం. ఊరి బైటకి వెళ్ళి చూసింది కొంతెకారు. రోడ్డు చెరువు కట్టలాగుంది. ఎప్పుడూ నడివానల కాలంలో తడి కనబడే నీటిజాళ్ళు మొరపవాగుల్లా తెల్లదాచుల మెలికల్లు దీస్తున్నాయి. కత్తువపైన మూడడుగుల నీరు పారుతూన్నది.

చిన్నపిల్లలు తలుపుల్లోంచి తలలు రిక్కిరిస్తోంటే, యింకొంచెం పెద్దపిల్లలు పడవలకని కాగితాలు పాడుచేస్తోంటే, కుర్రకారు వరదా వెల్లువలు చూస్తూ షికార్లు కొడుతూంటే, సంసార్లు ఆకాశం వంక చూసి యిల్లు సరిజేసుకుంటూంటే గాంభీర్యం పులిమిన భయంతో మూడంకె వేస్కుని దుప్పట్లో ముణగదీసుక్కూర్చున్నారు ముసలివాళ్ళు.

ఏటినించి చెరువ్వైపు అలుగు వాగునబడి యెదురెక్కుతూన్న రొయ్యల్ని మాగాటి గెవాలమీద నిల్చుని ముల్లు గర్రలతో కొడ్తున్నాడు జమలాపురి. దిగువన కట్టవేసి వల పెట్టేడు. రెట్టకొద్దీ నీటిమీద పారాడిన తెల్లని చారనల్లా బొద్దుతున్నాడు. బొత్తుగా తిండిరంది మనిషేని కాదు కానీ ఈ రోజుల్లోనే—మరి రొయ్యలంటూ తగిల్తే ఈ వరదకే—తగిల్తే ఈ వరదకే!

వాడి పెళ్ళాం వూళ్ళో లేదు. ఆ ఊరి ప్రక్కనే పారుతూ ప్రస్తుతం పొర్లుతూ వున్న కట్టలేరు— యేటిన్నే యేటిన్నే యెగువన ఈ వూర్నించి పదిహేను మైళ్ళ దూరంలోవున్న పుట్టింట్లో వుంది. పురుడొచ్చి పది రోజులయింది. మగపిల్లాడు.

మళ్ళీ సన్నగా తుప్పర మొదలయింది. పొద్దు గుంకబోతూన్నది. నీర్కావి కండువా పరచి వలలో తడుముకున్నాడు. పది రొయ్యలూ రెండు బురదమట్టలూ దొరికినయ్. చేతులూ కాళ్ళు కడుక్కుని చేపలు మూటగట్టుకుని వూళ్ళోకి దారి తీశాడు.

తుఫాను

జమ్మర్ల బజార్ను మోకాళ్ల లోతు నీళ్లుంటే ఆశ్చర్యపోలేదు జమలాపురి. నిశ్చింతంగా తలచె పైకెగగట్టుకుని పొగ పీలుస్తూ ఇంటికి తిన్నగా వొస్తుంది పొంగుతున్న అలుగువాగు పూళ్లో నీరు వెదుతూ వున్నది. తురక బజారు గచ్చుబావి వళ్లం మునిగి, బావి గొంతు మునిగి వరద నీటిలో కలిసిపోతోంది బావి.

ఇంటిముందు నిల్చుని చూస్తే ఉత్తరం దిక్కున పడమటి కొనకి, యేటి నీటికి అల్లుకుపోయి కన్పించింది వరద—అప్పుడు కొంచెం అచ్చెరువే అన్పించింది.

వసారాలో అరుగుమీద కూర్చుని రొయ్యలు పొట్టు వొలవ సాగేడు. అప్పుడే వొచ్చిన నారయ్య చుట్ట నోట్లో బెట్టుకుని చూస్తూ కూర్చున్నాడు. నారయ్య ముఖం కేసి చూశాడు జమలాపురి. నారయ్య ముసి ముసిగా నవ్వేడు. అతనలా నవ్వేడంటే చాలు—అసలు ఆచుట్ట నోట్లోంచి తీసి అతనెప్పుడూ మాట్లాడ్డు. ఒక్కోమాటని వ్యక్తం చెయ్యడానికి ఒక్కోనవ్వు—చాలా నవ్వు లున్నాయి నారయ్య దగ్గర.

మొదట నాలుగు—ఉహూ కాదనుకుని అయిదు రొయ్యలూ రెండు చేపలూ తనకి వుంచేసుకుని మిగతావి నారయ్య యింటికి తీసికెళ్లి యిచ్చేశాడు. ఓ సీసాడు దోయించుకు వచ్చి యింట్లో పెట్టి, మసాళా దినుసులు, కారం నూనె—తీసుకురావడానికి వెళ్తూ పాడుకో సాగేడు జమలాపురి—

'దేవుడనే వోడున్నాడా వణి
మడిసికి కలిగెను చందేహం
మడుసులనే వోళ్లున్నారా వణి
బగమంతుడి కొచ్చెను వనుమానం'

వింటూ వేదాంతిలా విరాగిలా నవ్వేడు నారయ్య. జమలాపురి సారాఖాతా సరిగా జమ కట్టేదే పాటో తనకి తెలీదా—కానీ కాలు కదలకండా బుడుగులు తేలే ముసుర్లో రొయ్యల వేపుడు—యిట్లాంటి విలువైన అవసరాలు శానా గడుస్తుంటాయి వాడివల్ల.

జమలాపురికి ఆస్తి వుంది. ఓ చుట్టిల్లూ—ఓ బర్రె. ఇటీవల పెళ్లి వల్ల సంక్రమించిన ఆస్తి—హ్హహ్హా—పెళ్లామే. కూలికి పోతాడు జమలాపురి. ఐద్దళం అన్పిస్తే—తరచూ అన్పిస్తూనే వుంటుంది—ఒడుపుగా దొంగతనాలు చేసే [illegible] ...వేలుకొడు

...కాదు రోజా బత్తాయిలా... కోళ్లా—మంది మాటు బెట్టిన ఆడి పందులు.

వాడి పెళ్లాం మంగికివ్వి వచ్చలేదు! ఒకటి రెండు సార్లు పెళ్లాం వున్నప్పుడే తన ప్రయోజకత్వం బైటపడ్డది. మంగికి తెలిసి అరిచింది. తను కొట్టేడు. ఓ రెండు పూటలు తిండి మానేసింది పెళ్లాం.

మంగికూడా కూలికిపోయి — బియ్యం దంచో, కారం దంచో, యిళ్లు అలికో కొన్ని సంపాయించుకు రాసాగినాక శ్రమించి బ్రతకడం కొంచెం అలవాటయింది జమలాపురికి. కొంచెం తిన్నని బాటమీద నడవడంకూడా అలవడ్డది.

* * *

అతిశయించింది అలుగు వాగు. వండుకునే సామాగ్రి, ఓ మంచమూ, ఎందుకేనా మంచిదని సొరకాయ బుర్రా—ముఖ్యమైన సామాను అంతా చేరవేసి నారయ్య యింటికి చేరుకున్నాడు జమలాపురి.

అలుగువాగు నీటిలో తనయింటి వసారాలోని అరుగు మునిగి పోయింది. అట్లా నారయ్య యింటి మెరకల మీన్నించుచూస్తే తన చుట్టిల్లూ జాలిగా తనకేసే చూస్తున్నట్లన్పించింది. నీరు పెరుగుతూన్నట్లుంది. వరద వూళ్లోకి పోటేసుకుని వస్తోంది.

చాకళ్లు మూటలూ సామాన్లూ తీసుకుని వూళ్లోకి తల దాచుకోవడానికి వస్తున్నారు. రెండేళ్ల క్రితం యెలక్షన్లో నిలబడి వోడిపోయిన సమతావాది భూషణం మేడవేపు పరుగుతీసింది జనం— గోవర్ధన గిరికి పరిగెడుతూన్న గోపాలురులా.

'య్యవ — పొద్దున్న యేరు యెల్లవ తీసినాది కదనాయి యింకా యేందిది?'

'ఎర్రి మొగవా—ఎల్లవొచ్చినంక వాన యెనకబట్టం మీ తాత మాతాత సారాడుతా వున్న కాలంలో — ఇప్పుడెల్లవొచ్చినంక మోపైతాది వాన—' ఒక అడుగు ముందుకువేసి ఆకాశంకేసి చూశాడు నారయ్య.

తానూ బయటికి వొచ్చి చూశాడు జమలాపురి.

'విగ్గదేల్తావుంది మబ్బు—ఇదేదో నాసి వానికొచ్చి పటుగుంది'

'య్యక— విరుడెల్లా వాన్లు లేక సచ్చి పోయినాం — ఈతూకి వాన్లు మోపైపత్తా వుండాం—'

బజారున ఇద్దరు ముగ్గురు కొంటె

కారు నవ్వులూ మాటలూ వన్పించినయ్— ఇద్దరూ బజారులోకి నడిచేరు.


'జమలయ్యా— య్యవ— యేంటే ఊళ్ళో వున్నవేం? ఆడ వారదకి చింతపల్లి మాండి తోపునించి కాయలు గొట్టుకొస్తున్నాయంట. ఎల్లినకి మన బాడవాలో బావన ముడుక్కాడ మేటేసినాయంట' —

'ఎవురన్నారయ్?'

'ఎవురేంది — వాళ్ళంతా కానామంది పోనే పోతనేవా—'

'య్యవ— పోదాయి పావాయ్ జమలయ్యా— నాలుగు మాండికాయలన్నా చంపొచ్చు కొచ్చుకుందాయి—' అన్న నారయ్యకి గంగెద్దులా తలకాయూపి 'హి... నా... లేది—' అన్నాడు జమలాపురి.

ఎప్పుడూ యిలాంటి సంఘటనల్లో పిరికితనం మొదలై ఆశలు పుట్టగొడుగులా పుడుతుంటయ్ ఆ పిరికితనంలో. ధైర్యవంతుల్నికూడ గట్టుకు రావాలని పిరికివాళ్ళు తాపత్రయ పడుతుంటారు. జీవితంలో సాహసమే ఒక పద్ధతిగా వ్యవహరించే అలాంటి కొందరు, ఆ సాహసంలోని ఆనందంకోసమూ, తోటివారి మెప్పుదలా విశ్రాంతికోసమే కళ్ళు మూసుకుని జలావర్తాల్లోకి దూకుతారు. చవిటి బుడుగుల్లోకి నడుస్తారు.



నడుస్తున్నాడు జమలాపురి. మనస్సులో రొయ్యలకూరా, నారయ్య యింట్లో వేడి వేడి బువ్వా— సుళ్ళు తిరుగుతున్న అలుగు వరదలో తన చుట్టీల్లా వచ్చి బాలింతరాలయిన మంగి —దాని చేతుల్లో పసి నెత్తుటికందూ— తనపేగు మొదలినయ్.

కుప్పలు కుప్పలుగా పడివున్న అవకాశాల్లాగా మేటవేసి కన్పించినయ్ మామిడికాయలు — బంగినపల్లి, పెద్దరసాలూ, మలగోబాలు హిమాంపసందులూ. కండువా నిండా మూటగట్టసాగేడు నారయ్య. తానూ అనుసరించేడు జమలాపురి. వాడ్కన్నే చాలమంది యేరుకుంటున్నారు.

జమలాపురి యింకొంచెం వరదలోకి వెళ్ళి వల విసిరి మామిడికాయలు లాక్కొవస్తుంటె నారయ్య ఆశగా మెరుస్తున్న కళ్ళతో మెచ్చుకుంటున్నాడు.

ఏటి వెల్లువ యింకా పెరిగిపోతో వుంది. పెద్ద పెద్ద చెట్టు కొమ్మలు కొట్టుకు వస్తున్నాయి. ఈత చెట్లూ, పాములూ, తుప్పలూ—

మామిడికాయలు యేరుతూనే వున్నారు.

చింతపల్లి మామిడి తోపంటే మామూలీ తోటకాదు. అక్కడ లేని మామిడి రకం లేదు.

కుప్పలు కుప్పలుగా మొన్నటి గాలివానకి రాలిన కాయలు— వాటి ప్రక్కన నిల్చుని దిగులుముఖం వేసుకున్న కాపలాదారూ, తోట పాడిన కాపూ కళ్ళలో మెదిలేరు జమలాపురికి. కాయలు వరదలో కొట్టుకుపోతూ వున్నయ్. తోటపాడిన వాడు గుండెలు బాదుకుంటూ కాయలంటే పరిగెడుతూ వరదలో పడ్డాడు.

మామిడికాయ లేరుకుని తిరిగొచ్చేముందు అప్పుడే వొచ్చిన వెల్లువ తెప్పకి కొట్టుకొచ్చి బాపనముడుగు ఒడ్డుని మేటవేసింది. ఓ మనిషి శవం విరిగిపోయిన మామిడిమండని కావిలించుకునివున్న ఆ శవం— చింతపల్లితోట ఆసామీదై వుంటుందనుకున్నారు.

మనస్సు వికలం అయి యింటక వచ్చేడు జమలాపురి.

వాన కొంచెం తెరిపిచ్చింది, మూణ్నాలుగు గంటల్నించి.

నారయ్య బుర్రిపాలెం చెప్పక్కర్లేదు నాలుగునందల మామిడికాయ పోగయింది. ఇట్లాంటి సదుపాయాలు చాలా వొనరు తాయ్ జమలాపురి వల్ల. ఈ యేడింక ఆవకాయ పెట్టినట్లే లెమ్మనుకుని పూరుకున్నాడు రెండు మూడు సార్లు మామిడికాయలకోసం తిరిగి తిరిగి. ఇట్టా పుట్టి పున్నెనికి కాయ అమరాల్సిందేనంటే!!!

తురక బజార్న వరద యింకొంచెం పెరిగింది.

నారయ్య మామిడికాయ ముక్కలు తరిగే కత్తిపీటకోసం తిరుగుతున్నాడు. విరిగి పించి జమలాపురి తూరుపు బజారికి నడిచేడు మోకాటిని మించిన నీళ్లలో ఇంకా ఆకాశం బురగమూలి పడప లేదు.

గరిసెపాలెం చుట్టుకొంప పూర్తిగా గోడలు మునిగినయ్. గచ్చుబావి కంచె గోడకూడా కనబడటం లేదు. సగం గింజలు తీసుకున్న రాఘవయ్య పాతర్లో పచ్చాన్నలు పూర్తిగా తడిసిపోయినయ్. అతని ముఖంలో నెత్తురుచుక్క లేదు.

జమలాపురికి గుర్తొచ్చింది. నిరుడీ రోజుల్లో కొత్తగా కట్టుకున్నాడీ పోతే వుంటే నాగుకు ఓ రెండు కుండలు జొన్నలిమ్మని బతిమాలేడు తాను ససేమిరా లెవ్వన్నాడు. తన ముఖంలోకి యిప్పుడు చూడగానే రాఘవయ్య కాసంగతి గుర్తొచ్చి వుంటుందా ?

ఆసాముల బజార్నకూడా వరద పట్టింది కానీ వాళ్లు సిమెంటు తాపళం చేయించిన పెద్ద పెద్ద యెత్తయిన అరుగుల పాతళ్లలో పోసుకున్నారు గింజ.

తన యింటికి వొచ్చేదం గోడల పూర్తిగా వరదలో మునిగి పోయినాయి. అటువేపు పోటెక్కిన లెదుగానీ లేకపోతే ఇంపాటికి యిల్లు యేటికి జేరి వుండాల్సిందే

వెనక్కి తిరిగి నారయ్య యింటికి పోయినాడు. కత్తిపీట యెక్కణ్ణించో సంపాదించి మామిడికాయలు తరుగుతూనే వున్నాడు నారయ్య.

కళ్లల్లో మామిడిపండ నెట్టుకుని వరదన కొట్టుకొచ్చి మామిడికాయల

తుఫాను

దగ్గరే మేటవేసిన మనిషి మెదిలేడు జమలాపురికి.

* * *

ఇవ్వాల్టికి వారం రోజులు—ఎడ తెరిపి లేని వాన.

నీరుకట్టుడు గాడు వచ్చి చెప్పేడు రొప్పుతూ — చెరువుకట్టకి సమానంగా ఉన్నాయి నీళ్లని. ఊళ్లోని జనమంతా కంగారుగా చెరువువైపు పరిగెత్తేరు.

జమలాపురి తానూ పరిగెత్తేడు. నిజమే చెరువుకట్టకి రెండు మూడంగుళాల వారలో వుంది నీరు. తూర్పువేపునించి గాలి కూడా మొదలైంది. తొణుకులాడుతూ వున్నది నీరు. అల వేగంగా వస్తోంది. కట్ట యే క్షణంలో యెక్కడ బీటవడుతుందో తెలియడం లేదు. ఊళ్లోవున్న మగాళ్లంతా వచ్చేరు. ఎక్కడని ఎంతని మట్టి తవ్వి పోస్తారు? తీసుకుపోయిన గునపాలూ పారలూ ఓ చోట పారేసి గుబులు గుండెల్తో చెరువుకట్టని చూస్తూ నిల్చుండి పోయినారు

మేఘాలు దట్టంగా ముసిరివున్నాయి. మళ్లీ వర్షం రావొచ్చు. కుంభవృష్టి కురవొచ్చు చెరువుకట్టకేమయినా ప్రమాదం. కేవలం ప్రమాదం కాదు. ఊరికి ఊరే లేచిపోతుంది.

చెరువు దిగువవేపు బాగా పల్లపు ప్రదేశం చూసి అక్కడ గండి పెట్టేస్తే గాని వూరు దక్కదని అన్నారు కొందరు. అక్కడ గండే పెడితే చెరువులో చుక్క మిగలకపోగా అసలు చెరువే నామరూపాలు లేకుండా పోతుందని నివారించేరు కొందరు. వాదం పెరిగింది. నువ్వంటే నువ్వను కున్నారు. తిట్టుకున్నారు. కొంచెం సేపు పోయినాక గుంపు కదుపుతూన్న మబ్బులా పెరిగి పోతూన్న భయంతో తిరిగి వచ్చేశారు గ్రామీణులు.

వెల్లువ తగ్గలేదు. వాన తగ్గలేదు.

ముబ్బుపాక మునిగిపోవడం చూసు కున్నాడు జమలాపురి. అలుగు మించి పోతోంది. పడమటి కట్టకేటి వెల్లువ— తూర్పున కత్తులవి మింగి కట్టమీద నాల్కలు గోరుతూన్నవి వరద.

'ఏటో గుడిసెలిగ్గుడిసెలే గొట్టు కొత్తున్నాయి. ఎగువనేనో వూళ్లు గొట్టుక పోయినట్టుగుందెహే—' బజాల్లో యెవరిదో కొంతు

'ఏదీ—ఏందదీ—?' అడుగుదికి బైటికి వొచ్చేడు జమలాపురి.

'ఏందేంది—భాంచ—వూళ్లు గొట్టు కొత్తున్నాయి యెల్వనలో—'

ఊళ్లు గొట్టుకొస్తున్నయా—ఎగువ నించి? ఎక్కడ—ఏ వూళ్లు? జమలాపురి గొంతులో పొరటాడింది గుబులు— కళ్లల్లో దిగులు దేవులాడింది. ఏ గ్రామం గుడి—తన అత్తారూరు కాదుగదా—??

వారయ్య ధైర్యం చెప్పేడు— 'అవలేతి పెనూడంగవుంటె యీపాటికిదాక ఆడేడు కుంబారాయ్ జనం—నాన్నెప్పుడో మెంక వెళ్ళకి పొద్యో వుండాది.'

జమలాపురి కళ్లల్లో నీళ్లు తిరిగినయ్. మంగి, తను యింకా మూడవి తన కొడుకూ కళ్లముందు మెదిలేరు.

వెర్రివాడిలాగ ఏటికేసి నడిచేడు, పొరకాయ బుర్రా చిల్లిగడా తీసుకుని.

ఏటి వొడ్డున్నే జనం. పొరకాయ బుర్రలు కట్టుకుని తెప్పకొయ్యలు వేసుకుని అందిన సామానుకుని లందేసట్టు లాక్కొం టున్నారు కొందరు నాలుగైదు మర వాడు బస్తాలు ఎక్కేశారు. అరబోసు న్నారు.

ఒకటి రెండు శవాలు యేట్లో కొట్టుకు పోతూ కన్పించినయ్. తెప్ప కొయ్యలమీద అడ్డబోయినారు గజీతగాళ్లు. కొంచెం దిగువకి వొచ్చేవరికి ఒడ్డుకి లాక్కువచ్చేరు. ఇద్దరూ ఆడవాళ్లే పాపం!

వెల్లువలో దొరికిన రెండు కర్రలు చెరో చంకన వేసుకుని యింటికి తీసుకు పోతూ వెర్రినవ్వు నవ్వుకుంటున్నాడొకడు.

జమలాపురి మెదడులో సందేహ రకంగా ఆలోచనలు పుట్టుకొస్తున్నయ్ తనకే తెలీకుం డానే తాను వూళ్లోకి నడిచేడు. ఇంట్లో నారయ్య లేడు. చిల్లిగడా, పొరకాయబుర్రా తీసుకుని శివమెక్కిన వాడిలాగ యెగువ నున్న యేటి రోళ్ల రేవుకేసి నడిచేడు.

చొప్పవాములు కొట్టుకొస్తున్నయ్. చుట్టు గుడిసెలు కొట్టుకొస్తున్నాయి.

ఓ తాటిచెట్టుకి మోకు బిగించి నడుముకి కట్టుకున్నాడు జమలాపురి.

చిల్లిగడ పట్టుకుని ఓ నవారు మంచం ఒడ్డుకి లాక్కున్నాడు. దగ్గరికి లాక్కోగానే అందులోనుంచి యెగిరి అవతలకు యీదిం దొక పాము ఉరికిపడ్డాడు. భయం వేసింది. నవ్వొచ్చింది.

ఇంతలో నీలంరంగు గుడ్డల్లో ఓ మనిషి కొట్టుకు రావడం కన్పించింది. ఆడమనిషి లాగే వుంది. జమలాపురి మనస్సు కాసేపు తాత్సారం చేసింది. చివరికి తెంపుజేసి యింకొంచెం ముందుకు పోయినాడు. చిల్లగడని పట్టించి నెమ్మదిగా దగ్గరికి లాక్కున్నాడు మనిషిని— శవాన్ని.

చచ్చిపోయిన ఆ మనిషిముఖాన 'భయం' కన్పించింది.

జమలాపురికి చేతులు వొణికినయ్.

శవం మెడలోనించి విషపు నవ్వు నవ్వింది కాసులపేరు.

వణుకుతూన్న కాలితో లాగిపట్టి, వొణుకుతూన్న చేతులో గుంజి పుటుక్కున తెంచేసుకున్నాడు.

చేతుల్తోపాటుగుండెకూడావొణికిందివాడు

శవం మూతి బిగించి కోపంతో పగతో చూస్తోంది. ముఖం అటు తిప్పేకని వరదలోకి తోసేశాడు 'దాన్ని'. బొడ్లో దోపి వున్న ఉచ్చుముడిసంచి తీసి అందులో వేసుకున్నాడు కాసులపేరు.

ఒకబండి కొట్టుకు వస్తోంది. దాని వెనక ఒక తెల్లగొడ్డు — ఓ మేక — దాని వెనక ఒక చొప్పపాము కొట్టుకు వస్తోంది. చిల్లగడని తగిలించి లాగేడు. పాపం పసుపుపిల్ల. పెళ్ళై యేళ్ళేమీ కాలేదు లాగుంది. మెళ్ళో నల్లపూసలపేరు, పుస్తె...స్వాధీనం చేసుకుని వరదలోకి తోసేశాడు శవాన్ని.

ఆకాశం ఉరిమింది. సన్న సన్నగా చినుకులు రాల్తున్నాయి. ఉత్తరం వేపు మబ్బు పెరుక్కొని వస్తోంది. సూర్యుడెక్కడున్నది జాడ జవాబు లేదు.

* * *

జమలాపురి సంచి తడుముకున్నాడు. పాముం బుట్టలాగ బరువుగానే వున్నది సంచి. సంచి తడుముకొంటూంటే మనస్సులో మెదిలినయ్...రొయ్యలూ, మామిడికాయలు, శవాలు, మెళ్ళో బంగారం, మంచాలు, చొప్పపాములు.

వరుసగా రెండు మూడు శవాలు కొట్టుకొస్తున్నయ్. మనస్సు కాసేపు ఆలోచించడం మానేసింది. కళ్ళు మెరసినయ్. ముందుకు సాగేడు.

ఊళ్లో గొడ్లు మొరలెత్తి అరుస్తున్నాయి.

వెనక్కు తిరిగి చూళ్లేదు జమలాపురి.

అనుకున్నంత పనీ అయింది. చెరువు కట్ట తూముదగ్గరే విరుచుకు పడ్డది. ఒంవేతల బ్రహ్మాండమైన తెల్లత్రాచులా బుసలు కొట్టింది. వెల్లువలెత్తి కట్లేటకేసి పరుగుతీస్తున్న జలం కాసేపట్లో సుళ్ళు తిరుగుతూ వెనక్కి పోలేక ముందుకూ పోలేక పోటేసింది.

వరద వూరిచుట్టూ గెరావేస్తోంది.

వెనక్కు తిరిగి చూడలేదు జమలాపురి. ఓ శవం మెళ్లో యింకో కాసులపేరు, ఇంకో శవం నుంచి గజ్జెలడ్డిగలు.

ఎర్రచీర కట్టుకున్న శవాన్ని దగ్గరికి లాగేడు. బోర్లగిల పడుకుని వుంది శవం. మెళ్లో తడిమేడు — పసుపు తాడుకున్న పుస్తె తప్పించి నగలేమీ లేవు. పుస్తెకోసం పసుపు తాడీవైపు లాగి బలంగా లాగేడు.

మెడదగ్గర పెసర గింజంత పురిపిరి చేతికి తగిలింది.

గుండె బలంగా ఉలిక్కిపడ్డది చేతిలో నుంచి పుస్తె జారిపోయింది.

ఆకాశానికి చిల్లిపడ్డది పగిలే పోయినట్లు ధళుక్కుమని మెరుపు మెరసింది. మహావేగంతో ఊరిని ముంచేస్తోంది చెరువు.

జమలాపురికికాళ్లాడలేదు కళ్లుచూడలేదు.

కానీ పైనించి యింకా పెద్ద పెద్ద తెప్పలలో కట్టెలోరు సైన్యం విహారం చేయడానికి ఉరుకుల పరుగుల వరదలతో వస్తూనే ఉంది.



జరిగిన కథ

రాజ్యలక్ష్మమ్మగారి కొడుకు రాజశేఖరం అతనికి రాధతో వివాహమైంది. కాని, కొన్నాళ్లకే ఆమె అందరికీ దూరమైపోయింది. రాజశేఖరం రాధ తలపుల్లో పిచ్చివాడైపోయాడు. భరించుకోలేక తనకి సాయంగా వుంటుందని రాధ చెల్లెలు మాధవిని రమ్మని రాసింది రాజ్యలక్ష్మమ్మ. రాజశేఖరానికి మాధవిలో రాధ కనిపించింది. అతనికి కొంత శాంతి కల్గింది. ఆమెని కోడలిగా చేసుకోవాలని రాజ్యలక్ష్మమ్మ కోరిక. గ్రహించిన మాధవి తన సమ్మతి తెలియపరుస్తూ అన్నగార్కి రాసింది. సారధి వెంటనే బయలుదేరి అక్కడికి వచ్చాడు. సారధికి అరుణతో పెళ్ళవుతుంది. అరుణ స్వభావం మంచిది కాకపోవడం వల్ల భార్యాభర్తలిద్దరి మధ్యా సయోధ్య వుండేదికాదు. రాజ్యలక్ష్మమ్మగారి ఆరోగ్యం తేరుకుంటున్న సమయంలో మాధవి పడకవేసింది.

5

మాధవి పూర్తిగా కోలుకునేసరికి నెల రోజులు పట్టింది. రాజశేఖరం అన్నాళ్లూ ఆమె మనస్సున మనసులా మసలుకున్నాడు. ఆప్యాయంగా సేవజేశాడు. చేయించాడు. అన్ని రోజులకు కొడుకు కర్తవ్యాన్ని విస్మరించకుండా యింటిని వదిలి పానశాలనే కౌగలించుకోకుండా మనిషిగా నిలబడినందుకు రాజ్యలక్ష్మమ్మ గారెంతగానో సంతోషించారు. ఆతని కనులలో దీపంలా వెలుగులు జిమ్ముతూన్న అనురాగ రేఖల్ని చూసి ఆమె హృదయాన శాంతి వెలకొంది.

వ్యాధికూడా చాలావరకు తగ్గుముఖం పట్టింది. మాధవిని తలుచుకున్న కొలదీ ఆ మాతృ హృదయాన ఆనందాను రాగాలు ఏరులై వెన్నెల పంటలా, ప్రశాంతిని అందించు తున్నాయి.

మాధవీ, రాజశేఖరం మాట్లాడుకుంటూంటే ఆమె ప్రతిమలా వింటుంది. సంతోషంతో వెలిగిపోతూన్న నేత్రాలలో అనురాగం కెరటాలై విరుచుకు పడుతూంటుంది. మనస్సున ఆ యిరువురినీ దీవించుతుంది 'కలకాలం కమ్మని కలలుగంటూ యిలాగే ఈ యింటిలో వెన్నెల్ని పండించుకోండి' అంటూ.

ఆ రోజున సారధి జాబు వ్రాశాడు. మాధవిని వెంటనే ప్రయాణమై రమ్మని వ్రాశాడు. ఆమాట విన్న రాజశేఖరం ముఖాన పొరాడుతూన్న ఆనందరేఖలు చటుక్కున అదృశ్యమై పోయాయి. బరువుగా నిశ్వసించి అన్నాడు—

'మళ్లీ ఎప్పటికో ఈ యింట్లో సందడి, సంతోషాలూ?'

'అదేమిటి బావా!! లా అంటావు! నాతోనే వుందా ఏమిటి? అంతాను! మనిషిలోని మనస్సే అన్నింటికీ కారణం. అందుకే ఆ మనస్సుకి ఓ కళ్లెం అన్నది వుంటే జీవితాన అన్నింటినీ భరించవచ్చు.' అన్నదామె.

'చెప్పడం తేలికే మాధవీ! కానీ చేయడం చాలాకష్టం! నాకు తెలియకుండానే నా మనస్సు నీవైపు మళ్లింది. నీ తోకలిసి ఆలోచించాను' నిన్ను శాసించాను. నీతో శాసించ బడ్డాను, నాలోని ప్రతివూహా నీ గురించే! ఈ గుండెల్లోని స్పందన నీకోసం అన్పిస్తోంది. ప్చ్. వూ! సరే! పోనివ్వు! అదంతా ఎందుకిప్పుడు?' నిట్టూర్చాడతడు.

ఆశ్చర్యంతో విప్పారిన నేత్రాలతో అతనివంకే చూస్తూండి పోయిందామె చాలాసేపు.

'చెప్పు బావా! నీ హృదయాన యింకా ఎన్నెన్ని వూహలు, ఎంతెంత సందడిని చేశాయో? వినవలసినదే నేనయినపుడు మనస్సును విప్పకుండా దాచుకున్నంత మాత్రాన ఆ అలజడి తగ్గుతుందా?! తగ్గదు!'

'చెప్పలేను మాధవీ! కొన్ని వూహల్ని గుండెల్లో దాచుకోవడమే మంచిది. ఆ వూహల ఆలయాన వెలసిన అందాల బొమ్మ వింటూంది. జవాబు లిస్తుంది. అనురాగపు టూయల పై ఆనందాన్ని అందించుతూ వూపుతుంది. నిజం! అది వూహాలోకం గవచ్చు. కానీ అంత తీయని అనుభూతి మరెక్కడా లభించదు!!' ఏ లోకాల్లోనో విహరించుతున్నట్లుందతని స్వరం.

'ఎదుట ఓ మనిషి వింటోందని తెలుసునా బావా?'

'ఉహూ! తెలిసినా తెలియనట్లే వుండిపోతాను. అదే నాకు బావుంటుంది. కోరుకున్న వాళ్ల కనులఎదుటే కోవెలలో కోయిలలా మధురాతి మధురంగా పాడుతున్నా ఆ మధురగానం ఎక్కడో ఎప్పుడో కన్న కమ్మని కలలోదే అనుకుంటాను నేను.'

'అబ్బ! మరీ అంత వూహల్లోనే విహరించగూడదు బావా!

'వాస్తవం అంత తీయగా వుండదు ఊహల వూయలలో వూగుతూ జీవితాన్ని మల్లెల పానుపుగా మలచుకోవడమే నాకానందం! మాధవీ! ఒక్కమాట!—' క్షణమాత్రం నిశ్శబ్దంగా వుండిపోయాడతడు.

'నిజాన్ని భరించి నిలబడలేని వాళ్లకు వూహలే ప్రాణాన్ని పోస్తాయి. ఆత్మ విశ్వాసాన్ని అందించుతాయి. సానుభూతికి తట్టుకోలేని వాళ్లు ఆ వూహా లోకంలోనే పారిపోతారు. నేనూ అంతే! ఇది బలహీనతే

గావచ్చు. కానీ కొన్ని బలహీనతల్ని తప్పక ఆహ్వానించవలసి వస్తుంది కొందరికి.'

'వూ! సరే! ఇపుడు నీకేమీ చెప్పలేను! ఇంటికి వెళ్ళగానే వుత్తరం వ్రాస్తాను.' అన్నది మాధవి.

రాజ్యలక్ష్మమ్మ గారెంతో బాధపడ్డారు మాధవి వెళ్ళవలసి వచ్చినందుకు. వెళ్ళేపుడు ఓ పట్టుచీరా, జాకెట్టూ మాధవి చేతిలో వుంచుతూ అన్నదామె అనురాగ పూర్ణస్వరంతో—

'నీ రుణం తీరిపోయిందని మాత్రం అనుకోకమ్మా! ఈ ముసలితల్లి కోరిక వింటే ఆశ్చర్యపోతావు! మళ్ళీ ఎన్నాళ్ళకు కన్పించుతావో! అప్పటికీ అత్తయ్య ఏలోకాన వుంటుందో! అందుకే చెబుతున్నాను! ఈ మాట నీ గుండెల్లో దాచుకో! రాజశేఖరం నిన్నేదైనా అడిగినపుడు కాదనకు తల్లీ!'

ఆమె కన్నుల నిండుగా అశ్రుబిందువులు తళుక్కుమన్నాయి.


మాధవి మౌనంగా తల వూపింది. వంగి ఆమె పాదాలనంటి నమస్కరించి సెలవు తీసికొంది.

శేఖరం స్టేషనులో అన్నాడు—

'మాధవీ! మళ్ళీ నీకు కన్పించుతానో లేదో! నిన్ను ప్రేమించానని మాత్రం ఒప్పుకుంటున్నాను. కానీ మీ అన్నయ్యకు నచ్చదు, నాతో నీ జీవితం ముడిపడటం. నాకూ నచ్చదు; ప్రేమించినంత మాత్రాన వివాహం చేసికొనే హక్కు లభించదు. నీ మనస్సు నన్ను గురించి ఆలోచించుతుందిపుడు. కానీ వద్దు. చిన్నప్పున్నా త్రాగుడుని మాత్రం మరిచిపోలేని బలహీనుణ్ణి. ఆ వ్యసనమే గాదు! నా జీవితన రెండో వివాహం జరిగితే ఆమె...ఆమె కూడా రాధలాగే చనిపోతుందట! నా జాతకం మంచిదిగాదు మాధవీ! నాకంత అదృష్టం లేదు!' అతని స్వరం రానురాను వణికి పోసాగింది ఆవేదనతో.

'ఇదెక్కడి నమ్మకం బావా?! జ్యోతిష్యాన్ని నమ్ముకుని నిండు జీవితాన నిప్పులు పోసుకుంటున్నావా? ఇంత చదువుకుని మూఢ నమ్మకాన్ని ఆహ్వానించడమేమిటి?'

'నీకు తెలియదు మాధవీ! రాధగురించి ఆ సంగతి ముందే తెలుసుకున్నాను. అయినా సాహసించి నా పొట్టన పెట్టుకున్నాను దేవతని. అందుకే మరోసారి రాక్షసుణ్ణి



తానను—వస్తాను! వస్తాను.' అంటూనే సెలవు దీనికొని వెళ్ళిపోయాడతడు. ఆతడిక మాట్లాడలేక దుఃఖావేగాన్ని అణచులేక అలా వెళ్ళిపోయాడని గ్రహించిందామె. తన ప్రయాణం అతనికేమాత్రమూ యిష్టం లేదని తెలుసుకుంది. రైలు కదిలింది. అతడు వడి వడిగా అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోతున్నాడు తల వంచుకునే కన్పించినంతవరకూ చూస్తూనే వుందామె.

'ఈ జీవితాల్లో చిత్రా విచిత్రాలు దొర్లుతూంటాయి. వాటిని ఎదుర్కొని ఎలా నిలబడాలి! భగవాన్!' నిట్టూర్చిందామె హృదయంలో ఆలోచనల్లోంచి తేరుకుని భారంగా. తిరిగి ఆలోచనలు అల్లుకోసాగాయి రైలు వేగాన్ని అందుకోగానే.

* * *

మాధవి 'పల్లె' చేరుకునేసరికి అరుణ తల్లి కామాక్షమ్మగారు ఎదురుగా వచ్చింది.

ఆహ్వానిస్తూనే చిత్రమైన అర్థం స్ఫురించేలా పెదవుల్ని నాట్యం చేయించింది. చేతులతో భరత నాట్యంలోని కొన్ని ముద్రల్ని ప్రదర్శించింది.

'వచ్చావా తల్లీ! నీ కోసం నీ అన్నగారు ఎదురు చూడలేక చిక్కి సగమయ్యారు!'

అంతలో అరుణ ప్రత్యక్షమై మరో బాణాన్ని విసిరింది—

'ఇదేమిటి?! డాక్టరు గారింటి దగ్గ

మనఃషులరా...

ర్నుంచేమో రావడం! మరీ సన్నబడి వచ్చావేమిటే? ఎవరిమీదో అంత బెంగ?!'

ఆప్యాయత రవ్వంతైనా లేని ఆ పరామర్శలకామె ఏ మాత్రమూ చలించ లేదు. నవ్వుతూనే సమాధాన మిచ్చింది.

'నీకు తెలియదా వదినా?! వెన్నెలనే చీకటిగా మార్చివేయగల వాళ్ళుంటారు. మల్లెల పరిమళాన్నికూడా విరిచివేయగలిగిన మనుషులున్నారు. వాళ్ళదగ్గరికే రావలసి వచ్చిందే అన్న బెంగతో చిక్కిపోయానేమో!'

ఆ తల్లీ కూతుళ్ళముఖాలు నల్లబడిపోయాయి. వెంటనే కామాక్షమ్మగారి తెరిచిననోరు తెరిచినట్టే వుండిపోయింది. అరుణ నిలబడిన చోటనుంచి కదలనే లేదు చాలా సేపటివరకు.

అపుడే తోటనుంచి వచ్చిన సారథి ఆ యిరువురినీ చూసి ఆలోచనలో పడ్డాడు. విషయమేమిటో అతనికి బోధపడలేదు.

వసబోసిన పిట్టలా అహర్నిశలూ వాగే కామాక్షమ్మగారి నోటికెలా వాగ్బంధమైందో అతనికి అర్థంగాలేదు.

అంతలో మాధవి బయటికి వచ్చింది. ఆతనికి జరిగినదేమిటో అవగతమైపోయింది. అందుకే మందహాసం చేశాడతడు చెల్లెలివంక చూడగానే.

'ఇదేమిటమ్మా! ఇలా చిక్కిపోయావ్? ఒంట్లో బాగుండటం లేదా? ఏదైనా టానిక్ వాడకపోయావా?' ఆతని కంఠాన అనురాగం నాగులై నరుపులెత్తింది.

'అవసరం లేదన్నాయ్! ప్రయాణం మూలాన కొంచెం బడలికగావుంది. ఇదిగో! ఓ క్షణం ఆగు స్నానం జేసి వస్తాను. కాస్త కుదుటపడుతుంది ప్రాణం' అంటూ లోనికి వెళ్ళిపోయిందామె.

దూరాన్నుంచి వచ్చిందని వదిన స్నానపానాదులకేమీ సిద్ధంజేసి వుంచనే లేదు. పైగా ఆమె స్నానం జేస్తూండగానే పెట్టె తీసి చూడాలన్న కుతూహలంతో తాళాన్ని లాగుతోంది. సహాయం అందించుతోంది కామాక్షమ్మగారు చేతనైనంత వరకు.

'అరే! అంత ప్రయాస ఎందుకు వదినా!? ఇదిగో! ఈ తాళం చెవితో చూడు! వచ్చేస్తుంది.' అంటూ మాధవి మెడలోవున్న గొలుసునుంచి ఓ తాళం చెవి విసిరివేసింది తల్లీ కూతుళ్ళ దగ్గరకు.

నిర్ఘాంత పోయారా చిత్రమైన మనస్తత్వానికి. పట్టుబడి పోయినందుకు అభిమానంతో సిగ్గుతో నోరు మెదపలేక పోయారు. గదిలోనుంచే అన్నది మాధవే తిరిగి—


'వదినా! ఆ పెట్టెలో నర్సు వుంది చూడు. దాంట్లో వాచీ వుంది. కొంచెం తెచ్చిపెట్టు, తడిసిపోతుందని తీసి దాచాను.'

ఆ 'వాచీ' రాజ్యలక్ష్మమ్మ గారిదని అరుణ చూసిన వెంటనే గుర్తించింది. బంగారపు చైను మిలమిలా మెరుస్తోంది. ఆ మెరుపుల్ని చూడగానే అరుణ మదిలో అసూయ మెరమెరలాడ సాగింది. చేసేదేమీ లేక 'వాచీ'ని తీసికొనివెళ్ళి మాధవిచేతి కందించింది.

మాధవి వద్దంటున్నా రాజ్యలక్ష్మమ్మగారే ఓ వాచీని తెప్పించి యిచ్చింది. ఆమె మనస్సు నొప్పకుంటుందని తీసుకున్నదామె.

అంత ఖరీదైన, అందమైన ఆ వస్తువుని చూడగానే మాధవిపైన ఈర్ష్య అంతు లేకుండా పెరిగిపోతోంది అరుణకు.

సారథి మాధవి ఋబ్బు సంగతిని విని ఎంతగానో బాధపడ్డాడు. జాబు వ్రాయ వలెనని పొమ్మకున్నాడు.



ఫించి పక్షులు



జమ్మికోనేటిరావు

రంగుల రాట్నం

ప్రత్యేక సృష్టి సిద్ధాంతాన్ని కాదని, పరిణామ సృష్టి వాదాన్ని స్థిరంగా ప్రజాభిప్రాయంతో నిలద్రొక్కుకొనేట్టు చేయగలిగిన వ్యక్తి చార్లెస్ డార్విన్. ఈ అభిప్రాయానికి బలం రావడానికి తోడ్పడిన జంతువుల్లో ఫించి పక్షులు ముఖ్యం. దక్షిణ అమెరికాకు 600 మైళ్ళ దూరం పశ్చిమంగా పసిఫిక్ మహాసముద్రంలో "గలపాగాసు" అనే ద్వీప పుంజం ఉంది. ఇందులో సుమారు 14 ద్వీపాలున్నాయి. ఇవి అగ్నిపర్వతాల సముద్ర అగాధం నుంచి పైకి లేవగా ఏర్పడినవని శాస్త్రజ్ఞుల అభిప్రాయం. ఈ కారణంగానే ఇక్కడి జంతుజాలం విచిత్రంగా ఉంటుంది. ఎలుకలు గబ్బిలాలు తప్ప స్తన్యజీవులే లేవు. గాలపాగాసు తొండ, గాలపాగాసు తాబేళ్ళు మొదలైనవి ఇక్కడి ముఖ్యమైనవి. ఇతర పక్షులు కొన్ని ఉన్నా ఫించి పక్షులు చాల విచిత్రమైనవి. ఇవి చిన్నవే. మన పిచుకలు నిజానికి అదే వర్గానికి చెందుతాయి. వీటి ముక్కు గింజలు పగలగొట్టడానికి, పురుగులు తినడానికి బాగా వీలుగా ఉంటాయి.

కాని గాలపాగాస్ ద్వీపాల్లో మామూలుగా ఇతర ప్రాంతాల్లో ఉండే పక్షులు ఉండవు. దీనివల్ల అన్ని ఫించి పక్షులు ఒకే విధమైన ఆహారం మీద ఆధారపడడం మూలంగా పెద్ద పోటి ఏర్పడడం సంభవిస్తుంది. [సంభవించింది] దీని ఫలితంగా ఫించి పక్షులు పరిణామంతో క్రమంగా మారి అక్కడ లభ్యమయ్యే వివిధ ఆహారాల మీద జీవించడానికి వీలుగా మారాయి. పెద్ద పెద్ద పురుగులను, మధ్యరకంపురుగులను, చిన్న చిన్న పురుగులను తినడానికి వీలుగా ముక్కులున్న రకాలున్నాయి. అదే విధంగా పెద్ద పెద్ద గింజలను పగులగొట్టడానికి వీలుగాను, మధ్యరకం గింజలను, చిన్నగింజలను పగులగొట్టడానికి వీలుగా ముక్కులు కల్గినవి ఉన్నాయి. ఈ విధంగా అన్నీ గింజలను తినేవే అయినా, వాటితో పోటీ లేకుండా మారాయి. ఈ విధంగా ఒక జాతి అయినా కొద్ది కొద్ది మార్పులు కలిగిన ఫించి పక్షులున్నాయి. మన ప్రాంతాల్లో 'వుడ్ పెక్కర్' అనే పక్షి ఉంది. టక్కు టక్కు మంటూ చెట్టు బెరడు కొట్టుకొంటూ పైకి పోతుంది. పురుగులన్న బయటకు తన పొడవైన నాలికతో లాగుకొంటుంది. గాలపాగాస్‌లో ఒక ఫించి ఇదే విధంగా ఆహారాన్ని సంపాదించడం నేర్చుకొంది. కాని దానికి అంత పొడవైన నాలుక లేదు. కాబట్టి ఒక 'బ్రహ్మదేముడు' ముల్లు తీసికొని దానిని పనిముట్టుగా ఉపయోగించి పురుగులని బెరడు లోంచి లాగుకొని తింటుంది. సృష్టిలోని ఏ పక్షి కూడా ఇలా పనిముట్లను ఉపయోగించడం లేదని చెప్పుకోవచ్చు. ఇలాంటి రకాలన్నీ క్రమంగా ఒకేజాతి నుండే పరిణామం వల్ల ఏర్పడినవే కాని, ప్రత్యేకంగా సృష్టింపబడినవి కావని డార్విను, ఖచ్చితమైన అభిప్రాయానికి వచ్చాడు.

మనుషులా...

'ప్రాప్తమనే అనుకున్నా సన్నాయ్! కాని అత్తయ్య వద్దని వారించింది. కంగారు పడిపోతావని బావకూడా 'ఇంత మాత్రానికెందుకులే అన్నాడు' అన్నది మాధవి.

'మరోసారి స్వతంత్రం అలా చెయ్యబోకు!' అన్నాడతను

ఆ సాయంత్రం తల్లీ కూతుళ్ళిద్దరూ వంట ప్రయత్నాలేమీ చేయకుండా కూర్చున్నారు లోకాభిరామాయణాన్ని పారాయణం చేస్తూ.

మాధవే వంట పాత్రలన్నీ శుభ్రంగా తోమి, పొయ్యి అంటించి ఎసరు వేసింది. వంకాయలు తరుగుతూ కూర్చుంది. అప్పటికీ ఎవ్వరూ ఈవలికైనా రాలేదు.

వంట పూర్తికాగానే కామాక్షమ్మగారు వచ్చింది—

'ఏమర్రా! ఇంకా వంట చేస్తూనే వున్నావా? మా అరుణే అయితే ఈపాటికి వంద మందికి వండిపారేసేది. పని నేర్చుకోవాలి! పని ముద్దుగానీ భాగ్యం ముద్దా!' అన్నదామె వంట గదివైపయినా చూడకుండా.

మాధవి తలవంచుకుని తన పనిలో నిమగ్నమై పోయింది. నోరు మెదపలేదెంత సేపటికీ. ఈ యింటికి ఆమె ఏమవుతుందో అంత అధికారాన్ని ఆమెకెవరిచ్చారో ఎవరికీ తెలియకుండా పోయింది.

ఎదురుగా వున్న మాధవి మౌనం చూసేసరికి మరింతగా పెరిగిపోయిందా మహాతల్లి నోరు.

'అయ్యో! ఇదేం చోద్యం!! మాటా మంచీ లేకుండా, మర్యాదకైనా కన్నెత్తి కూడా చూడకుండా పని చేసుకుంటున్నావేం?!'

'ఎంత యిదీ! ఎంతయినా! తల్లి తర్వాత తల్లి అంతటి దాన్ని మాట్లాడించినా మాట్లాడవేమిటమ్మాయ్! మరీ అంత గర్వం పనికిరాదు'

'అమ్మ వుంటే ఈ యింట్లో మీరిలా మాట్లాడుండేవాళ్ళుగారు' అన్నది మాధవి మృదువుగా.

'ఏం? పారిపోయే వాళ్ళమా? ఓయబ్బో మరీ అంత నేను జారను మహాతల్లీ! ఓ యింటికి పోవలసిన దానివి! అయినా

అందరికీ మంచిబుద్ధు లిలా వస్తాయిలే!' వెటకారం ధ్వనించిందామె గొంతులో. ఆమెవంక ఓసారి చూసి తిరిగి తన పనిలో లీనమైపోయింది మాధవి.

'అరుణా! చూశావా! ఎంత వాగుతోందో? నన్ను పట్టుకుని. ఏమేం గ్రహచారమే తల్లీ! నీకు! ముచ్చటగా కాపురం చేసుకోకుండా ఈ అర్ధాంగకేమిటే? అంతకూ నీ రాత మంచిదిగాక! లేకుంటే యిదేక్కడి పీడ?' దండకం ఎత్తి వేయసాగిందామె.

'కామాక్షమ్మత్తయ్యా! కాస్త నెమ్మదిగా మాట్లాడు! ఈ యింట్లో పెద్దగా అరిచి గోలచేయడం అలవాటు లేదు' అన్నది మాధవి సహజ శాంతస్వరంతో.

'ఆ! ఆ! ఏమన్నావు! పెద్దగా అరిచానా? గోలచేశానా? అయినా ఈ యింటి గుట్టు ఎవరికి తెలియదని? పెళ్ళైనాసి ఆడపిల్ల బావతో లైత్యం చేస్తున్నదే! దాన్లో ఏముందిలే? ఎవరూ గతిలేకపోతే అక్క మొగుడే గతి అన్నారు...'

'అత్తయ్యా! ఆగండి! మీతో ఎక్కువ మాట్లాడ్డం నా కిష్టంలేదు. నన్ను విమర్శించి, అదుపులో పెట్టుకోడానికి ఎవ్వరూ వున్నారు! మీరంత శ్రమపడ అవసరం లేదు' రవ్వంతైనా కోపం తొంగి చూడ లేదామె కంఠాన.

అంతే! ఆమెనోరు మూతపడి పోయిందక్కడ. అంతసేపు పెద్దగా రామరావణ యుద్ధం చేస్తూ, అలసిపోయినా అస్త్రాలు ఓపిగ్గా వేస్తున్నా జయం మాత్రం లభించలేదా కామాక్షమ్మగారికి.

'మాధవి! ఏమి వాగ్ధోరణి!! నోటికి వచ్చినట్లు మాట్లాడే వాళ్లకు మనయింట్లో స్థానం లేదని చెప్పు!' అన్నాడు అప్పుడే తోటనుంచి వచ్చిన సారథి.

'అయితే నన్నుకూడా పొమ్మనేనా మీ రంటున్నది?' అరుణ గొంతు కటువుగా ధ్వనించింది.

'ఆహా! దివ్యంగా చెప్పావమ్మా! నువ్వు కూడా ఆ కోవకే చెందుతావని అనుకుంటే!'

'ఆ! చూశావా! అమ్మా! ఎలా అంటున్నారో! ఆయనికి కట్టుకున్న భార్యకూడా వద్దనే పరిస్థితి వచ్చిందన్నమాట! సరే లెండి! వెళతాను! నాకేం జరక్కపోలేదీ కోడీయింటికి. అయ్యవారి నట్టిల్లా ఎప్పుడూ ఏమీ లేని ఈ యింట్లో నేను గాబట్టి యిన్నాళ్ళున్నాను'...

'అరుణా! మాటలు అనవసరం! వెళ్ల దలుచుకున్నపుడు వెళ్ళిపో! మళ్ళీ నీ ముఖం చూపకుండా!' ఆగ్రహం దూసుకు వచ్చింది బాణంలా.

'వింటున్నావుగా! అమ్మా! ఎంతేసి మాటలంటున్నారో! ఇదంతా ఈ మహా తల్లి వల్లనే! అన్నయ్యా! అన్నయ్యా! అంటూ వూపిరాడనీయదు. తోటలో పూసిన పువ్వు దగ్గర్నుంచి, పెట్టెలో దాచుకున్న పైసావరకూ ఈ మహారాణికే ముడుపు కట్టుకోవాలి! పదవే! ఎందుకింకా! యిక్కడ! నారాత యిలా మండిపోయింది.' ఏడవడం ప్రారంభించింది.

'పదమ్మా! గుప్పెడు మెతుకులు పెట్టుకోలేనా కన్నకూతురికి?' అంటూ

లిటెక్విజ్ నెం 59 – 18 క్లూలు

1. ప్రతి సఫలత / ఆందోళన యొక్క మూలమందు అధికార ఆకాంక్ష యున్నది.

2. పురుషుడు మరియు స్త్రీ మూలసిద్ధాంతానుగుణ్యంగా సమానము/సద్గుణశీలురు.

3. ఎవరైనా స్వయంగా ఒంటరివాడుగా/కోపిష్టిగా వుండయత్నింతురో, వారు అది ఎంత కష్టసాధ్యమో తామే గుర్తింతురు.

4. నిస్సంశయంగా, విరక్తి ఆసక్తి/సంతోషం నుండియే ఉద్భవించుతుంది.

5. ఆసక్తులు/భావనలు జీవనానికి ఉల్లాసమును కలిగిస్తాయి.

6. ఆనందం ఒక ధారణ/విజయప్రాప్తి. దేవతల యొక్క ఉపహారం కాదు.

7. సంరక్షణ/గురుత్వాకర్షణ కేవలం భౌతిక మూల సిద్ధాంతం కాదు, అది జీవనం యొక్క మూల సిద్ధాంతం అయివున్నదికూడా.

8. మానవుడు ఎన్ని విజ్ఞానములను మరియు ఉత్పాదనా సాధనలను సృష్టించాడో అన్ని మూఢ విశ్వాసములను మరియు విధ్వంస/దమనకారి సంగటనలను సృష్టించాడు.

9. అధిక సంఖ్యాకంగా పెద్దవారైన జనుల వలెనే పిల్లలు కూడ భక్తి/కర్తవ్యం యొక్క ఉచ్చ సాక్షాత్ భావములతో అత్యంత ప్రభావితులు గారు.

10. గత శతాబ్దాంతమున ప్రారంభమైనట్టి మతభేదములు / అపకతవకలు యుతమైన శకమందు నివసించుట మన తరము యొక్క అభాగ్యమే.

11. అలవాటు యొక్క స్వభావం సిద్ధాంతవాదకారి/శక్తిశాలియైనది.

12. అహం/పాపం తీక్షణం, పెద్ద ధ్వని గలది మరియు అధికారయుత ప్రవర్తనగలది.

13. మన వికాసం, బుద్ధి మరియు భావనాత్మక/పారివారిక వ్యవహారం యొక్క కలిసి—మెలిసి యున్న వికాసమై యున్నది.

14. భూతలమందు మనుష్యుడు గొప్ప విధ్వంసకుడే కాదు, కాని అత్యంత గొప్ప ఉపయోగకర్త/అన్వేషకుడు కూడ అయివున్నాడు అని తోచుచున్నది.

15. యువక పెంపు/ఆశ నిలిచి పోయినప్పుడు బాధ ఆరంభమవుతూ వుంటుంది.

16. ప్రతి శకమున్ను, సమయ ధోరణి వల్ల నిర్ణయింపబడిన మనోవాంఛలతోపాటు తన వారసత్వం/ఇతిహాసం యొక్క నూతన గతిని అధ్యయన చేస్తుంటుంది అనేది సుపరిచిత సిద్ధాంతం.

17. ఈ నాటి వెర్రి/భౌతిక కాలంలో జీవించడం ఏమీ అల్పకార్యం కాదు.

18. చిహ్నములు మరియు భావములతో వ్యవహరించే శక్తిగల వ్యక్తులుమాత్రమే స్వతంత్రులు, ప్రగతిశాలురు / వివేకశాలురు లేక సృజనశీలురు అయివుండగలరు.

No. 59: 18 CLUES

(1) There is ambition for power at the bottom of every **Achievement / Movement**.

(2) Man and woman are basically **Alike / Amiable**.

(3) Anyone who tries to be **Alone / Angry** with himself will discover how difficult it is.

(4) Undoubtedly, **detachment** originates in **Attachment / Contentment**.

(5) **Attachments / Sentiments** supply warmth to life.

(6) Happiness is a **Concept / Conquest**, not a gift of the gods.

(7) **Conservation / Gravitation** is not merely the basic principle of physics; it is also a basic principle of life.

(8) Man made the superstitions and the institutions of **Destruction / Oppression** as much as he made the sciences and the instruments of production.

(9) Children, like most grown-up people, are not greatly influenced by high-minded abstract ideas of **Devotion / Duty**.

(10) It is the misfortune of our generation to be living in an age of **Dissensions / Distortions** which started towards the end of the last century.

(11) Habit has a **Dogmatic / Dynamic** nature.

(12) **Ego / Evil** is blatant, loud-mouthed and domineering.

(13) Our evolution has been the interlocked evolution of intelligence and **Emotional / Racial** behaviour.

(14) Man it seems is not only the greatest destroyer but the greatest **Exploiter / Explorer** on the earth.

(15) When youth stops **Growing / Hoping**, we have the beginning of trouble.

(16) It is a familiar doctrine that each age studies its **Heritage / History** anew with interests determined by the spirit of the time.

(17) Living in the **Mad / Mundane** present is itself no mean task.

(18) Only individual with the power of dealing with symbols and ideas can be free, **Radical / Rational** or creative.

గమనిక: పై క్లూలు ప్రసిద్ధ గ్రంధకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్ తో పాటు లిటెక్విజ్ పేజీలో ప్రచురించబడును.

* లిటెక్విజ్ పేజీ తిరగవేసి అడుగు చూడండి.

మనుషులా...

వంత పలికింది కామాక్షమ్మగారు బుసి బుడి దీర్ఘాలు తీస్తూ.

'అయినా యిదెక్కడి వింతే తల్లీ! చక్కగా కాపురం జేసికోకుండా యిదేం ఖర్మె! పోనీలే; ఎన్నాళ్లు సాగించు కుంటుందో! కానివ్వు!' మరో బాణాన్ని విసిరిందామె.

'ఎవరిని వుద్దేశించి అంటున్నారోగానీ దానివలన అవగింజంతైనా లాభం లేదత్తయ్యా! అనురాగబంధాన్ని తెంచుకోలేం! అయినా మీరంత తొందరపడడం బావుండలేదు. ఎవరిమూలాన మీ అమ్మాయి కాపురం నాశనమైందని బాధపడుతున్నారో నాకు తెలుసు, కాని అంతా అబద్ధమని తెలుసుకున్నా నిందారోపణ చేయకుండా మానరు. అన్నాయ్! పోనివ్వు! వదినా! నామాట విని ఈ ఒక్కసారికి నీ ప్రయాణాన్ని ఆపివేయి!' అన్నది మాధవి.

'మన్వేమి చెప్పనవసరం లేదులే!' అంటూ విసురుగా లోనికి వెళ్లిపోయిందామె తల్లివెనుకే.

అంతటితో ఆ గాలివాన శాంతించింది కానీ ఆ అన్నాచెల్లెళ్ల మృదు హృదయాలు ఎంతగానో నొచ్చుకున్నాయి. పార్థి మరింత అశాంతితో వేగిపోతున్నాడు.

ఆ రాత్రి ఆ గృహాన ఒక్కరుకూడా తృప్తిగా భోంచేయలేక పోయారు. అరుణా కామాక్షమ్మలు ఆ రాత్రంతా గొణుగుతూనే వున్నారు. శపథార్థాలు విసురుతూనే వున్నారు కసిగా.

ఉదయాన్నే లేచిన పార్థి అన్నాడు అరుణను పిలిచి—

'అరుణా! అనవసరంగా మనమ్ముల్ని పాడుచేసుకోవడంలో గొప్పతనం వుండదు. కలతలు సృష్టించే వాళ్లని ఎంతటి ఆత్మీయులైనా దూరంగా వుంచడమే మంచిపని.'

'నాకు తెలుసులెండి మీ వుద్దేశ్యం! మా అమ్మను పంపించి వేయమంటారు! అదేమీ తిండికి లేక రాలేదు. కూతురెంత సుఖపడుతుందో చూసి పోదామని వచ్చింది. అదికూడా తప్పేనవే నాళ్లమధ్య కాపురం జేస్తున్న నన్నుజూచి దానికడుపు తరుక్కుపోతోంది.' అంత సౌమ్యంగా నచ్చజెప్పినా అర్థం జేసికోలేక పోయిందామె.

(ఇంకా ఉంది)



గోదావరి మారిపోయింది

ధవళేశ్వరం దాటి ఒక మైలుదూరం వెళ్ళిన దగ్గరనుండీ నాన్నకళ్ళు కుడివైపే తిరుగుతున్నాయి మాటిమాటికీ. ఒకచోట కారు ఆపమని ఆయన డ్రైవరుకు సైగ చేశారు. రోడ్డుకు ఎడమ ప్రక్కగా కారు ఆపి దిగి అటునుంచి వచ్చి నాన్న కూర్చున్న వైపు తలుపు తీశాడు డ్రైవరు రంజన్. కారు ఆగిందో లేదో అప్పుడే ట్రాన్సిస్టర్ ఏరియల్ పైకిలాగి కిటికీలోనుండి అవతలికి పెట్టి వడిపి తమ్ముడు మధు స్విచ్ వేశాడు. మొహబ్బత్ ఏవిధంగా మనస్సును అల్లరిపెట్టి తికమకలు చేస్తున్నదో వివరించే హిందీ సినిమా పాటొకటి స్త్రీ కంఠస్వరంతో తారా స్థాయిలో మ్రోగడం మొదలుపెట్టింది. కుడిచేతి వైపున వెనక సీట్లో చివర కూర్చున్న చిన్నతమ్ముడు సుధాకర్ హడావిడిగా తలుపు తీసుకు దిగి అటూ ఇటూ చూస్తూ ఎక్స్‌ప్రెస్‌ను మించిన వేగంతో అడుగుతున్నాడు: 'ఇక్క...ఇక్క...డేనా, ఎక్క...ఎక్క...ఎక్కడ, ఆ తో...తో...తోటా, మేడా?' వాడికి నత్తి లేకపోయినా తొందరమీద మాట్లాడ్డంలో ప్రతీ మాటలోనూ కొన్ని అక్షరాలు పునరుచ్చరిస్తూ ఉంటాడు. అమ్మ అంది సుధాకర్‌తో: 'ఎందుకా తొందర సుధా? కుడిచేతివైపు తలుపుతీసి రోడ్డు మీదికి దిగకూడదని ఎన్నిసార్లు చెప్పారు నాన్న నీకు?'

నాన్నకూ డ్రైవరకూ నడుమ కూర్చున్న పెద్ద తమ్ముడు రాధాకృష్ణ విసుగుగా వెనుకకు మధువైపు చూసి రేడియో ఆపమని సైగ చేశాడు. నాన్న దిగుతుండగా, మధు నాలుక కరుచుకుని రేడియో ఆపి తానూ దిగాడు. నాన్న తరువాత రాధాకృష్ణ, వెనుక సీట్లోంచి నేనూ, అమ్మా, చెల్లి విరజాజీ అందరం దిగాము. నాన్న కారు ముందుకు వెళ్ళి బోనెట్‌మీద చేయి వేసుకు నిలబడి కుడిచేతివైపున నల్లని పొగలు ఆకాశంలోనికి వదులుతున్న ఒక బియ్యం ఫాక్టరీ వైపు చూస్తూ కొద్ది క్షణాలు మౌనంగా నిలబడ్డారు. ఆయన ప్రక్క నిలబడ్డ అమ్మకూడా తానూ ఆవైపే చూస్తూ నిలబడింది. సుధాకర్ అమ్మచేయి పట్టుకుని లాగుతూ అడిగాడు 'ఏది...ఏదమ్మా ఆ తోట...తోట?'

నేనూ రాధాకృష్ణా, అమ్మా నాన్నల వెనుకగా నిలబడ్డాం. మధు వెళ్ళి రోడ్డు ప్రక్క ఒక నేరేడు చెట్టును పరీక్షగా చూస్తున్నాడు — ఈ ఋతువులో కాచిన ఊదారంగు పళ్ళు, పిల్లల బారినుండి తప్పించుకున్నవి, ఇంకా ఏమన్నా మిగిలి ఉన్నాయా అని. చెల్లి వెళ్ళి రోడ్డు అంచుల్లో ఒక గడ్డిపూవుమీద వ్రాలిన సీతాకోక చిలుకను కొద్ది దూరంనుండి చూస్తున్నది పరిశీలనగా. వాటిని పట్టుకునే వలా, జైలాలు సీసా, దూదీ, స్పెసిమెన్స్ సంగ్రహించి పెట్టుకునే పెట్టె దగ్గర ఉంటే విరజాజి ఆక్షణమే దాన్ని పట్టుకుని నాకు అప్పగించి ఉండేది.

కళ్ళు ఫాక్టరీమీదినుండి మరల్చకుండానే నాన్న సుధాకర్ అడిగిన ప్రశ్నకు జవాబుగా అన్నారు: 'లేదు. ఆ తోటా, మేడా అన్నీ పోయాయి. నలభై ఏళ్ళ క్రిందట నేను పుట్టినప్పుడే పురాతనంగా ఉండేవి ఇంకా ఉంటాయా? ఆ ధాన్యం బస్తాలు కనిపిస్తున్నాయి కదూ? అక్కడే ఉండేది నేను పుట్టిన గది. ఆ ప్రక్కనే గది కిటికీదగ్గర జామచెట్టొకటి ...ఆ జామచెట్లు, మల్బరీచెట్లు, మామిడిచెట్లు, మందార, పున్నాగ, నందివర్ధనం మొక్కలు, గులాబీచెట్లు, రాధామనోహరం నైట్‌క్వీన్ తీగలు అల్లిబిల్లిగా అల్లుకుపోయి ఇంటిముందర ఆ పూల ఆర్చరూ,...అన్నీ, అన్నీ పోయాయి!'

నెమ్మదిగా రాధాకృష్ణ అన్నాడు: 'పడి

పోయి ఉంటుందా ఇల్లు. ఈ స్థలమంతా ఎవళ్ళో కొనుక్కుని మిల్లు పెట్టినట్లున్నారిక్కడ.' మామూలుగా ఎక్కడా సెంటిమెంట్ అన్న దానికి తావు లేకుండా నిజం నిజమే అన్నట్లుగా మాట్లాడేవాడు కూడా ఈవేళ నాన్నపట్ల అభిమానం సానునయం తన గొంతులో ప్రస్ఫుటం చేస్తూ అన్నాడు ఆ మాటలు. ఆ ఫాక్టరీ వెనుక ఒక చిన్న కొండలా లేచిన ఊకకుప్పను చూస్తూ నాన్న అన్నారు: 'అవును. పడిపోయి ఉంటుంది. దానికాలం అయిపోయింది' ఆగి జాలిగా నవ్వి వెనుకకు తిరిగి అన్నారు. 'పదండి, వెళ్దాం'

కారు మళ్ళీ బయల్దేరి ఒక మైలు దూరం వెళ్ళిన తరువాత కుడిచేతి వైపున ఒక పెద్ద ఇంటి దగ్గర మళ్ళీ దిగారు నాన్న. గేటు దగ్గరకు వెళ్ళి అక్కడ ప్రక్కను స్తంభంమీద ఉన్న ఇత్తడి అక్షరాల ప్లేట్‌వైపు ఆయన చూస్తూండగానే నేనూ రాధాప్రష్మా కూడా దిగాం. అమ్మ మటుకు దిగకుండా అలాగే కూర్చుండిపోవడంవల్ల విరజాజి, ఈసారి కుడివైపు నుంచి దిగకూడదని జ్ఞాపకం ఉంచుకున్న సుధాకర్ దిగడానికి వీలు కాలేదు. నేనూ వెళ్ళి ఆ ప్లేటు చూశాను. 'ఎం. రాములు, ఎం. ఎల్. ఏ' అని ఇంగ్లీషులో ఉంది దానిమీద.

'ఇతడేనమ్మా నేను చెప్తుండే బాబులు. ఆ రోజుల్లో అందరమూ అలాగే పిల్చేవాళ్ళం. చిన్నప్పటినుంచీ కలిసి చదువుకున్నాం. ఎమ్మెల్యే అయ్యాడిప్పుడు. ఉన్నాడేమో చూస్తానుండు.' అంటూ నాన్న గేటు తీసుకుని లోపలకు వెళ్ళగా నేను అక్కడే నిలబడ్డాను.

ఆ లోపల వరండామీద ప్రక్కగా కట్టి ఉన్న అల్సేషియన్ మొగకుక్క భౌ్‌భౌ్ మని భయంకరంగా అరవడం మొదలు పెట్టింది. రెండో ప్రక్కను కట్టి ఉన్న దాని జోడీ ఆడకుక్క మటుకు నాలుక జాపుకుంటూ ఎగ ఊపిరి తీస్తూ వచ్చిన మనిషి తన్ను లాలిస్తాడేమో అన్నట్లుగా గొలుసులను వదిలించుకుని ఎగబడడానికి ప్రయత్నిస్తున్నది. లోపలినుంచి ఒక ఇరవై ఏళ్ల లమ్మాయి గుమ్మం దగ్గరకు వచ్చి, ఎర్ర నిలువు చారలు తెరలు ప్రక్కకు తొలగించి అడిగింది.

'ఎవరండీ?'

'బాబులు లేరమ్మా?'

'బాబులా? ఎవరు? ఇక్కడెవరూ బాబులు లేరండి.'

'అతడేనమ్మా రాములు...'

'ఓహో, నాన్నగారా? లేరండి. హైద్రాబాదు వెళ్ళారు.'

'రాములు అమ్మాయివా, నువ్వు! నీ పేరేమిటమ్మా?'

'సుజనమణి అండి.' అక్కడ కుర్చీలు చూపెడుతూ అంది: 'కూచోండి.'

'మీ నాయనమ్మగారున్నారా లోపల?

సుజనమణి వింతగా చూసి అంది: 'ఆవిడ నా చిన్నప్పుడే స్వర్గస్థులై పోయారండి. మీ రెవరండి?'

'నేనూ మీ నాన్నా చిన్నప్పుడు కలిసి చదువుకున్నామమ్మా. సుబ్బారావు అంటారు నన్ను. రేంజరుగారి తోట ఉంది కదూ అక్కడే ఉండేవాళ్ళం. చాలా ఏళ్ళ క్రిందటి సంగతిలే.'

'రేంజరుగారి తోటా? ఎక్కడండి?'

'ఇప్పుడక్కడ బియ్యం ఫాక్టరీ ఉంది.'

'ఓహో, అదా?' అంటూ సుజనమణి పైకి వచ్చి నన్నూ, రోడ్డుపక్క కారునూ, తక్కిన వాళ్ళనూ చూసి అంది: 'అందరినీ లోపలికి రమ్మనండి, కూర్చోండి. అమ్మ ఆస్పత్రి కెళ్ళింది. తమ్ముడు స్కూలుకు వెళ్ళాడు. ఇంట్లో మరెవ్వరూ లేరు, నేనూ పనిమనిషీ తప్ప...'

'ఎప్పుడొస్తారు నాన్నగారు?'

'ఈ నెలలో మరి రారండి. కుటుంబంలో వచ్చినట్లున్నారు. అందర్నీ రమ్మనండి లోపలికి. కాఫీ తాగి వెళ్దురు గాని'

'థాంక్స్...వద్దమ్మా ఎంతమంది మీరు బాబులు—రాముడికి పిల్లలు?'

'నేనూ తమ్ముడు రఘునందన్ ఇద్దరమేనండి. నాన్నగారు ఆపరేషన్ చేయించుకున్నారు.'

ఆ అమ్మాయి చొరవగా జంకకుండా అలా మాట్లాడడం నాన్నగారికి ఆశ్చర్యం కలిగించి ఉంటుంది. కాని పైకి మటుకు అది కనిపించకుండా అడిగారు:

'మీరేం చదువుతున్నా రమ్మా?'

'పియూసీ పాసై మానేశానండి' తల వంచుకుని అంది. 'వివాహమై పోయింది ఈయేడే. తమ్ముడు ఫిఫ్త్‌ఫారం అండి. కూర్చోండి నిలబడే మాట్లాడుతున్నారు.' నావైపు చూసి మెట్ల దగ్గరకు వచ్చి నిండుగా నవ్వుతూ అంది: 'రామ్మా లోపలికి. అమ్మగార్ని అందర్నీ రమ్మను.'

నేను చిరునవ్వు నవ్వి నాన్నవైపు చూశాను. నాన్న అన్నారు: 'లేదమ్మా ఇంకా చాలా పనుంది. చాలా సంతోషం బాబులు కుమార్తెను చూడగలిగినందుకు. నేను వెళ్ళి ఉత్తరం రాస్తానని చెప్పు నాన్నగారికి. ఏ. సుబ్బారావు అంటే తెలుస్తుంది. వస్తామమ్మా.'

'మంచిదండి నమస్కారమండి.'

కారు నడుస్తుండగా వాళ్ళ సంగతి అమ్మకు చెప్పి నాన్న అన్నారు:

'అప్పుడు ఫోర్త్‌ఫారం చదువుతున్నప్పుడు ఇక్కడే ఆ తోటలో ఉండే వాళ్ళం. రోజూ బాబులూ నేనూ కలిసి మధ్యాహ్నానికి భోజనం టిఫిన్ కారియర్లలో పట్టుకుని నాలుగు మైళ్ళు నడిచి ఇన్నీసుపేటలో హైస్కూలుకి వెళ్ళేవాళ్ళం. వాళ్ళు హరిజనులు కదూ? వాళ్ళమ్మ నాకు మంచినీళ్ళుకూడా ఇచ్చేది కాదు. 'ఏ జన్మలో ఏం పాపం చేసుకున్నామో ఈ జన్మలో ఇలా జన్మించాం. మీలాటోరికి మాచేరి నీళ్ళిచ్చి మరింత పాపం తెచ్చుకోలేము!' అనేది ఆవిడ. స్కూల్లోమటుకు అక్కడ మైదానంలో నేనూ బాబులూ ఒకళ్ళ కారియర్లు ఒకళ్ళు పంచుకుని తినేవాళ్ళం. నేను మాంసం అదీ ముట్టుకునేవాణ్ణి కాదుగాని అప్పడాలూ, ఆవకాయ, వేపుడుకూరలూ తినేసేవాణ్ణి. వాడు తినడానికి నా కారియర్లో ఎక్కువ ఏదీ ఉండేది కాదులే! పులుసన్నమూ మజ్జిగా అన్నమూ తప్ప. మా అమ్మ చేసిన కొబ్బరి పచ్చడంటే వాడికెంతో ఇష్టం!'

అమ్మ నవ్వి అంది: 'ఇప్పుడు వేపుడు కూరలు చేస్తే సహించవంటారు! మరి చూడండి, మీ స్నేహితులేమో వాళ్ళ ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు చేసేస్తుంటే మీ రింకా ముద్దుగా మీ అమ్మాయిని ఎం. ఎస్సీ. చదివిస్తున్నారు, చీమ కుట్టినట్లుగాకూడా లేకుండా!'

నాన్న చిరునవ్వుతో నావైపు చూశారు. నేను నవ్వుతూ అన్నాను:

'నేను చదువుకుంటే మధ్యను నాన్నెందుకు కుట్టాలి చీమలు?'

'ఎబ్బే, మీ ఇద్దరినీ కుట్టను. నన్నే


అరిగిపోతున్నది వళ్లు!
కష్టించి పనిచేసే ప్రతినిమిషం
ఖర్చవుతుంటుంది
వంట్లో గ్లూకోస్.
అలుపు అనగా గ్లూకోస్ కొఱత
శరీరము పెట్టు మొఱ.
గ్లాక్సోస్-డి, శుద్ధ గ్లూకోస్
పౌడర్, నిమిషాలమీద
తిరిగి శక్తి కలిగిస్తుంది.
మీ శరీరంలో శక్తిని పుట్టించే మూలధనమే గ్లూకోస్. శరీరంలో గ్లూకోస్ తగ్గినకొలది మీరు బాగా డస్సిపోతారు. అప్పుడే వెంటనే గ్లూకోస్ పుచ్చుకోండి. తీయగనుండు గ్లాక్సోస్-డి పాలలోగాని, పళ్ళరసాలలోగాని, మంచి నీళ్ళలోగాని, లేదా వట్టిగగాని తీసుకోవచ్చు. గుర్తుంచుకోండి, అందరు కోరేది గ్లాక్సోస్-డి యే.
కొన్ని పైసలకే దొరకును తక్షణ శక్తి,
GLAXOSE-D
గ్లాక్సోస్-డి
గ్లాక్సో యొక్క గ్లూకోస్ పౌడర్
GCA-GL 48 Tel

పునస్కారాలు చెయ్యడంగాని అలవాటు లేని నాన్న ఆ కోవెలకి వెళ్ళడమూ, గంటలు వాయించడమూ, ఎర్రని సింధూరం తాను పెట్టుకుని మమ్మల్నందర్నీ పెట్టుకో మనడమూ, కొబ్బరి కాయలు కొట్టించడమూ—ఇవన్నీ నాకు ఆశ్చర్యం కలిగించాయి.

పైకి వచ్చాక నాన్న అన్నాడు: 'మామయ్య ఇంట్లో ఉండడానికి అవకాశంలేక రెండేళ్ళు మిడిల్ స్కూల్లో చదువుతున్నప్పుడు అగ్రహారంలో మా పిన్నిగారింట్లో ఉండేవాణ్ణి. ప్రతిరోజూ సాయంత్రం ఇక్కడికి వచ్చేవాణ్ణి. ఒక ముసలి ఆవిడ రోజూ వచ్చేది అలాగే. ఆవిడ తనచేతిలో ఉన్న దేవుడి ప్రసాదపు చిప్పల్లో ఒకటి నాకిచ్చేది, నా మొహంమీదా మెడమీదా ఎర్రని సింధూరం కనిపించకపోతే ఆ కొబ్బరిచిప్ప దొరకదేమోనని ఆవిడ కోసం ప్రతిరోజూ ఆ బొట్టు పెట్టుకునే వాణ్ణి. ఒక్కొక్కరోజు నేను కనిపించక పోతే ఆ మర్నాడు అడిగేది ఆప్యాయంగా: 'చిప్ప రాలేదేం నాయనా? ఒంట్లో బావు లేదా?' అని... అప్పటికే అది వెళ్ళిపోయింది ఆవిడ. ఈ లోకంలోనో, ఏ లోకాల్లోనో ఎక్కడ ఉందో ఆ తల్లిని మరువలేను! ఎక్కడ ఉన్నా ఆవిడ సంతృప్తికోసం, ఆవిడకు నా కృతజ్ఞత చూపించి ఋణం తీర్చుకోవడంకోసం. ఇవ్వాళిక్కడికి ఈవాళ. ఆ కొబ్బరి చిప్పలలోని ప్రసాదాన్నా, పటిమిన్నూ, పంచదారా, అరటిపళ్ళూ నా ప్రాణం నిలబెట్టడంలో చాలా ఉపకరించాయి!'


గోదావరి గట్టున కొంతదూరం వెళ్ళి అక్కడ ఒకచోట మెట్లమీద కూర్చున్నాం అందరమూ. సుధారాణిని విరజాజిని నీటిలోకి దిగనివ్వకుండా తన దగ్గరే కూర్చోబెట్టుకుంది అమ్మ. పాపికొండల లోనో ఇంకా ఎగువనో పెద వానలు వచ్చాయి కాబోలు, గోదావరి బురదలు కొట్టుకుంటూ పారుతూంది, నిండుగా నురగలతో, మహాఘోష ధ్వనిలో. నాన్న అన్నాడు ఆ నీళ్ళ వైపు చూస్తూ: 'ఒక్కొక్కరోజు కటిక ఉపవాసంలో ఉన్న కడుపుతో వచ్చి ఇక్కడ కూర్చునే వాణ్ణి—గంటల తరబడి. వెనుకన్న అవమానాలూ ఈసడింపులూ నిరసనలూ, నిరాదరణలూ, అన్నీ చెప్పుకునేవాణ్ణి ఈ గోదావరి తల్లితో.

మౌనంగా అలల గలగలలతో ఏవో గుసగుసలతో ఓదార్చేది ఆ రోజుల్లో ఈ తల్లి అనాథుడైన నన్ను. ఆ చివరి మెట్టుమీద నీళ్ళలో కాళ్ళు పెట్టుకుని కూర్చున్నప్పుడు ఏవో ఉపశాంతి కలిగించే చల్లని మాటలు వినపడేవి.' ఆగి నిండుగా ఊపిరి తీసి వదిలి అన్నాడు ఆయన: 'ఆ గలగలలూ ఆ చల్లని మాటలూ వినపడటం లేదిప్పుడు. ఏదో కొత్తగా అనిపిస్తూంది. నాకూ ఈ గోదావరికీ ఏమి సంబంధం అనుబంధం ఉన్నట్టు అనిపించడం లేదిప్పుడు. నాతోనే కాదు, ఎవళ్ళతోనూ ఏ అనుబంధమూ ఉన్నట్టు కాదు ఈ నదికి ఈవాళ! ఎంత నిర్లక్ష్యంగా పారుతుందో!' ఆగిపోయి దూరాన ఎక్కడో ఆకాశంలో చూస్తూ అన్నాడు ఆయన: 'ఒకనాడు చింకి బట్టలతో, నూనె కూడా రాసుకునే వీల్లేని చింపిరి జుట్టుతో, నడిచి నడిచి కదుములు కట్టిన జోళ్ళులేని కాళ్ళతో, పెన్నులు అన్నవి ఎప్పుడూ ముట్టుకునే అదృష్టమే లేక ఇంకూ సిరాబుడ్లతో రాయడంవల్ల చేతినిండా పెదవులనిండా సిరా మరకలతో వచ్చి ఈ తల్లి కాళ్ళదగ్గర తలపెట్టుకుని ఏడ్చిన ఒక అనాథ బాలుడు ఈనాడు కొత్త కార్లో, ఇంత పెద్ద సంసారంతో, పెద్ద పెద్ద చదువులు చదువుతున్న పిల్లలతో, ఈ జిల్లాలో లోకుల్ని అందర్నీ ఎప్పుడైనా శాసించే అధికారంతో, ఇంత అందకత్తె, అనుకూలవతి, సుగుణవతి అయిన భార్యతో మళ్ళీ వచ్చి తన కాళ్ళ దగ్గర కూర్చుని ఉన్నాడన్నది స్పృహ ఉన్నట్టు లేదీ నదికి!' గట్టిగా నిట్టూర్చాడు నాన్న.

'ఈ గోదావరి తల్లి మర్చిపోయిందమ్మా నన్ను! ఈనాడు ఇలా ఉన్న నన్ను చూసి మనస్ఫూర్తిగా సంతోషించి పొంగిపోయే వాళ్ళు ఎవ్వర్నూ లేరు ఈ ఊళ్ళో!'

ఎప్పుడూ ఏమీ అనలేదు. ఎప్పుడూ ఎక్కువగా మాట్లాడని నాన్న ఇలా అనడం చూసి ఆశ్చర్యంగా రెప్పవేయకుండా కళ్ళప్పగించి చూస్తున్నాను. సుధారాణి కూడా ఆ కునుకు. మనస్ఫూర్తిగా తన గురించి నాన్న అన్న మాటలు ఎంతో సంతృప్తి కలిగించినా, ఆయన మనస్సులోని ఆరాటం అర్థం చేసుకున్న అమ్మ మొహంమీద సానుభూతి కదులుతూంది. కొంతసేపు మౌనంగా గడిచాక రాధాకృష్ణ అన్నాడు: 'ఎప్పుడైనా కాలాన్నిబట్టి ఎక్కువగానో తక్కువగానో అలా పొంగిపొర్లుతూనే ఉంటుంది ఈ నది. మనతో సంభాషిస్తూనే, పోట్లాడడం ఇవన్నీ మానదు ఎప్పుడూ. అప్పటి మనస్సు ఉన్నా వంటివాడని బట్టి...'

ఇంకా ఏమీ అనకముందే రాధాకృష్ణ అమ్మ మందలించినట్టుగా పెదవులు బిగించి తనవైపు చూడడంతో ఆగిపోయాడు. అమ్మ అంది దూరంగా ఏటావల వెలుగుల్లో నీటిమీద తేలుతూన్న స్టీము లాంచి ముందు మెరుస్తున్న అలలని చూస్తూ: 'ఎంత బావుందో ఆ పడవ!'



నాన్న అటు చూసి అన్నారు: 'చాలా బావుంది!'

అమ్మ అంది: 'మధ్యాహ్నం చెప్పారు మీ చిన్నతనంలో చిలకలమ్మే గడ్డపు మనిషి, ఎవడో ఇక్కడెక్కడో ఈ గోదావరి గట్టునే ఉండేవాడని? పదండి చూదాం. చిన్నప్పుడు మీరు తిన్న వాడి చేతి పంచదార చిలక తినాలనిపిస్తోంది నాకు కూడా!'

నాన్న నవ్వి అన్నారు: 'ముప్ఫయి అయిదేళ్ల క్రిందటి సంగతి! వాడు అప్పుడు పాతికేళ్లవాడు. వాడిల్లు నాకు తెలుసు. పదండి, చూద్దాం, ఉన్నాడేమో వాడు.'

అతన్ని చూశాం వెళ్లి మేము. ఆ చిలకలబ్బి ఇప్పుడు అరవై దాటిన ముసలివాడు. అప్పుడు చూసినట్లుగానే ఉందిగాని ఇల్లు కూడా ఏమీ మారలేదని అన్నారు నాన్న. చాలా ఏళ్లుగా చిలకలమ్మే వ్యాపారం మానేశాడట. ఇప్పుడు వాళ్ల ఇంటి ముందు ఒక లారీ ఉంది. దాని కింద దూరి అతని కొడుకుట, ఏదో బాగుచేస్తున్నాడు లాంతరు వెలుగులో. ఎవళ్లో షావుకారు దగ్గర డ్రైవరుగా ఉన్నాడట అతడు.

ఆ చిలకలబ్బికి కళ్లు పూర్తిగా కనపడటంలేదు ఇప్పుడు. తనని జ్ఞాపకం తెప్పించడానికి నాన్న చెప్పిన మాటలన్నీ జాగ్రత్తగా విని, జాలిగా అన్నాడు, తెల్లని గడ్డం మీసం తడుముకుంటూ: 'ఏటో బాబయ్యా! తమరి పేరూ అదీ, ఎవరో ఏటో ఏదీ గెపకం రావటం లేదు. పెద్ద వయస్సై మత కూడా సరిగ్గా నిలవదు. కాని తమరివన్నీ సెపుతుంటే మళ్లీ ఆ రోయిలా పొచ్చీను వాయిసులో బెండుకర్రకి పంచదార సిలకల పుల్లలు గుచ్చుకొని, కంచుగంట వాయిస్తూ పాట పాడుతూ ఈదులన్నీ తిరగడం మళ్లీకు ఇప్పుడే అయినట్లు అవుతున్నట్లుగా అనిపిత్తున్నాది!' అని కళ్లుమూసుకుని ఏదో తృప్తిగా చిరునవ్వు నవ్వుతూ నీరసమైన గొంతులో బాగ ధోరణిలో పాడటం మొదలుపెట్టాడు తాత.

'ఒన్నె ఒన్నెల సిలకండి!
ఒయ్యారాలా కలికండి!
జిలిబిలి పలుకుల సిలకండి!
జిగిబిగి కులుకుల కలికండి!'

గోదావరి ...

లారీ క్రింద పనిచేస్తున్న వ్యక్తి తల ఇవతలికి తీసి పైకెత్తి తండ్రిని చూస్తూ నవ్వుతూ అన్నాడు: 'ముసిలోడియాల మంచి ఉసారుగా పాడుతున్నడే!'

తాత పాట ఆగిపోయింది మధ్యలో. కళ్లు తెరిచి జాలిగా అన్నాడు: 'ఏటో బాబయ్యా! అయిపోయాయి ఆ దినాలూ పాటలూ! తమరింకా సిన్నోరు. నాలుగు కాలాలపాటు నా పంచదార సిలకలగెపితి తమ మనస్సులో అలాగే నిలవాలని దీయిత్తున్నాను — తమ రెంత పెద్ద లెక్కటర్లు అయినా వాయిసులో పెద్దోణ్ణి కనుక! సుకంగా ఉండండి బాబయ్యా, తమరూ, అమ్మగారూ, పిల్లాజెల్లా అందరూ! మన ఆంధరాకి గవినేరుగా రావాలి తమరు!'

నాన్న కళ్లల్లో నీళ్లు తిరిగాయి, అక్కడ వెలుగుతున్న లాంతరు కాంతిలో తళతళలాడుతూ. సరుద్దాని పర్సులో నుండి పదిరూపాయల నోటు ఒకటి తీసి అతని ముంగలించి నమస్కారం పెట్టి: 'వస్తాను తాతా!' అని లేచారు. తాత వణుకు గొంతులో అన్నాడు: 'డబ్బా? వొద్దు బాబయ్యా! వొద్దు. ఈ పాపిష్టి డబ్బు కోసమని దీయించలేదు తమని.'

'లేదు తాతా. చాలాసార్లు నీ దగ్గర చిలకలు అరువుగా తీసుకున్నాను తరువాత డబ్బిస్తానని. ఎవళ్లు ఎంతివ్వాలో లెక్కా పత్రం పెట్టుకోని నువ్వు నన్నెప్పుడూ నిలబెట్టి అడగలేదు. ఇద్దామని ఉన్నా నా దగ్గరా ఉండేదికాదు ఆ రోజుల్లో! ఆ బాకీ వడ్డీతో ఇంతయి ఉంటుంది. ఈవాళ తీర్చుకుంటున్నాను నీ ఋణం.' కళ్లజోడు తీసి కొనగోటితో కనుకొలకుల్లో కూడుకున్న నీటిని తుడుచుకుంటూ వడివడిగా కారువైపు నడిచారు నాన్న.

గౌతమీ లాడ్జింగ్స్ వైపు కారుని పోనిమన్నారు ముందు ఆయన. కాని మళ్లీ ఒకచోట ఆపి డ్రైవరుతో బెంగాలీలో అన్నారు: తిన్నగా ఈ ఎడమచేతి వైపు వెళ్లి మెయిన్‌రోడ్ అందుకో, రంజన్. ఉదయం చూశాం పెద్ద స్టేషన్, అక్కడికింకా ఇవతలే అరమైలు దూరంలో ఒకళ్ల ఇంటికి వెళ్లాలి.'

అమ్మ అడిగింది: 'ఎవళ్ల ఇంటికై?'

'పొద్దున్న వస్తున్నప్పుడు చెప్పానుగదూ? అలికట్టు తోటలో రాములవారి గుడి దగ్గర... అక్కడ ప్రైమరీ స్కూల్లో మూడో క్లాసు చదువుకున్నానని? ఆ రోజుల్లో నాతోపాటు చదువుకునేది గౌరి అని ఒక అమ్మాయి. పిడకల వ్యాపారం వాళ్లది. ఆ పిల్లని చూద్దాం ఒకసారి.'

అమ్మ జాలిగా నవ్వి అంది: 'ఏనాడో పెళ్లయి అత్తవారింటికి వెళ్లిపోయి ఉంటుంది. ఆ అమ్మాయి! మీకిప్పుడు కనిపిస్తుందా నలభైఏళ్ల క్రిందటి పిల్ల?'

'లేదు. తొంభైతొమ్మిదిపాళ్లు అక్కడే ఉంటుంది. అప్పటికే పెళ్లయిపోయింది గౌరికి. ఇల్లరికం అల్లుడు రాములవారి గుడిదగ్గర గౌరి వాళ్లనాన్న పెట్టిన కిళ్లీ దుకాణంలో కూర్చునేవాడు. వాడి మొగుడు నాకన్న నాలుగయిదేళ్లు పెద్ద. వాళ్లిల్లు ఒక పెద్దమేడ. ఇవాళ ఇప్పుడూ అక్కడే ఉండి ఉంటారు వాళ్లు. గౌరి, నేనూ, వాడూ కలిసి మిట్ట మధ్యాహ్నం పూట ప్రతి రోజూ తొక్కుడుబిళ్లా, గచ్చకాయలో ఆడుకునే వాళ్లం. గోటీ బిళ్లా కర్రా, గోళికాయలూ కూడా ఆడేవాళ్లం అప్పుడప్పుడూ. చాలా మంచి వాడు లచ్చన్న అని! ఎంత స్పోర్ట్స్‌మన్ స్పిరిట్ ఉండేదో వాడికి! గౌరి నేనూ కలిసి వాణ్ని ఓడించినా ఎప్పుడూ ఉడుక్కునే వాడు కాడు.'

నాన్నకు ఆ వీధీ, మేడా, జ్ఞాపకం ఉండటాన్ని బట్టి ఆ ఇల్లు సులభంగానే కనుక్కున్నాం. కాని అతని పేరు లక్ష్మణస్వామి అని మార్చుకున్నాడు. ఆ దగ్గర దగ్గరలో బ్యాంకు పనులతో కన్‌ట్రాక్టరుగా ఉంటున్నాడు ఇప్పుడు. ఒక మోటారు సైకిలు కూడా ఉంది అతనికి.

రెండంతస్తుల మేడ అది. ఎరుపూ, పసుపూ, నీలి, ఊదా, ఆకుపచ్చ రంగులతో ముందుభాగం అంతా కొట్టవచ్చినట్లుగా కనబడుతోంది, సున్నాలూ, గీతలూ, స్వస్తికలూ మొదలైన డిజైన్లతో. ముందు వరండా ముదర నారింజ రంగులతోనూ, లోపలంతా నీలి ఆకుపచ్చ రంగులతోనూ గోడలన్నీ డిస్టెంపర్ అయి ఉన్నాయి. రెండో అంతస్తుపైన

(68 వ పేజీ చూడండి)

ధర్మపథం

సత్తు జగత్తు



బులుసు వెంకటరమణయ్య

ఒక వస్తువును తీసుకుని 'అది ఎలా ఏర్పడింది?' అని ఆలోచిస్తే దానికొక కారణం కనబడక మానదు. ఇలా ఆలోచించుకుంటూ పోతూ వుంటే 'సత్తు' మిగులుతుంది. సత్పదార్థం చక్షురింద్రియానికి గోచరంకాని అతి సూక్ష్మమైనది! అది స్వయం విలసితం. దానికి మరో కారణం లేదు. సూక్ష్మాతి సూక్ష్మమైన సత్తునుంచే విశాలమైన యీ జగత్తంతా ఏర్పడింది.

అతి సూక్ష్మపదార్థంనుంచి అతి విస్తృతమైనది ఉత్పత్తి కావడం సాధ్యపడునా? అని అనుమానించ నక్కర్లేదు. అతిసూక్ష్మమైన అగ్నికణం వల్ల మహారణ్యాలను దహింపజేసే దావాగ్ని పుట్టుతూ ఉన్నది కదూ!

సత్తు మనకు దృగ్గోచరం కానంతమాత్రాన అది లేదని అనుకోకూడదు. ఏమంటే—అసత్తునుంచి—శూన్యంనుంచి ఏదీ పుట్టదు. అసత్తుకు అటువంటి శక్తి లేదు.

ఉద్దాలక మహర్షి తన కుమారుడైన శ్వేతకేతువుకు వేదాంత విద్యను బోధిస్తూ అతి సూక్ష్మమైన సత్తునుంచి విశాలమైన ప్రపంచం ఏర్పడిన విషయాన్ని తెలిపాడు. అయినా శ్వేతకేతువుకు ఈ అంశం సరిగా తలకెక్కలేదు. అత్యంత సూక్ష్మమయిన దానివల్ల అతి విస్తృతమైన వస్తువు ఎలా ఏర్పడుతుందా? అనే సందేహం బాధిస్తూనే ఉన్నది. అందువల్ల—తన సంశయాన్ని నివృత్తి చేసుకొనుటకై అతడు తండ్రిని వివరంగా చెప్పవలెనని ప్రార్థించాడు.

ఉద్దాలకుడు 'నాయనా! ఆ కనబడుతూ ఉన్న మర్రిచెట్టు దగ్గరకు వెళ్లి కిందరాలిన ఒక మర్రిపండును తీసుకొనిరా' అని అన్నాడు.

శ్వేతకేతువు మర్రిపండును తీసుకువచ్చి తండ్రికి చూపాడు.

'సరే! తెచ్చావుగదా! దాన్ని చిదిపి అందులో నీకు ఏమి కానవస్తున్నదీ చెప్పు' అని తండ్రి అడిగాడు.

శ్వేతకేతువు ఆ పండును చిదుపగా, అందులో సూక్ష్మమైన గింజలు కానవచ్చాయి. ఆ సంగతినే అతడు ఉద్దాలకునికి తెలియజేశాడు.

'ఆ సూక్ష్మమైన గింజను ఒక దానిని నలిపి, అందులో ఏమి ఉన్నదో చెప్పు' అని ఉద్దాలకుడు అన్నాడు.


కుమారుడు తండ్రి చెప్పినట్లు చేసి చూడగా, అందులో ఏమీ కనబడలేదు. అందులో ఏమీ కావరాలేదని శ్వేతకేతు వన్నాడు.

'లేకపోవడ మేమిటి? నీకు కనబడ లేదని చెప్పు. కారణం లేకుండా ఆ విత్తు ఎలా ఏర్పడుతుంది? చూడు—దృగ్గోచరం కాని అత్యంత సూక్ష్మ పదార్థం వల్లనే విశాలమై, వేలకొద్దీ జనానికి నీడనూ, లక్షలకొద్దీ వుండే పక్షులకు ఆశ్రయాన్నీ యిచ్చే యీ న్యగ్రోధ వృక్షం పుట్టి సహస్ర సంఖ్యలో ఉండే ఊడలతో వృద్ధి పొందుతూ ఉన్నదిగదా! దీన్ని మనం ప్రత్యక్షంగా చూస్తూ ఉన్నాము. అలాటప్పుడు సత్పదార్థం నుంచి జగత్తు విస్తృతం కావడంలో ఆశ్చర్యం ఉన్నదా?' అని తెలిపాడు.

ఈ ప్రత్యక్ష ప్రమాణంవల్ల శ్వేతకేతువునకు వుండే సందేహం పటాపంచ లయింది.

అతని మనస్సుకు ఎంతో తృప్తి కలిగింది. ●

సుబ్బయ్యైన నమ్మకో! యీందఫా అయిదు రూపాయలు యిమ్మంటే నిన్ను జైలుకు తీసికెళ్లనోయి...





లలిత

సీరియల్

జయలక్ష్మి

జ రి గి న క థ

సుధాకర్‌కి మగపిల్లాడు బాబ్జీ, ఆడపిల్ల మున్నీ వున్నారు. భార్య పోయింది. ఆ స్థానంలో లలిత వచ్చింది. రెండోపెళ్లివాడు అనగానే ఆమె ఆదిలో అనేక రకాలుగా వూహించుకుంది. కాని, పెళ్లయ్యాక ఆ అపోహ అంతా తొలగిపోయింది. సుధాకర్ ఆమెని పువ్వుల్లో పెట్టుకుని పూజిస్తున్నాడు. జీవితం మధురంగా నడిచిపోతోంది. సుధాకర్ చెల్లెలు అరుణ చూడ్డానికని వాళ్లింటికి వచ్చింది. ఎంతయినా ఆడబిడ్డ కదా, ఆమె పేరు నిలబెట్టుకునే వెళ్లింది. పిల్లలిద్దరికీ తల్లి స్థానాన్ని పూర్తిగా నింపింది లలిత. సుధాకర్‌కి కావలసింది అదే. సుధాకర్ సంపాదన చాలకపోవడాన్ని గ్రహించి తనుకూడా ఉద్యోగంలో చేరింది లలిత. సుధాకర్ అతని అక్కని వెనకేసుకు వచ్చి లలితని అంటుండే వాడు. లలిత ఎదిరించక తప్పలేదు.

4

ఆరోజు ఫస్ట్ తారీకు!

పెళ్లికాక పూర్వం తొలిసారిగా జీతం అందుకున్నప్పుడు తనెంత గర్వంగా తృప్తిగా ఫీలయ్యింది! జీవితంలో మొదటిసారి కష్టార్జితాన్ని కళ్ల జూసినపుడు మనస్సు ఎంత ఆనందంతో ఉద్వేగంతో పొంగిపోతుంది!

అమ్మకోసం చీర కొన్నది. చెల్లెళ్లిద్దరికి జాకెటు గుడ్డలు తీసుకుంది. చిన్న తమ్ముడికి బట్టలు, పెద్ద తమ్ముడికి పెన్ను,నాన్నగారికోసం పళ్లూ,చెల్లాయిలకీ తమ్ముళ్లకీ యిష్టమైన స్వీట్సు పూలూ తీసుకుని ఎంత ఆనందంగా గర్వంగా యింట్లో అడుగుపెట్టింది!

తనింకా రాలేదేమా అని ఎదురు చూస్తున్న అమ్మా పిల్లలూ అందరు· తనని చుట్టేసి వింతగా చూస్తూ సంతోషంతో పొట్లాలన్నీ విప్పి చూస్తూంటే తన మనస్సు ఏదో ఘనకార్యం చేసినట్టు ఎంతగా పొంగిపొయ్యింది!

'జీతం అంతా ఖర్చుబెట్టావా అమ్మా' అని నాన్నగారు నవ్వుతూ ఆప్యాయంగా అడుగుతూవుంటే 'పిచ్చిపిల్ల, బయటికి వెళ్లేదానివి. నువ్వు కొనుక్కోక నాకెందుకమ్మా' అంటూ ప్రేమగా మందలిస్తూ కూతురి అభిమానానికి లోలోపల మురిసిపోతున్న అమ్మ· 'జాకేటా గుడ్డేనా?' అని మూతి ముడిచిన చెల్లాయిలు, 'నా పెన్ను ఎంత బావుందో' అంటూ అప్పుడే ప్రక్కింటి స్నేహితుడికి చూపించటానికి పరిగెత్తిన తమ్ముడు 'అక్కా· ఎప్పుడు తొడుక్కోనూ' అని ఆశగా అడుగుతున్న చిన్నతమ్ముడు— అందరూ కళ్లల్లో కదిలారు.

రెండోనెల జీతంతో తనకొక చీర, పెద్ద చెల్లాయికి ఎప్పటినుండో కావాలని కలవరిస్తున్న జార్జెటు చీర, చిన్న చెల్లెలుకి లంగా తీసుకుంది· మూడవనెల పళ్లు కొనుక్కుని వెళ్లింది·

ఆ తర్వాత యాంత్రికంగా జీతం అందుకోవటం, యింట్లో యివ్వటమేకాని మరే ప్రత్యేకతా వుండేది కాదు·

కొన్ని సందర్భాలని ప్రత్యేకంగా కలకాలం గుర్తు వుండేలా అనుభూతులని నింపుకోవాలని లలిత కోరిక. పిల్లలిద్దరికీ మంచి రెడీమేడ్ బట్టలు కొనాలని భర్తకి ఏదైనా బహుమతి యివ్వాలని ఉద్యోగంలో చేరిన రోజే అనుకుంది·

సాయంకాలం జీతం తీసుకుని తారతో పాటు సుల్తాన్ బజార్‌కి వెళ్లింది. తార అక్కకూతురు పుట్టినరోజని పాతిక రూపాయలలో మంచి గౌను కొన్నది. వాటి ధరలు చూశాక అంత డబ్బుపెట్టి కొనటం అనవసరమనిపించింది లలితకి. ఒకవేళ తను సరదాపడి కొన్నా ఆడపడుచు ఏదో ఒకటి విమర్శించకుండా వుండదు· సుధాకర్‌కూడా విసుక్కోవచ్చు, అంత డబ్బు ఖర్చుపెట్టినందుకు· యింకోసారి బట్టకొని యిద్దరికీ కుట్టిస్తే సరిపోతుందిలెమ్మని ఆరు రూపాయలుపెట్టి స్వీట్సు పళ్లుకొన్నది·

'యివాళ యింత ఆలస్యమయ్యింది ఎందుకని? ఓహో. ఫస్టు కాబోలు· జీతాలిచ్చారా? నీకెంత వస్తుందేమిటి?' అంది జానకి దీర్ఘాలు తీస్తూ·

సమాధానంగా నవ్వి పాకెటు విప్పి పిల్లలందరినీ పిలిచి స్వీట్సు సమానంగా పంచి వదినగారికి ప్లేటులోపెట్టి సుధాకర్‌కోసం వేరే తీసి వుంచింది·

'ఏమిటో నూనె వాసనవస్తోంది లలితా' చప్పరిస్తూ మూతి తుడుచుకుంది జానకి·

'అమ్మా నాకు యింకా కావాలే' అంటూ ఎగబడ్డాడు జానకి కొడుకు సూరి·

'ఈ పాడు పిల్లలకి ఈ కాస్త ఏ మూలకి వస్తుంది' విసుక్కుంది·

'నాకూ కావాలి' అంటూ గోల మొదలెట్టింది కాంతం.

పెడితే తప్ప నాకది కావాలని నోరు తెరిచి అడగని మున్నికూడా వాళ్లిద్దర్ని చూపి తనకీ కావాలంటూ చెయ్యి చాపింది·

నెమ్మదిగా తింటున్న బాబ్జి చేతిలోవి సూరీ లాక్కున్నాడు. బాబ్జి ఆరున్నొక రాగాలూ ఆలపిస్తూ కాళ్ళూ చేతులు కొట్టుకుంటూ నేలమీద పడుకుని ఏడవటం మొదలు పెట్టాడు.

తను తినకుండా వాళ్ళకవి పెట్టి లోపల కెళ్ళిపోయింది లలిత.

కాఫీ మాత్రం పెట్టుకుని తాగి పిల్లలకిచ్చి మరదల కోసం వుంచి వంట ఏం చేయాలో తోచక స్టౌ ఆర్పేసి కూర్చున్న జానకి విశ్రాంతిగా లలిత తెచ్చిన వారపత్రికతో విసురుకుంటూ ముందువున్న చిన్న వరండాలో కూర్చుంది.

కూర తిరగమాత వేస్తున్న లలిత మున్నీ గొంతు విని గబగబా మూకుడు దింపి బయటకి వచ్చింది.

'రాచ్ఛసివి. బోడివి నువ్వే. నీ బొంద నీకేం తెలుసు. కోతివి కొండముచ్చువి...' గుర్తు తెచ్చుకుంటూ నోటికి వచ్చినట్టు వాగుతోంది మున్నీ. సూరి వయసుకి మించిన తిట్లనీ బూతులనీ వల్లెవేస్తున్నాడు. మున్నీ కూడా తిరిగి అవే అంటోంది.

లలితకి పట్టరానంత కోపం వచ్చింది. చెడు సహవాసాలతో పిల్లలెలా చెడిపోతారో అర్థమయ్యింది. 'ఛా. ఏం మాటలవి మున్నీ. అలాంటి మాటలు అనవచ్చా. సూరీ తప్పమ్మా. అలా తిట్టకూడదు' కోప్పడబోయింది.

అంతవరకూ ఏమీ పట్టనట్టు కూర్చున్న జానకి ఆప్యాయంగా మేనకోడలిని దగ్గరికి తీసుకుంది 'పోనీలే లలితా. చిన్నపిల్లలు వాళ్ళకేం తెలుసు ?'

మేనత్త ఆసరా చూసుకుని 'నువ్వు పో' అంటూ వెక్కిరించింది మున్నీ, బాబ్జి కూడా వెక్కిరిస్తూ అలాగే అనుకరిస్తూ వుంటే లలిత ప్రాణాలు పైపైనే పోయాయి. అదో పెద్ద హాస్యంలా హాయిగా నవ్వుకుంటున్న ఆడపడుచుని 'పిచ్చిది అత్త' అంటున్న కాంతాన్ని అసహ్యంగా చూసి వంటగదిలోకి వెళ్ళిపోయింది.

వంటపని పూర్తయ్యాక ముఖం కడుక్కుని తుడుచుకుంటూ ముందు గదిలోకి రాబోతున్న లలిత, అక్కా తమ్ముళ్ళు నెమ్మదిగా మాట్లాడుకోవటం అంతలో



జానకి తన గురించే ఏమిటో అనటం విని అప్రయత్నంగా నిలబడిపోయింది.

'నేను వచ్చినప్పటినుండీ చూస్తూనే వున్నాను కదరా. ఏదో మొక్కుబడిలా లేదీ ఒక ఉద్యోగంలా పిల్లలపని చేస్తోందే కానీ కాస్త ప్రేమగా దగ్గరికి తీసుకోగా చూడలేదు. ఎంతయినా సవతితల్లి కన్నతల్లి అవుతుందటరా మన పిచ్చి కానీ...'

సుధాకర్ ఏమంటాడో అని ఊపిరి బిగపెట్టుకుని నిలబడింది.

'ఏమో మరి పిల్లలని బాగానే చూస్తున్నట్టు వుంటుంది...'

లలిత దిమ్మెరపోయింది. నీరసంగా వంటగదిలో కెళ్ళి పీటమీద చదికిలపడింది.

మరో అయిదు నిమిషాలకే మున్నీ పెద్దగా ఏడుస్తూ బావ కొట్టాడని ఫిర్యాదు చేస్తూ ప్రక్కమీదనుండి లేచింది. జానకి అనునయించి దగ్గరికి తీసుకోబోతే విదిలించుకుని ఏడుస్తూ వంట గదిలోకి వచ్చింది.

'బావ కొట్టాడమ్మా. గట్టిగా కొట్టాడమ్మా' బావురుమని ఏడుస్తూ లలిత ఒడిలో దూరింది.

లలిత కదలలేదు. కూతుర్ని అనునయించలేదు. నిర్లిప్తంగా చూసి ఊరుకుంది. 'అమ్మా మ్మ బావ చూలమ్మా...' అంటూ గడ్డం పట్టుకుని ఏడుస్తూ ఏదో చెప్పబోతున్న మున్నీ ఏడవటం మరిచిపోయి వింతగా చూసింది.

'మున్నీ ఏలుస్తున్నానా అమ్మా. నిన్నెవలు కొత్తాలు ?' తన చిన్నారి చేత్తో లలిత కన్నీరు తుడుస్తూ ఏడుపు గొంతుతో జాలిగా ఆరాటంగా అడిగింది మున్నీ.

లలిత పిచ్చిగా మున్నీ ముఖంలోకి చూసింది. 'పిల్లని సవతి పిల్లల్లా చూస్తోందా తను ? అందరి మెప్పుకోసం బాగా చూస్తున్నట్టు నటిస్తోందా? మున్నీ తన కన్నబిడ్డ అయితే యిందాక బాబి ఆగుతున్నాడని పెద్దా చిన్నా లేకుండా ఎక్కిరిస్తున్నందుకు నాలుగు అంటించేది కాదా ! కన్నబిడ్డలకంటే మిన్నగా చూసుకుంటూ కూడా తల్లిలా అధికారం చెలాయించకుండా పొరపాటునైనా ఒక్కదెబ్బ వేయకుండా గట్టిగా కోప్పడకుండా పెంచుతున్నందుకు ప్రతిఫలమా యిది?

పిల్లల్ని యిక్కడ విడిచిపెట్టి లలిత

లలిత

పెళ్ళైన కొత్తలో మున్నీ ఎంత పెంకితనం చేసినా మొండిగా చెప్పిన మాట వినకుండా విసిగించినా, బాబీ కోపంతో తనని చెంప దెబ్బ కొట్టినా వీళ్ళని ఎలా పెంచాలా, మంచిమార్గంలో ఎట్లా పెట్టగలదా అని దిగులుపడిందే కానీ విసుక్కోలేదు.

కన్నతల్లికంటే మిన్నగా చూసుకుంటున్నావంటూ ఆకాశానికి ఎత్తే సుధాకరేనా ఆ మాట అన్నది ? ఎంతో ఆప్యాయతని కనబరుస్తూ తనలో ఎంతో నమ్మకాన్ని నిలుపుకున్నట్టు మాట్లాడే భర్త మనస్సులో వున్న ఆలోచనలు అభిప్రాయాలు యివా ?

'లలితా. ఆకలి వేస్తోంది. వంట అయితే వడ్డించరాదూ?' సుధాకర్ కేక.

లలిత విననట్టు కూర్చుంది. మున్నీ కళ్ళు నలుపుకుంటూ లేచి వెళ్ళిపోయింది. చాలాసేపటి వరకూ ఆలోచిస్తూ అలాగే కూర్చుండిపోయింది.

ప్రతి రోజూలా భోజనానికి పిలవకుండా తమ్ముడు రెండుసార్లు పిలిస్తే మొక్కుబడిగా వడ్డనచేసి బయటకి వెళ్ళి కూర్చున్న మరదలిని పరిశీలనగా చూసింది జానకి. బహుశా యిందాకటి తమ సంభాషణ విన్నదేమో అన్న అనుమానం వచ్చింది.

'యింకా ఎందుకు లేరా సుధా. పోతాను. రేపు మమ్మల్ని బండి ఎక్కించు. ఎంతయినా తోడబుట్టిన వాడివి కదా అన్న ఆపేక్ష మాకుంటుంది కానీ, పరాయి వాళ్ళకి ఎందుకు వుంటుంది? చిన్న వయసులోనే పెళ్ళాం పోయింది. అప్పట్లో యిక్కడికి రాలేక పోయాను. మొన్న పెళ్ళికి వచ్చినా ఆ హడావుడిలో నీతో మాట్లాడినట్టే లేదని, పిల్లలెలా వున్నారో...కొత్త కాపురం కదా అని చూడాలని ముచ్చటపడి వచ్చాను. మళ్ళీ ఒకయింటివాడివి అయ్యావు. నువ్వు సంతోషంగా వుంటె చాలు.

'నీ పెళ్ళాం నాకు మర్యాదలు చేస్తు లేదని చెప్పటం నాకిష్టం లేదు. చదువుకున్నది ఉద్యోగస్థురాలు పల్లెటూరి వదినలకి మర్యాదలు ఎలా చేస్తుందిలే? నేను కాబట్టి సరిపెట్టుకుంటానులే. బంధువులు ఎవరయినా వచ్చినప్పుడు యింత అన్నం వాళ్ళ ముఖాన పడేసి వెళ్ళిపోతే నాకు తెలియక అడుగుతాను—నీ యింటికి తిండికి కరువు వాచి వస్తారా? రెండోరోజు అయినవాళ్ళెవరూ మళ్ళీ గడప తొక్క కూడదనుకుంటే యిది మంచి ఉపాయమే.

'చచ్చి ఎక్కడ వుందో కానీ పార్వతే నయం. మనస్సులో ఏమీ దాచుకునేది కాదు. కోపం వచ్చినా కుండ బద్దలుకొట్టినట్టు ముఖానే అడిగేసేది, మనసులో కుళ్ళువుంచుకోకుండా. పుట్టింటి సంగతులన్నీ అరమరికలు లేకుండా అన్నీ మనస్సు విప్పి చెప్పేది. మా ఖబుర్లు అడిగి తెలుసుకునేది. ఈ విడ ఎంతసేపూ తన పనేమో తనేమో తప్ప ఆడపడుచు కదా రాకరాక వచ్చింది మంచి చెడూ వుంటాయి, కాస్త కులాసాగా మాట్లాడదామని వుండదమ్మే. పగలంతా ఎవరిదారిన వాళ్ళుపోతే ఇంటికి లేనట్టు. నేను యింటికి కాపలా కాస్తూ కూర్చోనా? పోనీ నాకోసం సెలవుపెట్టనవసరం లేదు. ఇంట్లో వున్నప్పుడయినా మాట్లాడవచ్చుకదా. ఏమన్నా అంటె ఆడబిడ్డ గయ్యాళిది సాధించింది అంటుందని అంతా కడుపులో పెట్టుకుని వూరుకుంటున్నాను. రెండురోజులుండి ఏమిటి దాన్ని, నా కెందుకు?

'ఒక రక్తం పంచుకున్న వాళ్ళం అందులో అన్ననేనా [illegible] నువ్వు ఒక్కడివే. రేపు నాన్న వస్తే హరి అంటే పుట్టిల్లని [illegible] నీ యింటికి ఎక్కడ వచ్చిపడతానో అని నీ పెళ్ళాం భయమేమో. ఎందుకులే నాయనా నా యింటికి నేను వెళ్ళిపోతాను. ఊరు చూడాలనే సంబరం నాకేమీ లేదు చూసిందిగా [illegible]'

మరదలు వినాలనే ఉద్దేశంలో గొంతు పెద్దది చేసి ప్రక్కింటి వాళ్ళకికూడా వినపడేలా అన్నది.

లలిత క్రింద పెదవి నొక్కిపెట్టి వింటూ వుండిపోయింది. [illegible] జానకి [illegible] మనసు [illegible] ఆవేశాన్ని [illegible] పడుకుంది.


ఆడపడుచుమీద కోపం, [illegible] భర్తలసమర్థతకి [illegible] అభిమానం [illegible] పరిచాయి. ఆ క్షణంలో [illegible] అభిమానం [illegible] ములికన, [illegible]



దగ్గు, జలుబులు నీర్సమును కలిగిస్తాయి — యితర వ్యాధులకు దారితీస్తాయి

బలము మరియు ఆరోగ్యమునకు వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగండి

దగ్గు, జలుబులతో రోగ నిరోధక శక్తిని గోల్పోతారు. మీరు నీర్సముగా వుంటారు. అటువంటప్పుడు మీకు యితర వ్యాధులు సోకే అవకాశ ముంటుంది. గనుక వాటర్‌బరీస్ కాంపౌండ్ క్రమంగా త్రాగండి. దీనిలోగల ఓషధులు ఆకలిని వృద్ధి పరుస్తాయి. కోల్పోయిన శక్తిని తిరిగి చేకూరుస్తాయి, యితర వ్యాధులు కలగకుండా రోగ నిరోధక శక్తిని యిస్తాయి. దీనిలో చేర్చబడిన 'క్రియోసోట్' మరియు 'గయాకోల్' దగ్గు, జలుబులనుండి ఉపశమనము కలిగిస్తాయి.



వాటర్‌బరీస్ కాంపౌండ్— అత్యంత నమ్మకమైన టానిక్

వార్నర్-హిందుస్థాన్ లిమిటెడ్

WH 7785 TEL

'తెలివి తక్కువగా ఎవరో ఏదో వాగితే నేనెందుకు బాధపడాలి?' అని నిర్లక్ష్యంగా ఎవరినీ లెక్క చేయవలసిన అవసరం తనకి లేదన్న అహం పెంచుకుని నిర్లిప్తంగా వుండిపోవాలనీ, బాధపడకూడదనీ ఎంతగా ప్రయత్నించినా గొంతులో ఉండలా చుట్టుకుని దుఃఖం పైకి రాక లోలోపల మింగలేక కణతలు నొక్కుకుంటూ మండుతున్న కళ్లు గట్టిగా మూసుకుంది.

బాబ్జి నిద్రలో కెవ్వుమన్నాడు. లలిత ఉలిక్కిపడింది. గుక్కపెట్టి ఏడుస్తూ లేచి కూర్చున్నాడు. లలిత బిగపెట్టుకుని ఊరుకుంది. బాబ్జి ఏడుపు అంతకంతకీ ఎక్కువవుతోంది. లలిత ఎంత నిర్లిప్తంగా వుండాలనుకున్నా వుండలేకపోతోంది.

'అర్ధగంటనుండీ ఆ పసివాడు గుక్కపెట్టి ఏడుస్తున్నా పట్టించుకున్నవాళ్లు లేరు. ఆ వేధకి గొంతు ఎండిపోతుందేమో. నీకు ఎట్లా తప్పిందిరా సుధా? వెళ్లి చూడు'

లేవబోతున్న లలిత ఆగిపోయింది. సుధాకరు వచ్చి విసనగా భార్య వైపుచూసి బాబ్జిని ఎత్తుకున్నాడు.

నిద్రలో వెక్కిళ్లు పెడుతూనే భుజం మీద నిద్రపోయిన బాబ్జిని పడుకోబెట్టి బయట గది తలుపులు గడియవేసి గదిలోకి వచ్చాడు.

లలితని రెండు మూడుసార్లు పలకరించి సమాధానం రాకపోవటంతో నిద్రపోతోందనుకుని ఊరుకున్నాడు. మూసిన కనురెప్పలు తడుముకోకుండా ఊపిరి బిగపెట్టి అలాగే పడుకుంది లలిత.

తెల్లవారింది. రాత్రంతా ఆలోచనలతో కలత నిద్రతో కలత బారిన మనస్సుతో తప్పనిసరిగా లేచి యాంత్రికంగా పనులు చేసుకుని నీరసంగా ఆఫీసుకి బయలుదేరింది.

అలా వున్నావేం అంటూ జానకి పలకరించినా లలిత సరిగ్గా సమాధానమివ్వలేదు. సుధాకర్ రెండుసార్లు అడిగి జవాబివ్వక పోవటంతో కోపం వచ్చి ఊరుకున్నాడు.

ఒళ్లంతా నొప్పులతో నీరసంగా వుండి హాయిగా పడుకుంటే బావుండును అనిపించినా ఉద్యోగంలో చేరింది కొత్త, వున్న సెలవ యిప్పుడే పెట్టేస్తే యింకా ముందు యిబ్బంది పడవలసి వస్తుందని అయిష్టంగనే ఆఫీసుకు వచ్చినా సెక్షన్‌లో పని ఒత్తిడిలో కాలగమనాన్నే మరిచి పోయింది.

వ్యక్తిగతమైన బాధలని సమస్యలని మరిచిపోవటానికి, అనవసరమైన ఆలోచనలతో మనస్సుని పాడుచేసుకోకుండా వుండటానికి ప్రతివ్యక్తికి ఏదో ఒక పని వుండాలి—అనుకుంది చేతిగడియారం చూసుకుంటూ.

ప్రక్క సెక్షన్‌లో బాగా స్పీడ్‌గా టైప్ చేస్తున్న శబ్దం వినపడింది. లంచ్ టైమయ్యేసరికి తప్పనిసరిగా చేయవలసిన అర్జెంట్ ఫైల్ అంతేనే తొందర చేస్తుంది. ఒంటిగంట అయ్యేసరికి అదేలాగో పూర్తి చేసేస్తూ ఆలని ? గబగబా తాది అవతల పారేసి వస్తుంది. సరిగ్గా పదిన్నరకి సీట్లో వుంటుంది. ఒంటిగంట కాగానే లంచ్‌కి లేస్తుంది. రెండు గంటలకి సెక్షన్‌లో వుంటుంది నాలుగు గంటలకి లేచి పది నిముషాలు లేడీస్ రూంలో కూర్చుంటుంది. అయిదు అయ్యాక ఆఫీసర్ వచ్చి అడిగినా టైప్ చెయ్యను పొమ్మంటుంది. తన పనిలో ఒకరు వేలెత్తి చూపించే అవసరం లేకుండా చాలా నిజాయితీగా పని చేస్తుంది పని లేకపోతే తీరికగా స్వెటర్లూ నవలలూ తిరగవేస్తూ కూర్చుంటుంది. ముక్కుకి సూటిగా పోయే ఆ అమ్మాయి తత్వం ఆ సెక్షన్ సూపరింటెండెంట్‌కి సరిపడదు. ఎక్కడో వంకలు పెడుతూ ఏదో ఒకటి సణుగుతూనే వుంటాడు. ఏమాత్రమూ లెక్కచేయదు. 'అయిదుగంటలు అయ్యాక అర్జెంట్ ఫైల్స్ వస్తే కూడా మీరలా వెళితే ఎలా? ఆఫీసర్‌కి రిపోర్ట్ చేయవలసి వస్తుంది' అన్నాడు ఒకసారి.


'నాకేం అభ్యంతరంలేదు. మీరు రిపోర్ట్ చేసుకోవచ్చు' అంటూ ఫైల్స్ సర్ది బీరువాలో పడేసి 'బస్సులన్నీపోయి యింటికి వెళ్లటానికి నేను నానా యిబ్బందీ పడాల్సొస్తే మీరు వచ్చి నన్ను యింట్లో దిగబెడతారా? ఆఫీసు మొత్తంలో ఆడ పురుగు లేకుండా వెళ్లిపోతే నేను ఒక్కదాన్నీ కూర్చోవాలా? నాకేమైనా అయితే మీరు బాధ్యులా? ఆఫీస్ టైమింగ్స్ అయిదుగంటలవరకే!' అంది ఎదురు బెదురు లేకుండా ఒకసారి.

'ఎంత జయమున్న వాళ్లు అసలు ఉద్యోగాలే చేయకూడదు' అన్నాడు సూపరింటెండెంట్ కోపంగా.

'అలాగే. ఆడవాళ్లకి ఉద్యోగాలు యివ్వకూడదని కొత్త రూల్ ప్రవేశపెట్టండి' అని వ్యంగ్యంగా నవ్వేసి వెళ్లిపోయింది.

పళ్లు పటపటా కొరుకుతూ ఉద్యోగాలుచేసే ఆడవాళ్లని విమర్శిస్తూ తిన్నగా ఆఫీసర్‌దగ్గర కెళ్లాడు. సెక్షన్‌లో వాళ్లంతా తలా ఒకరకంగా విమర్శించారు.

మర్నాడు తనకిచ్చిన మెమో చూసుకుని



విస్సక్తంగా సెక్షన్‌లో నుండీ వెళ్ళిపోయింది. ఒకరిద్దరి సలహా తీసుకుని పై ఆఫీసర్ దగ్గర కెళ్ళి జరిగినదంతా వివరంగా చెప్పింది. ఆయనకి స్త్రీలంటే చాలా గౌరవం. చాలమంది ఆఫీసర్లకి, స్టాఫ్‌కీ ఉద్యోగినులంటే లగౌరవమనీ కొందరు అవకాశం దొరికితే ఏడిపించాలని చూస్తారనీ ఆయనకి తెలుసు. కొందరు లేడీస్ పనిచేయకుండా తప్పించుకుని తిరుగుతూ వుంటారనీ తెలుసు. 'చీకటి పడేవరకూ వుండనవసరంలేదు కానీ అయిదు గంట లయ్యాక మరీ అర్జెంటు అయితే ఎప్పుడయినా పదినిముషాలు వుండవలసివస్తే వుండాలన్నా' అని చెప్పి పంపేసి సూపరింటెండెంట్‌ని పిలిచి 'ఆడపిల్లలని యిబ్బంది పెట్టకపోతే మగవాళ్ళెవరికయినా ఆ పని యివ్వకూడదా ఒక ఆఫీసులో పనిచేసే వాళ్ళు ఆ మాత్రం సర్దుకుపోలేరా' అని మందలించాడు.

అప్పటినుండీ ఆ సూపరింటెండెంటు గారికి తార అంటే మరీ కోపం. యిద్దరూ కారాలు మిరియాలు లోలోపల నూరుతూనే పైకి మామూలుగానే వుంటారు. మధ్యలో మిగిలిన స్టాఫ్ కొందరికి అది వినోదం మరికొందరికి యిబ్బందిని కలిగిస్తూ వుంటుంది.

మిషన్ అదిరిపోయేలా బాదేస్తోంది తార. లలితకి నవ్వు వచ్చింది. మళ్ళీ చిన్న ప్రళయం వచ్చేలా వుంది అనుకుంటూ టైమ్ చూసుకుంది. ఒంటిగంట అయ్యి అయిదు నిముషాలయ్యింది.

తారకు ఉద్యోగం చెయ్యవలసిన అవసరం లేదు. పి.యు.సి. రెండుసార్లు ఫెయిల్ అవటంతో చదువు ఆపేసి సరదాగ కాలక్షేపానికి టైప్ నేర్చుకుంది యింట్లో ఏమీ తోచక ఉద్యోగంలో చేరింది, పెళ్ళి అయ్యేదాకా కాలక్షేపం లెమ్మని యింట్లోవాళ్ళు అంగీకరించారు ఎప్పుడూ సరదాగా మాట్లాడుతూ నవ్వుతూ నవ్విస్తూ పసిపిల్లలా కేరింతలు కొడుతూ వుంటుంది. అందరితో కలిసిపోతుంది. వాళ్ళ సూపరింటెండెంట్ తప్ప అందరూ ఆప్తులే తారకి.

టైప్ చేయటం అయిపోయిందేమో విసురుగా కుర్చీ వెనక్కి తోసివేసి లేచిన శబ్దం వినపడింది. లలిత టిఫిన్ తీసుకుని

[illegible] చూసు కుంది.

ఒంటిగంటా పది నిముషాలు!

తార కోపంగా చూసింది 'పింక్లా అర్జెంట్‌పని తగలడిందా? ఉదయం నుండీ పనిలేక తోచక చస్తున్నాను. దిక్కుమాలిన పని సరిగ్గా ఒంటి గంటకీ అయిదింటికీ వచ్చి పడుతుంది' విసుక్కుంటూ అంది.

'మీ కంత కోపం అయితే ఎలా గండీ? గవర్నమెంట్ ఉద్యోగమా—మన యింట్లో పనా యిది?' వినయంగా మందలించ బోయాడు ఒక యు. డి. సి.

తార చిరుకుగా చూసింది. 'నేను మాట్లాడుతున్నది లలితతో మీ అమూల్యాభిప్రాయాలకి కృతజ్ఞత' అంది వ్యంగ్యంగా.

అతని ముఖం నల్లబడి పోయింది. లలిత వారించబోయి సంకోచంలో మౌనం వహించింది. మనసులో వున్న మాటని ముఖానే అనేస్తుంది. తారకి ఎంత ధైర్యం? కానీ అలా సూటిగా మాట్లాడేసే తత్వం ఒకోసారి ఎంత హానికరమవుతుందో తార ఎందుకు తెలుసుకోదు? తార ముందు అందరూ బాగానే మాట్లాడతారు. కానీ వెనకే ఎన్నెన్నో విమర్శలూ వ్యాఖ్యానాలు.

అప్రయత్నంగా జానకి గుర్తుకి వచ్చింది.

తనూ తారలా ధైర్యంగా మాట్లాడ గలిగితే?

బరువుగా నిట్టూర్చింది. 'పోయిన జన్మలో మా సూపరింటెండెంట్ వాళ్ళ అత్తయ్య వుంటాడు, వెధవగోల. ఉద్యోగం మానిసేద్దామనిపిస్తుంది. యింట్లో తోచక కానీ ఈ చాకిరీ చేస్తూ అద్దవత్తున వాడిక్కాట పడవలసిన ఖర్మ ఏమిటి?' తార విసుక్కుంటోంది.

ఉద్యోగినుల సాధక బాధకాలు వాళ్ల పిరికితనం, భయం, మగవాళ్ల విమర్శలూ, ఆరోపణల గురించి రెండు గంటలదాకా వాదిస్తూ లేడీస్ రూంలో ఓ టాపిక్ తెచ్చింది తార.

యింటా బయటా పని చేసి అలిసి పోతున్న ఉద్యోగినుల విస్మృతయుత సమస్యల గురించి సంభాషణ సాగిపోతోంది.

ఆ రోజు రెండు గంటలు అద్యోపరంగా వాదోపవాదాలతో గడిచిపోయింది. ఎప్పుడూ ముక్తసరిగా నిదానంగా వుండే లలిత ఆవేశంతో మాట్లాడుతూ వుంటే తారకూడా విస్మయంగా చూసింది.

కొందరు ఉద్యోగం చేస్తున్నామన్న అహంభావంతో భర్తలని గౌరవించరనీ సహజంగానే చాలమంది భర్తమాటకి ఎదురు తిరుగుతూ అదేమంటే వ్యక్తిత్వం, ఆత్మాభిమానం అంటూ మాట్లాడుతారని, ఎంతటి ఉద్యోగం చేస్తున్న ఆడది మగవాడి ముందు తలవంచాలే కానీ ఎదురు తిరగ కూడదనీ ఒకావిడ అన్నది.

దాంతో వాద ప్రతివాదనల జోరు మరింత పెరిగిపోయింది. భర్త సంపాదన మీద ఆధారపడివుండే ఆడది తప్పనిసరిగా అతని మాట వినవలసి వస్తుందని ఆత్మన్ని కాదంటే మరో బ్రతుకు తెరువు లేదు కనుక ఆ పెట్టయినట్లు ప్రమేయం లేకుండా కట్టుకున్నవాడే సర్వం అని నమ్మినా నమ్మకపోయినా విధిలేక అలా ప్రవర్తిస్తుందని అన్నది మరొక అమ్మాయి.

అందరూ అలాగే వుంటారనటానికి వీలులేదు. అది ఆ స్త్రీ మనస్తత్వం మీద ఆధారపడి వుంటుంది కానీ చదువుమీదా ఉద్యోగంమీదా కాదని మరొకరి వ్యాఖ్యానం.

మగవాడితో సమానంగా ఉద్యోగం చేస్తూ అతని కంటె ఎక్కువగా శ్రమ పడుతూ సంసార భారాన్ని సగం మోస్తూ వున్నప్పుడు తనకీ ఆత్మాభిమానం వుంటుందని తనవైన అభిప్రాయాలూ వ్యక్తిత్వం వుంటాయని భర్తకి గుర్తుచేసి వాటి గురించి వాదించటంలో తప్పేమిటని మరో కుమారి ప్రశ్న.

పురుషుడిననే అహం భర్తకి తోటి ఉద్యోగస్థులకీ వుంటుంది. స్త్రీ అంటే అదొక రకం తక్కువ అభిప్రాయం, చులకన వాళ్ళల్లో పోవాలి. అప్పుడు కానీ మనకి నిజంగా సమాన హక్కులు రావు. బాహ్యంగా ఎన్ని మార్పులు వచ్చినా మనుష్యులలో ఏ మార్పు రావటం లేదు. అందుకే మొగుడికి పెళ్ళాం లంకె అలుసు—అని తీర్మానించింది మరో యిల్లాలు.


దీనికంతా కారణం ఎన్ని కబుర్లు చెప్పినా మగవాడి నీడ లేనిదే బ్రతకలేమన్న భయంతో ఎప్పటికప్పుడు ఆడవాళ్ళు సర్దుకుపోతూ అణిగి మణిగి పడివుండటమే అని విమర్శించింది మరో నూతన వధువు.

ఎవరో ఒకరు సర్దుకోవాలి కానీ యిద్దరూ పోట్లాడుకుని సంసారాన్ని బజార్న కెక్కించుకుంటే ఫలితం ఏమిటి? ఎవరికి నష్టం అని నిలదీసింది అనుభవం గల మరో పడతి.

సెక్షన్‌కి వెళ్ళేదేమయినా వుందా లేదా అంటూ సంభాషణ మార్చటానికి ప్రయత్నించింది మరో అమ్మాయి.

సాయంకాలం అయిదు కావటం చూసి విసుక్కుంది లలిత. రోజూలా బస్సులు దొరుకుతాయో లేదో అని హడావుడిగా పరిగెత్తలేదు. యిల్లూ చాకిరీ ఆమె వడుచు గుర్తుకి రాగానే విరక్తిగా ఆఫీసే యింకా కొద్దిసేపుంటే బావుండుననిపించింది.

(ఇంకా వుంది)



వారఫలం

12-12-1969 శుక్రవారం మొదలు

18-12-1969 గురువారం వరకు

మేషం! వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వారం ఆఖరులో ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. సంతానానికి విశ్యసంతోషాలు లభిస్తాయి.

వృషభం : వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. ప్రయాణాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు.

మిధునం : నమ్మినవారివల్ల ఇబ్బందులకు గురికాగలరు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి.

స్త్రీలకు— అధికవ్యయం జరుగుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

కర్కాటకం : భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. ఆందోళన కలుగుతుంది. వారం ఆఖరులో తిరిగి అనుకూలమైన మార్పులు వస్తాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

సింహం : ఏ వ్యవహారంలోను ఇతరుల మీద ఆధారపడడం తగదు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం ఆఖరులో ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు— దైవకార్యాలు నెరవేరుతాయి. పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది.

కన్య : వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. పోటీవారితో మాటపట్టింపులు తగవు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. సజ్జనసాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల : సామాన్యమైన పనులకు కూడా విశేషమైన కృషి చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. పోటీవారితో వాదప్రతివాదాలు తగవు. పుణ్యకార్యాలు చేస్తారు.

స్త్రీలకు— బంధువులకు సహాయం చేస్తారు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

వృశ్చికం : వ్యాపారంలో పోటీవారి పోటీని యెదుర్కొని అనుకూలతను సాధించగలరు. మిత్రులకు సహాయం చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు— దైవకార్యాలు నెరవేరుతాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

ధనుస్సు : అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. సజ్జనసాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

మకరం : వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి, ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. విలాసవస్తువులు కొంటారు.

కుంభం : కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమపడినా ప్రయోజనం ఉండదు. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు— అధికవ్యయం జరుగుతుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మీనం : వృత్తివ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో అధికవ్యయం జరుగుతుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లో తిరిగి అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

—మహేష్

నా మాటలు అంత బోర్ కొడ్తుంటే
మాటలతోనే చెప్పొచ్చునుగా లల్లో
అంత సిగ్గయితే ఎలా?



మాటలు గుర్తొచ్చాయి. విధి నిర్వహణ ముఖ్యం. తన మనసులోని ఆలోచనల్ని బలవంతంగా ప్రక్కకు నెట్టి తన సీట్లో కెళ్ళి కూర్చున్నాడు. తీవ్ర ప్రయత్నంమీద ఎలాగైతేనేం నోట్ రాయడం పూర్తిచేసి జవాన్ వెంకన్నతో ప్యాడ్‌ను ఆఫీసరుగారింటికి పంపాడు. కుర్చీ మీదున్న కండువాతో మొహంమీది చెమట్లు తుడుచుకొని మళ్ళ ఆలోచనల్లోకి జారి పోయాడు.

అరగంట గడిచిందో లేదో వెంకన్న 'అయ్యగారో...అయ్యగారో...' అంటూ కంగారుగావచ్చి ప్యాడ్‌ని టేబుల్‌మీద పెట్టి—

'తమరర్జంటుగా ఆసుపత్రి కెళ్లాలండయ్యా' అన్నాడు.

'ఆసుపత్రికా! ఎందుకూ!? మా ఆవిడ కేమైనా తెలిసిందా!?'

'అయ్యగారు సంతకాలు పెట్టాక ప్యాడ్ తీసుకొని సైకిల్‌మీద ఆసుపత్రి రోడ్డుమీదగా వస్తున్నాను. సరిగ్గా ఆసుపత్రికి ఆవల చిన్నబ్బాయిగారు కనబడి...!'

'ఆఁ! కనబడి ఏం చెప్పాడు?' ఆందోళనగా అడిగాడు రామనాథం.

'అమ్మగారికి పిండం అడ్డం తిరిగి పోయిందట. ఆపరేషన్ చెయ్యాలన్నారట. తమర్ని తొరగా రమ్మన్నారు.'

'పిండం అడ్డం తిరిగిపోయిందా? ఆపరేషన్ చెయ్యాలన్నారా!'

రామనాథం కుర్చీలోంచి లేచాడు. క్షణంలో ఆయనముఖం విషాదంగా మారి పోయింది. వెంకన్న రొప్పుతూ అక్కడే నిల్చున్నాడు. రామనాథం పిచ్చిగా అటూ యిటూ తిరగటం ప్రారంభించాడు. వెంకన్న రామనాథం బాధను చూడలేక పోయాడు.

'ఈ పెదవ కష్టాలన్నీ యిట్టాంటి బాబులకే వస్తాయి' గొణుక్కుంటూ అక్కడినుండి తప్పుకున్నాడు వెంకన్న.

రామనాథానికేమీ పాలుపోవడం లేదు. ఆపరేషన్ చేయాలన్నారు. డబ్బు కావాలి.

కొడుకు—అల్లుడు—భార్య

ఈ ముగ్గురి పరిస్థితేమిటన్న ప్రశ్న రామనాథం ముందు భయంకరంగా నిల్చుంది. రామనాథం తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. మథన పడుతున్నాడు. ఏ ఆలోచనా ఫలం చేదిగా అనిపించలేదు. హఠాత్తుగా ఆయనకు ఆఫీసు డబ్బు సంగతి గుర్తొచ్చింది. మరుక్షణంలో ఆఫీసు డబ్బే... ఆయన గుండెలు దడదడ లాడాయి.

నిముషాలు నిష్ప్రయోజనంగా గడిచి పోతున్నాయి. బాధతో భార్య అరుస్తున్న అరుపులు ఆయన చెవుల్లో మార్మోగి నట్లయింది. ఆఫీసు డబ్బు వాడుకోవడం కంటె మంచి సులభమార్గమేదీ స్ఫురించ లేదు.

మూడురోజుల్లో తన స్నేహితులొస్తారు. రాగానే డబ్బు యథాప్రకారం రెండోకంటి వాడికి తెలియకుండా ఆఫీసులో పెట్టెయ్య వచ్చును. గబగబ క్యాష్‌బుక్ తీశాడు. ఖచ్చితంగా వెయ్యిరూపాయల బాలెన్సు— ఇనుప బీరువా తాళం తీశాడు. అందులో మరో చిన్న అర లాగాడు.

కరెన్సీ నోట్లు కన్పించాయి.

రామనాథం గుండె దడదడ లాడింది.

కాళ్లూ చేతులు వణకసాగాయి.

ముఖమంతా చెమట్లు పట్టింది.

రామనాథం చివాల్న పైకి లేచాడు. భయంభయంగా గుమ్మంకేసి చూశాడు. కాసేపు మళ్ళీ పచార్లు చేశాడు. చివరకు గుండె రాయి చేసుకున్నాడు. చెమట్లు తుడుచుకున్నాడు. బీరువా దగ్గర కెళ్ళాడు. రెండువందల యాభైరూపాయలు తీసుకున్నాడు. ఆఫీసుకు సంబంధించినంతవరకూ తెలిసి చేస్తున్న మొదటి తప్పు ఇదే అనుకున్నాడు. వెంటనే సీనియర్ యు. డి. సి. మోహనరావును పిల్చాడు. రామనాథానికి ఉద్యోగరీత్యా పరిచయమై మంచి స్నేహితులుగా నిల్చిన కొద్దిమందిలో మోహనరావు ఒకడు. రామనాథం మోహనరావులు నాలుగైదు కేంద్రాల్లో కలిసి పనిచేశారు. మోహనరావుకి రామనాథం అంటె చాలా గౌరవం, ప్రేమాభిమానం.

ఆఫీసు డబ్బు తీసుకున్నానన్న విషయం మినహాయించి మిగిలిన వివరాలు చెప్పాడు. మోహనరావు చాలా విచారపడ్డాడు. రామనాథంకు ఎలాంటి కష్టొచ్చినపుడు పరితాపం చెందుతూ మనస్ఫూర్తిగా సానుభూతి తెలిపేవారిలో మోహనరావు ప్రప్రథముడు. ముఖ్యమైన అర్జంట్ ఫైల్స్ కొన్ని అప్పగించి మూడురోజులు క్యాజువల్ లీవు రాసి కాగితం మోహనరావుకు అందించాడు. రామనాథం దైన్యరూపాన్ని ప్రత్యక్షంగా వుండి చూస్తున్న మోహనరావుకు ఏడ్పు మాత్రమే తక్కువైంది.

వందరూపాయలు కూతురికి, డెబ్బై రూపాయలు కొడుక్కీ టెలిగ్రాం మనియార్డర్లు చేయమని డబ్బు మోహనరావు చేతిలోపెట్టి సైకిల్‌పై హడావుడిగా హాస్పిటల్‌వేపు బయల్దేరాడు రామనాథం. ఆయన వెళుతున్నవేపే చూస్తూ నుంచున్నాడు మోహనరావు. ఉద్యోగిగా రామనాథాన్ని గురించిన ఆలోచనలు అతని మనసులో మెదిలాయి.

రామనాథం సర్వీసు యిప్పటికి సుమారు ఇరవైరెండు సంవత్సరాలు. తాను సర్వీస్‌లో చేరిన పన్నెండు సంవత్సరాలునుంచీ రామనాథాన్ని బాగా చదువుకొని ఎన్నో విషయాలు తెలుసుకున్నాడు.

రామనాథం ఒళ్ళు వంచి పనిచేస్తాడు. ఉద్యోగంలో వున్నంతవరకూ తానో గవర్నమెంటు జీతగాడనన్నభావాన్ని అనుక్షణం గుర్తుంచుకుంటాడు అలాగే పని చేస్తాడు. ఇతర ఉద్యోగులుకూడా అలావుండాలంటాడు తనలా నడవాలంటాడు. తన సిద్ధాంతాలకి వ్యతిరేకంగా మాట్లాడేవారిని కుండ బద్దలు కొట్టినట్లు మాట్లాడి మందలించడానికి ఏమాత్రం భయపడడు.

సహృదయుల దృష్టిలో ఆయన మంచి మనిషనిపించుకుంటె — పై అధికారుల దృష్టిలో చురుకైనవాడు, సిన్సియర్ వర్కర్, సమర్థుడూనా వారి మనసులో చోటు చేసుకుంటే— బల్లక్రింద చేతులు చాపి అడ్డమైన గడ్డిగాదాన్ని పోగు చేసుకు తింటూ ఆత్మాభిమానాన్ని కోల్పోయే అసమర్థులదృష్టిలో అతనో తెలివితక్కువ వాడుగా, బ్రతక నేర్చని బుద్ధిహీనుడిలా తనకు చేతకానిదాన్ని మరొకడు చేసి బ్రతుకుతుంటే చూసి సహించలేని అహంపాపకుడిగా మిగిలిపోయాడు.

రామనాథాన్ని ఎంత అధ్వాన్నమైన ఆఫీసులో వేసినా అతిత్వరలో ఉత్తమమైనదిగా చేసుకుని మంచిపేరు గడిస్తుందన్న రహస్యం మనసులో గీతారహస్యం కంటే మిన్నగా ఏర్పడిపోయింది.

అందుకే పై అధికార్లకు రామనాథమంటే వల్లమాలిన అభిమానం. ఆ అభిమానాన్ని పురస్కరించుకొని అధికార్లు

రామన్న ఉత్తరాలు డైరెక్టరాఫీసుకు బాణాల్లా వదిలారో పాపం! రామనాథానికేం తెలుసు?

ఈ డైరెక్టరుగారు నాలుగేళ్ల క్రితం ప్రమోషన్ మీద బదిలీ అయి వచ్చాడు. అనేకతవగా పనిచేసే ఆఫీసులకు ఈయన పేరు చెపితే హడల్! అంతటి స్ట్రిక్టు మనిషాయన. అందుకని ఈయనంటే రామనాథానికెంతో ఇష్టం. డిపార్టుమెంటల్గా ఆఫీసుకి సంబంధించినంత వరకూ ఏ విషయంలోనూ ఏ మాత్రం భయపడని బహు కొద్ది మందిలో రామనాథం ఒకడు.

ఈ ఆఫీసుకు విజిట్కిగానీ ఇన్స్పెక్షన్కి గానీ వస్తున్నాడంటే చిరునవ్వుతో సగర్వంగా స్వాగతం చెప్పే రామనాథం ఇప్పుడాయనను చూసి గజగజ వణికి పోతున్నాడు.

డైరెక్టరుగారు తిన్నగా గదిలోకి అడుగు పెట్టాడు. రామనాథం వణుకుతున్న తన రెండు చేతుల్నీ జోడించాడు, అభివాద సూచకంగా. డైరెక్టరుగారు తిన్నగా వెళ్లి రామనాథం సీట్లో కూర్చున్నాడు. కొన్ని సెకండ్ల అనంతరం రహస్యాన్ని ఛేదించడానికి వచ్చిన పత్తేదారులా...

'క్యాష్బుక్కిలా పట్రాండి!' అన్నాడు డైరెక్టరు స్వచ్ఛమైన తెలుగులో.

రామనాథం కొయ్యబారి పోయాడు

'మిమ్మల్నే! క్యాష్బుక్కు తెమ్మంటున్నాను'

రామనాథం వైఖరిని గమనించి కొంచెం ఆశ్చర్యపోయారు డైరెక్టరుగారు. హఠాత్తుగా ఆయన మస్తిష్కంలో ఏదో అనుమానం తళుక్కున మెరిసింది. వేచి చూద్దామనుకున్నాడు.

రామనాథం క్యాష్బుక్కు తెచ్చి డైరెక్టరు ముందర పెట్టాడు. ఆయన క్యాష్బుక్కు ప్రకారం ఉండవలసిన బ్యాలెన్సు చూసి క్యాష్ పట్టమన్నాడు. రామనాథానికి ముచ్చెమటలు పట్టాయి. ఆయన గుండె కొట్టుకొనేమోత ఆయనకే వినబడసాగింది. బీరువా తెరచి క్యాష్బాక్సు పట్టుకొచ్చాడు. అప్పటి రామనాథం స్థితిని మాటల్లో వర్ణించడం దుస్తరం.

డైరెక్టరుగారు స్వయంగా క్యాష్ లెక్కపెట్టారు. ఒక్కసారిగా గతుక్కుమని 'వ్వాట్ రామనాథం మిగతా డబ్బు?' ఆశ్చర్యచకితుడై అన్నారాయన.

రామనాథం అబద్ధం చెప్పలేక పోయాడు.

'సార్! తప్పు చేశాను క్షమించండి! ఈ డబ్బు దుర్వినియోగం చేయడానికి కాదు నేను వాడుకున్నది. యూనివర్శిటీలో తిండిలేక అవస్థలు పడుతున్న నా కొడుకుని ఆదుకోడానికి, లారీ ప్రమాదంలో గాయపడి హాస్పిటల్పాలైన నా అల్లుడిని రక్షించు

అపరాధి

కాని నా కూతురు కమల మాంగల్యాన్ని కాపాడుకోటానికి నాభార్య...'

'నా కవన్నీ అనవసరం' రామనాథం మాటల్ని మధ్యలోనే తుంచివేసి తీక్ష్ణంగా చూస్తూ కర్కశంగా అన్నారు డైరెక్టరుగారు.

రామనాథం నోరు మెదల్పలేక తల దించుకొని వేలమాపులు చూస్తూ నిల్చుండిపోయాడు. డైరెక్టరుగారు టేబుల్ మీదున్న తెల్లకాగితాన్ని తీసి దానిమీద బరబరా గీకేయడం ప్రారంభించారు. డైరెక్టరుగారు ఏం రాస్తున్నారోనని విపరీతమైన భయాందోళనలతో తన దృష్టిని కాగితం మీదను మళ్లించాడు రామనాథం. కన్నీటి పొరల్లోంచి కొట్టొచ్చినట్లు ఆయనకు అగుపించిన అక్షరాలు—

'హి ఈజ్ సస్పెండెడ్ అన్టిల్ ఫర్దర్ ఆర్డర్స్'

హఠాత్తుగా రామనాథం డైరెక్టరుగారి దగ్గరకు వెళ్లి 'అయ్యా ఈ ఒక్కసారికి క్షమించండి. ఈ డబ్బును దుర్వినియోగం చేయడానిక్కాదు నేను వాడుకున్నది, నా కుటుంబానికొచ్చిన ఆపదల్ని తట్టుకునేందుకు వేరే గత్యంతరంలేక వాడుకున్నాను. ఒకగంట టైమివ్వండి డబ్బు తెస్తాను. పిల్లలుగల వాణ్ణి నా పొట్ట గొట్టకండి. నా కన్యాయం చేయకండి. మీ పాదాలు పుచ్చుకుంటాను' కన్నీళ్లు జలజలా కారిపోతుండగా డైరెక్టరుగారి కాళ్లమీద పడబోయాడు రామనాథం,

డైరెక్టరుగారు అసహ్యంతో చివాల్న సీట్లోంచి లేచి 'నిన్ను గురించి విన్నవన్నీ అబద్ధాలు కావని రుజువు చేశావ్' అంటూ విసురుగా అవల గుమ్మం దగ్గరగా వెళ్లి నిల్చున్నారు.

క్యాష్‌బాక్సుకి సీళ్లువేసే కార్యక్రమం జరుగుతోంది.

రామనాథంమీద ఛార్జిస్ ఫ్రేము చేసి డిపార్టుమెంటల్‌గా అతనిమీద తగినచర్య తీసుకోవాలని తీర్మానించబడింది. కానీ అవి రామనాథాన్నేమీ చేయలేకపోయాయి.

*   *   *

ఆ వూళ్లో రామనాథం ఎవరో గుర్తుపట్టడం పెద్ద కష్టం కాదు – దుమ్ము కొట్టుకుపోయి చిరిగి పేలికలైపోయిన పంచె, అలాంటిదే చొక్కా, ఇంతబారున పెరిగిపోయిన గడ్డం, అంటలు గట్టుకపోయిన జుట్టు, లోతుకు పీక్కుపోయిన కండ్లు, ఈ ఆకారంలోవుండి వీధుల్లో ఆఫీసరు దుస్తుల్లో అగుపించిన ప్రతివారి దగ్గరకి పరుగు పరుగున వెళ్లి ఎంతో వినయంగా వంగి—

'అయ్యా! ఈ ఒక్కసారి క్షమించండి. ఈ డబ్బు దుర్వినియోగం చేయడానిక్కాదు నేను వాడుకున్నది. నా కుటుంబాని కొచ్చిన ఆపదల్ని తట్టుకునేందుకు వేరే గత్యంతరం లేక వాడుకున్నాను. ఒక్కగంట టైమివ్వండి డబ్బు తెస్తాను. పిల్లలుగలవాణ్ణి అన్యాయం చేయకండి. నా పొట్టగొట్టకండి మీపాదాలు పుచ్చుకుంటాను' అని కన్నీళ్లతో ప్రాధేయపడే వ్యక్తి ఎవరైనా వుంటే అతనే రామనాథం.

ప్రొ॥ కె. ఎస్. జి. దాస్.



1958—67 లో సెంట్రల్ ఎలక్ట్రో కెమికల్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్ (కరైకూడి) డైరెక్టర్‌గా పని చేసిన ప్రొ. కె. ఎస్. జి. దాస్, విద్యుత్ రసాయన శాస్త్రం, చక్కెర టెక్నాలజీ వంటి రంగాల్లో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన శాస్త్రవేత్త. వీరు ప్రస్తుతం ఇండియా సిమెంట్స్ అనే సంస్థకి సాంకేతిక సలహా దారుగా ఉంటున్నారు. ప్రొ. దాస్ భౌతిక రసాయన శాస్త్రంలో కనిపెట్టిన అనేక కొత్త విషయాలు పరిశ్రమల్లో చాలా ఉపయోగ పడుతున్నాయి. వీటి ఫలితంగా మన దేశానికి సాలీనా దాదాపు కోటి రూపాయల విదేశ మారక ద్రవ్యం ఆదా అవుతోంది. వాటిని గుర్తించి 1966 లో ఇన్‌వెన్షన్స్ ప్రమోషన్ బోర్డు వారు ప్రొ దాస్‌కి 5000 రూ.లు నగదు (ప్రథమ) బహుమానం ఇచ్చారు. ఇంతే కాకుండా వీరికి ఇంకా అనేక ఇతర బహుమానాలు సన్మానాలు లభించాయి.

కదరుండలిగె సీతారామదాస్ గురురాజ దాస్, నాగమంగళ (మైసూర్ జిల్లా) అనే వూళ్లో 1906 లో పుట్టారు. బి. ఎస్. సి, యం. ఎస్. సి. డిగ్రీలు మైసూర్ యూనివర్సిటీలో ఫస్ట్‌క్లాస్, ఫస్ట్‌రాంక్‌లో తీసుకున్నారు. డి. ఎస్. సి. డిగ్రీ మద్రాస్ యూనివర్సిటీలో పుచ్చుకున్నారు. కొంత కాలం కాన్పూర్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సుగర్ టెక్నాలజీకి డైరెక్టర్‌గా పని చేశారు. వారి ప్రచురణలు 160 ఉన్నాయి.

ప్రొ. దాస్‌కి చాలా అంతర్జాతీయ వైజ్ఞానిక సంస్థల్లో సభ్యత్వం ఉంది. ఇంటర్నేషనల్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రోకెమికల్ థర్మోడైనమిక్స్ అండ్ కైనటిక్స్ అనే సంస్థకి ఉపాధ్యక్షులు. 1966 లో మాస్కోలో, మెటాలిక్ కరోజన్ (లోహాలు అరిగిపోవడం) గురించి జరిగిన అంతర్జాతీయ సమావేశానికి, ప్రొ. దాస్ గౌరవ ఉపాధ్యక్షులు. చాలా అంతర్జాతీయ వైజ్ఞానిక పత్రికలకీ, గ్రంథ రచనలకీ వీరు సంపాదక వర్గ సభ్యులు, సలహా దారు. భారతవైజ్ఞానిక సంస్థలు కూడా వారిని బహువిధాల సత్కరించాయి. ఫెలో గానూ, అధ్యక్షులు గానూ, ఉపాధ్యక్షులు గానూ ఎన్నుకున్నాయి.

ప్రొ. దాస్ రష్యా, జపాన్, యూరోపియన్ దేశాల్లో విస్తారంగా పర్యటించారు. దాస్ దంపతులకి ఇద్దరు కుమార్తెలూ ఆరుగురు కొడుకులూ.

—డా॥ ఆర్. ఎల్. ఎన్. శాస్త్రి.



ఘంటసాల విదేశ పర్యటన - ఆంధ్ర ప్రభుత్వం సంకల్పం

తెర (వెండితెర) నాయకునిగా 25 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యగాయకుడే ఘంటసాల. ఈ సందర్భంగా ఘంటసాలను ఘనంగా సన్మానించడానికి మన ప్రభుత్వం నిర్ణయించడం ముదావహం. సన్మానంతో సత్కరించడం మాత్రమేగక ఆయన్ను విదేశాలకు పంపడానికికూడా నిశ్చయించడం అభినందించదగ్గ విషయం. ఈ విషయాన్ని నవంబరు 28 న హోటల్ అశోకాలో జరిగిన తేనీటి విందులో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సమాచారశాఖ మంత్రి శ్రీ పి. వాసుదేవరావు వెల్లడించారు

శ్రీ వాసుదేవరావు 'ఘంటసాలగారి ప్రతిభా ప్రాభవాలనుగూర్చి నాకన్నా ప్రజలకు బాగా తెలుసు. మద్రాసులో నా రెండు రోజుల అనుభవంలో 'ఘంటసాల సన్మానము, సత్ప్రవర్తనం గలవాడు' అనేది విషయాన్ని గ్రహించాను. శ్రీ ఘంటసాలకు భాగ్యనగరంలో ఫిబ్రవరి 1 న రజతోత్సవ సంరంభం జరుగుతుంది. ఈ సందర్భంలో సినీ కళాకారులందరూ పాల్గొనాలని కోరుతున్నాను. వారి విదేశ పర్యటనకు షుమారు రెండులక్షలు ఖర్చవుతుంది. ఆ ఖర్చును భరించడానికి మన వెండితెర ప్రముఖులు సుముఖంగా వున్నారు. 'ఫిబ్రవరి తొలి రోజున మన కళాకారులు హైద్రాబాదు వచ్చేప్పుడు అక్కడి తెలంగాణా గ్రామ ప్రజలను పరిచయం చేసుకుంటే చాలా బాగుంటుంది' అని వక్కాణించారు.

శ్రీ భగవంతరావు తన ప్రసంగంలో 'సమాజ సమైక్యతకు సినిమా పరిశ్రమ దోహదకారి' కాగలదనే నమ్మకం తమకున్నట్టు వెల్లడించారు.

శ్రీ ఘంటసాల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతాభి వందనములు తెల్పుకుంటూ 'ఘంటసాల అనేపదాన్ని ప్రజలకు నాటినుండి నేటివరకు తెలియపరిచే ఖ్యాతి కేయులను జన్మజన్మలకు మరువలేను అని చెప్పారు. తన ప్రగతికి కారణంగా వుండే నాల్గు అంశాలను వివరించారు.

'నన్ను కన్న తల్లిదండ్రుల పూజాఫలం మొట్టమొదట నా బాటలో కవళంవేసిన ఒక మహాతల్లి చలవ, ఏడుకొండలవాడి కరుణా కటాక్షం, నా కృషి శ్రమతో నన్ను యింతవాడ్ని చేసాయి. నన్ను విదేశాలకు పంపుతున్న మన ప్రభుత్వం యొక్క గౌరవ మర్యాదలను యినుమడింప చేసే రీతిలో ప్రవర్తిస్తాము: ఈ గౌరవం నా ఒక్కరికే పరిమితం గాకుండా వుండాలనే కోరికా నాలోవుంది. అందుకే ప్రపంచ పర్యటనలో నాతోబాటు నా సహచరులు, వాద్యబృందం పదిహేనుమందిని తీసికెళ్లాలని నిశ్చయించాను. నా సంగీతంలోని మాధుర్యాన్ని ప్రపంచంలోని ప్రజావాహినికి చవిచూపించి వారి అభినందన ఆశీర్వాదాలను అందుకునే భాగ్యాన్ని నాకు ఆ ఏడు కొండలవాడు నీడగావుండి కల్గిస్తాడని ఆశిస్తున్నాను. నా రజతోత్సవ శుభ సందర్భంలో నాకు రెండు నేత్రాలుగా వుంటున్న శ్రీయుతులు నాగేశ్వరరావు రామారావుగార్లు గతాన్ని మరచి ఏకం కావాలనేడి నామొరను ఆ వెంకటేశ్వరుడు తప్పక ఆలకించ గలడని నమ్ముతున్నాను. ఆదే రోజున శ్రీ రామారావు భాగ్యనగరంలోని తన స్వంతస్టూడియోలో షూటింగు ప్రారంభిస్తారని కూడా అనుకుంటున్నాను. పూజ్యబాపూజీ సిద్ధాంతాలను నూరుశాతం అమలు సరుస్తున్నది మన సినిమా పరిశ్రమయేనని నేను సగర్వంగా చెప్పగలను. అలాగే నా పర్యటనలో మన భారతీయ సంస్కృతిని మనజాతి గౌరవాన్ని యినుమడింపచేసే రీతిలో ప్రవర్తించగలనని చెప్పుకుంటున్నాను' అని వున్నాటించారు.

శ్రీ ఘంటసాల రజతోత్సవ సన్మాన కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో బాటు మన దక్షిణ భారతసినిమా పరిశ్రమ అంతా పూనుకోవడం చెప్పుకోదగిన విషయం, రజతోత్సవ సన్మానసంఘ సభ్యులుగా శ్రీ యుతులు నాగిరెడ్డి బి. ఎన్. రెడ్డి, చక్రపాణి, మెయ్యప్పన్, ఏ. ఎల్. శ్రీనివాస్, సుందరలాల్ నహాతా పి. పుల్లయ్య, నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, త్రివిక్రమరావు, డుక్కిపాటి మధుసూదనరావు, కె. శ్రీనివాసరావు, చంద్రశేఖరరావు, భానుమతీ రామకృష్ణ టి. ఎల్. కాంతారావు జగ్గయ్య, రామానాయుడు, శివాజీగణేశన్, ఎం. జి రామచంద్రన్, డి. వి. ఎస్. రాజు, రేలంగి వున్నారు.

—శ్రీనివాస్



'అక్కా చెల్లెలు'లో విజయలలిత, నాగేశ్వరరావు

సిరిమా

కల్యాణీ ప్రొడక్షన్స్ 'జగజ్జెట్టీలు'

'జగత్ కిలాడీలు' చిత్రాన్ని ప్రేక్షక జనరంజకంగా నిర్మించి విజయాన్ని సాధించిన నిర్మాతలు శ్రీయుతులు పి. వెంకటేశ్వరరావు, రాఘవలు ద్వితీయ ప్రయత్నంగా తాము నిర్మించనున్న క్రైమ్ థ్రిల్లర్‌కి 'జగజ్జెట్టీలు' అని పేరు పెట్టారు. కల్యాణీ ప్రొడక్షన్స్ బ్యానర్ క్రింద నిర్మింపబడే ఈ చిత్రంయొక్క షూటింగ్ కార్యక్రమం డిసెంబరు 19 నించి ప్రారంభం అవుతుంది.

ముఖ్య పాత్రలని ఎస్. వి. రంగారావు, శోభన్‌బాబు, గుమ్మడి, రాజ్‌బాబు, చంద్రమోహన్, కె. వి. చలం, వాణిశ్రీ, విజయలలిత రేణుక మొదలగువారు పోషిస్తారు. శ్రీ విజయ బాపినీడు రూపొందించిన ఈ చిత్రకథకి శ్రీ పినిసెట్టి సంభాషణారచన చేశారు. సంగీతాన్ని శ్రీ కోదండపాణి, కళని శ్రీ సూరన్న, కెమెరాని శ్రీ కన్నప్ప దర్శకత్వాన్ని శ్రీ నందన రావు నిర్వహిస్తారు.

ఉబ్బితబ్బిబ్బైన జయలలిత

ముద్దబంతి పువ్వులాంటి జయలలిత సత్యనారాయణ గుహనుండి తప్పించుకుని బయటపడింది. అదే సమయానికి రామారావు అదే స్థలానికి రావడం తటస్థించింది. తన వలపులరేడు వచ్చాడు అన్న ఆనందంలో జయలలిత ఉబ్బితబ్బిబ్బయ్యింది. తన హృదయరాణి కనిపించినందుకు రామారావు పరవశించి పోయినారు. ప్రేయసీ ప్రియులిద్దరూ ప్రేమ పాటలో లీనమయ్యారు. వారిద్దరూ పాడినపాటను సరళకవి సి. నారాయణరెడ్డి రమణీయంగా రచించారు.

నాలో నీవై నీలో నేనై
తియ్యటి కలలే కందాము
విడబాయని జంటగా వుందాము

... పాటను సుశీల, ఘంటసాల మధురాతి మధురంగా ఆలాపించారు. ఈ పాటను దర్శకుడు విఠలాచార్య 'అలీబాబా నలభై దొంగలు'కు గాను ఏర్కాడులో చిత్రీకరించారు. శ్రీ డి. వి. నరసరాజు వ్రాసిన ఈ కథను రామబ్రహ్మంగారు చిత్రంగా నిర్మిస్తున్నారు

ప్లానుకి అడ్డువచ్చిన వరుణదేవుడు

శ్రీ రామబ్రహ్మంను ఏర్కాడ్ నుండి రాగానే కలిశాము. 'ఏర్కాడులో షూటింగు అనుకున్న ప్రకారం జరిగిందా?' అని ప్రశ్నించాము. 'మేము 14 న ఏర్కాడు చేరి కొన్ని లొకేషన్సును నిర్ణయించాము. షూటింగులో పాల్గొనడానికై రామారావు, జయలలిత 17 న వచ్చారు. ఆరోజు షూటింగు చక్కగా సాగింది. కానీ ఆనందానికి అంతు లేదు. ఆరోజున్న ఎండ మరునాడు మాయమై ఆకాశం మేఘావృతం అయ్యింది. కాస్సేపటికి జోరుగా వర్షం పట్టుకుంది. మా ప్లానుకు వరుణ దేవుడు అడ్డం వచ్చాడు అందునల్లనొక్క



'మా మంచి అక్కయ్య'లో కె. ఆర్. విజయ, శోభన్‌బాబు

పాట మాత్రమే చిత్రీకరింప బడింది. మిగతా ప్రోగ్రాము అప్సెట్ అయింది [illegible] నాయకులిద్దరూ మాతో బాగా సహకరించారు' అన్నారు.

* * *

'ఎడబాయని జంటగ వుందాము' అని పాట పరవశించిన జయలలిత రామారావుల కోసం కౌముదీ అధినేత ఎం. ఎస్. రెడ్డి నరవర్పే ప్రయత్నాలు చేసారు. వీరిద్దరూ రెడ్డిగారు నిర్మించనున్న 'శ్రీ కృష్ణ విజయం'లో నటించడానికి అంగీకరించారు.

కొత్త విషయాలని జొప్పించి రాసిన పౌరాణికం?

కృష్ణ పాత్రకు శ్రీ ఎన్. టి. రామారావు పెట్టింది పేరు ఆపాత్రలో అయన్ని ఎన్నిసార్లు చూసినా యింకా చూడాలని

సినిమా

పిస్తుంది. ఒక చిత్రంలో కృష్ణుడికి మరో చిత్రంలో కృష్ణునికి అనూహ్యమయిన నటనా వ్యత్యాసాన్ని కనబర్చగల ప్రజ్ఞ ఆయనకుంది. ఇటీవలి కాలంలో జానపద సాంఘికాల జోరు ఎక్కువగా వుంది. అందుకే శ్రీ ఎం. ఎస్. రెడ్డి 'శ్రీ కృష్ణ విజయం' అనెడి పౌరాణిక కదను అనేకానేక కొంగ్రొత్త విషయాలను జొప్పించి రచించారు. ప్రతినాయకుని పాత్రని ఎస్. వి. రంగారావు ధరిస్తారు. ఈ రచయిత గారికి పింగళిగారి మాటలు ముత్యాల మూటల్లాగా అమిరినాయి. ఈ చిత్రానికి శ్రీ కమలాకర కామేశ్వరరావు దర్శకుడు. పేరుపొందిన తారాగణాన్ని సాంకేతిక నిపుణుల్ని పెట్టదలచినట్లు నిర్మాత వ్యక్తం చేశారు.



'లక్ష్మీకటాక్షం'లో ఎన్. టి. రామారావు, రాజశ్రీ

జాక్‌పాట్ జాతకులు

ప్రముఖ నిర్మాతలు కె. గోపాలకృష్ణ, కె. హేమాంబధరరావులు మహాజాతకులు అందుకే వారికి పట్టిందల్లా బంగారమవుతూవుంది గిండీ రేసులో మూడుసార్లు జాక్‌పాట్ సాధించిన మొనగాళ్లు వీళ్లే.

—టి. ఆర్. ఎస్

సమస్యాత్మక 'మరో ప్రపంచం'

అ + ఆ = ల ఆలు నిర్మిస్తున్న రెండవ ప్రబోధాత్మక చిత్రమే 'మరో ప్రపంచం'. సమాజం శ్రేయస్సుకు వుపయోగపడే సాంఘిక కథాంశంగల ఈ చిత్రం నేటి ప్రేక్షక లోకాన్ని విపరీతంగా ఆకర్షిస్తుంది. ప్రజల విచక్షణా జ్ఞానం దిన దిన ప్రవర్ధమానమవుతూ వుంది. మానవుడు వైజ్ఞానికంగా ఉన్నత శిఖరాలను అందుకుంటున్న యీ నాగరికతా ప్రపంచానికి 'మరో ప్రపంచం' చిత్రం దోహదకారి కాగలదనుకుంటా. అక్కినేని నాయకుడిగా నటిస్తున్న యీ సమస్యాత్మక చిత్రానికి ఆదుర్తి దర్శకుడు. శ్రీ ఫిలింస్ ద్వారా విడుదలయ్యే యీ చిత్రానికి రామకృష్ణ ఛాయను, మహదేవన్ సంగీతాన్ని, దాసా కదను, జాన్సన్ మాటలను, విశ్వనాథ్ స్క్రీన్‌ప్లేను సమకూర్చారు. చిత్రంలోని ప్రధాన పాత్రలను సావిత్రి గుమ్మడి పద్మనాభం సూర్యకాంతం పుష్పకుమారి రాధాకుమారి పోషించారు.


* * *

మనచిత్రాల్లో కథకన్నా డ్యాన్సులకు శృంగార సన్నివేశాలకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించడం మనం చూస్తూనే వున్నాం.

'మేము వెర్రివాళ్లం కాము మాకూ విచక్షణా జ్ఞానం వుంది' అని చాటి చెప్పే రీతిలో 'మనుషులు మారాలి', 'మాతృదేవత' చిత్రాలను మనప్రజలు బాగా ఆదరించారు. తత్ఫలితంగా మన దర్శక నిర్మాతలు తమదృష్టిని మంచి కథలవైపు మరల్చారు ఇకముందు మనం కూడా వుత్తమ చిత్రాలను యెదురు చూడవచ్చు.

అడిగినవాడికల్లా లేదనకుండా ఇచ్చి యిల్లు గుల్ల చేసుకున్న నాగేశ్వరరావు

శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి నిర్మిస్తున్న 'ధర్మదాత' చిత్రంలో విభిన్న ఆశయాలు, దృక్పథాలు కల్గిన తండ్రీ కొడుకుల పాత్రను అక్కినేని అద్వితీయంగా



'మెరుపు వీరుడు'లో లక్ష్మి

నటిస్తున్నారు. [అడిగినవాడికల్లా లేదనకుండా యిచ్చి యిల్లు గుల్ల చేసుకున్న నాగేశ్వరరావుకు చేతికి అందివచ్చిన అక్కినేని, పద్మనాభంలు ఏమాత్రం సహాయపడ్డారు? పైసా వుండి అందరికీ యిచ్చినప్పుడు ధర్మదాతను సంఘం ఎలా అభిమానించింది? అదే దాతవద్ద డబ్బు లేనప్పుడు సమాజం ఎలా సత్కరించింది? ఆసీస మాటకోసం ప్రాకులాడే వ్యక్తి ఈనాటి సంఘానికి పనికిరాడా? అనేడి సమస్యలను ఈ చిత్రం పరిష్కరిస్తుంది. బాలమురుగన్ కథకు పినిశెట్టి మాటలను నారాయణరెడ్డి పాటలను వ్రాసారు. అక్కినేని సంజీవి దర్శకత్వంలో తయారౌతున్న ఈ చిత్రానికి వెంకటరత్నం కెమెరాను, చలపతిరావు మ్యూజిక్‌ను, కె ఎస్ రెడ్డి డ్యాన్సును, జి వి సుబ్బారావు ఆర్టును నిర్వహిస్తున్నారు. చిత్రంలోని ప్రధానపాత్రలను షావుకారు జానకి, కాంచన, గీతాంజలి, సూర్యకాంతం, నాగభూషణం, రేలంగి, పద్మనాభం, అనిత, అల్లు రామలింగయ్య పోషిస్తున్నారు.

తప్పిపోయిన ప్రమాదం

హీరో కృష్ణకు గత శుక్రవారం పెద్ద గండం గడచింది. భగవత్కృపవల్ల యే ప్రమాదం జరుగలేదు ఈ సంఘటన సినిమాలో కాదు. నిజంగానే జరిగింది.

టైగర్ ప్రొడక్షన్స్ 'అఖండుడు' అవుట్‌డోర్ బియ్యారు రోడ్డువద్ద షూట్ చెయ్యాలని నిర్ణయించారు చిత్రంలో కనిపించే చేజింగ్ షాట్లను ఆ లొకేషన్‌లో చిత్రీకరిద్దామనుకున్నారు.

కృష్ణ తన కారులో ముందు బయల్దేరి వెళ్ళారు. ఆయన కారును నిర్మాతల కారు వెంబడించింది కృష్ణ కారులో ఆయన తమ్ముడు మేకప్ మాధవరావు వున్నారు.

వెనుక కారులో నిర్మాత కాంతారావు కారుడ్రైవరు, సహాయదర్శకుడు ఆంజనేయులు, ప్రొడక్షన్ సత్యరాజు వున్నారు. కొంతదూరంవరకు ఒకదానివెంబడి మరొకటి సవ్యంగానే పోతూవున్నాయి. కృష్ణ కారును ఓవర్‌టేక్ చెయ్యాలని నిర్మాత కారుడ్రయివరు స్పీడును పెంచి వెనక ప్రక్కగా గుద్దాడు దానివల్ల కృష్ణ కారు సొట్టపోయింది. అదే దెబ్బ కారుకు మరికొస్త బలంగా తగిలివుంటే పెద్ద ప్రమాదం జరిగివుండాలి. లేచినవేళ మంచిదిగా వుండబట్టి ప్రాణాపాయం లేకుండా పోయింది.

అవుట్‌డోర్‌లో 'అక్కాచెల్లెలు'

జగపతి పిక్చర్స్ 'అక్కాచెల్లెలు' షూటింగు (అవుట్‌డోర్) మద్రాసు ఫిలిం చేంబరు భవనంలో కొంత, అడయారు సమీపాన మరికొంత నవంబరు 24, 25



'మా నాన్న నిర్దోషి'లో నాగభూషణం, విజయలలిత

తేదీల్లో జరిగింది. నాగేశ్వరరావు, కృష్ణలా పాల్గొన్న ఫైట్ దృశ్యాలను దర్శకుడు సంజీవి చిత్రీకరించారు. దీంతో యీ చిత్రంయొక్క షూటింగు విభాగం పూర్తయింది. శ్రీ వి. కృష్ణప్రసాద్ నిర్మించిన యీ చిత్రం లక్ష్మి ఫిలింస్ ద్వారా త్వరలో విడుదలవుతుంది.

* * *

అనూరాధా ఆర్ట్స్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న సాంఘిక అపరాధ పరిశోధన చిత్రంయొక్క షూటింగు నాలుగు రీళ్లు పూర్తయింది. ఆత్రేయ రచన చేసిన యీ

సినిమా

చిత్రానికి పి పి రెడ్డి దర్శకుడు ఎస్ వి. ప్రభాకరరెడ్డి నిర్మిస్తున్న యీ చిత్రంలోని ముఖ్యభూమికలను కృష్ణ, ఎస్వీ రంగారావు, కృష్ణంరాజు, రాజబాబు, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, కె. వి చలం, విజయనిర్మల, రాజశ్రీ, రమాప్రభ ధరిస్తున్నారు. వెంకటరత్నం మేకప్‌ను, మహాదేవన్ మ్యూజిక్‌ను, సత్యం ఎడిటింగును, రాధాకృష్ణ సహాయ దర్శకత్వాన్ని నిర్వహిస్తున్న యీ చిత్రానికి

లక్ష్మి ఫిలింస్ పంపిణీదారులు
క్లిష్టమైన, బరువైన పాత్రలు

ఆర్టిస్టిక్ వాల్యూ వున్న తారల్లో వాణిశ్రీ ఒకర్తె. అనతికాలంలోనే ఆమె ఆంధ్రుల అభిమానవతి కాగల్గింది. ఇంతవరకు తనకిచ్చిన పాత్రలన్నింటినీ ప్రతిభావంతంగా పోషించింది. ఇప్పుడామె నిర్వహిస్తున్న భూమికలన్నీ క్లిష్టమయినవే. అన్నీ బరువయిన పాత్రలే. అందులో ఒకటి జెమినీ సంస్థ నిర్మించే చిత్రం. ఈ చిత్రం కన్నడంలో నిర్మించబడి



'భవాని ఫిలింస్'లో రామారావు సరోజాదేవి

విజయవంతంగా ప్రదర్శించబడింది. తెలుగు చిత్రానికి డి. వి. నరసరాజు మాటలు వ్రాశారు. ఈ చిత్రానికి ఎస్. ఆర్ పుట్టన్న నిర్దేశకుడు.

ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించబడుతున్న యీ చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు నాయక పాత్రను పోషిస్తారు. ఇతర ప్రధాన పాత్రలను ఎస్వీ రంగారావు గుమ్మడి, సూర్యకాంతం, అల్లు రామ

సినిమా డైరీ

● శ్రీకాంత్ ప్రొడక్షన్స్ "కర్పూర హారతి" నవంబరు 28న విడుదలయింది వాణిశ్రీ, కృష్ణ ముఖ్య పాత్రధారులు వి రామచంద్రరావు దర్శకుడు

● పద్మా ఫిలింస్ "ఏకవీర" డిసెంబరు 4న విడుదలవుతుంది ఎన్. టి రామారావు, జమున, కాంతారావు, కె ఆర్ విజయ ప్రధాన పాత్రధారులు పి ఎస్ రావ్ నిర్దేశకుడు

● పి ఎస్ ఆర్. పిక్చర్స్ "లక్ష్మీకటాక్షం" షూటింగు నవంబరు 28 నుండి వాహినిలో జరిగింది ఎన్. టి ఆర్, విజయ పాల్గొన్న సన్నివేశాలను విఠలాచార్య చిత్రీకరించారు

● భవాని ఫిలింస్ షూటింగు నవంబరు 25 నుంచి 30వరకు ఎ వి ఎం లో జరిగింది సరోజా దేవి, రామారావు, శోభన్‌బాబులకు సంబంధించిన సన్నివేశాలను శ్రీకామేశ్వరరావు చిత్రీకరించారు

● పీఏస్ పిక్చర్స్ షూటింగు శ్రీ వి మధుసూధనరావు దర్శకత్వంలో నవంబరు 20 నుండి 28వరకు వీనస్‌కంబైన్స్ స్టుడియోలో జరిగింది. నాగేశ్వరరావు, వాణిశ్రీ, కాంచన, కృష్ణంరాజు పాల్గొన్నారు.


శుభోదయమ్ముతో
విశిష్ట జీవితము
పనిపాటలతో అవశ్య భోగ్యము
రుచిసంపద అపూర్వమది
ఘుమఘుమల గుబాళింపు
A-1 డస్ట్‌ను వాడండి
డబ్బులు ఆదా చేస్తుంది!
Brooke Bond Tea
Brooke Bond
A-1 Dust Tea
బ్రూక్ బాండ్ A-1 డస్ట్
ప్యాకెట్టుకు హెచ్చు కప్పుల మంచి టీ
BB 337



'తాళిబొట్టు'లో రాజ్ బాబు, రమాప్రభ

సినీ వహా

లింగయ్య ధరిస్తున్నారు. ఇదే చిత్రం తమిళంలో కూడా నిర్మితమవుతుంది. శివాజీగణేశన్ నాయక పాత్రను, వాణిశ్రీ నాయికపాత్రను ధరిస్తారు.

* * *

'సుమంగళి' చిత్ర నిర్మాతలు శ్రీ గోవిందరాజన్, శాస్త్రి నిర్మిస్తున్న తాజా సాంఘిక చిత్రంయొక్క షూటింగు మద్రాసులోని వారి స్వంత స్టూడియోలో జరుగుతూంది. బుద్ధ రచన సాగించిన ఈ సాంఘిక చిత్రానికి రాజేశ్వరరావు సంగీత దర్శకుడు, రామకృష్ణ ఛాయా గ్రాహకుడు. నాగేశ్వరరావు, వాణిశ్రీ, కాంచన, కృష్ణంరాజు, గీతాంజలి, పద్మనాభం, జి వరలక్ష్మి ప్రధాన పాత్రలను పోషిస్తున్న ఈ చిత్రానికి శ్రీ వి మధుసూదనరావు నిర్దేశకుడు. ఈ చిత్రాన్ని నవయుగా విడుదల చేస్తారు.

* * *

'మదర్ ఇండియా' చిత్రాన్ని బాబూ పిక్చర్స్ 'బంగారుతల్లి'గా తయారు చేస్తున్నారు. శ్రీ తాపి చాణక్య దర్శకత్వంలో నిర్మితమవుతున్న ఈ సాంఘికానికి పినిసెట్టి రచయిత; రాజేశ్వరరావు సంగీత సారథి; వి. ఎస్. సుందరం ఛాయా గ్రాహకుడు. ఈ చిత్రంలోని ముఖ్యపాత్రలను జమున, జగ్గయ్య, శోభన్‌బాబు, కృష్ణంరాజు, నాగభూషణం, భానురేఖ పోషిస్తున్నారు.

* * *

ప్రముఖ తమిళదర్శకుడు శ్రీ బాలచందర్ కథను తెలుగులో శ్రీ జి రామినీడు డైరెక్టు చేశారు. చిత్రానికి 'మూగ ప్రేమ' అని పేరు పెట్టారు. ఈ చిత్రానికి ఆత్రేయ మాటలను, చక్రవర్తి సంగీతాన్ని, జి కె. రాము కెమెరాను, కుమార్ అర్జున్, అంకిరెడ్డి ఎడిటింగును నిర్వహించారు. ఈ చిత్రంలో ముఖ్య భూమికలను శోభన్‌బాబు, వాణిశ్రీ, చలం, ప్రభాకరరెడ్డి, విజయలలిత, ఛాయాదేవి, రమణారెడ్డి, జి. వరలక్ష్మి (గెస్టు) ధరిస్తున్నారు. శ్రీ శేషమల్ నిర్మిస్తున్న ఈ చిత్రంయొక్క నిర్మాణ నిర్వహణను కె. ఛటర్జీ గమనిస్తున్నారు.

—శ్రీనివాస్


మీకు తెలుసా?

హాలీవుడ్ నటి సిల్వాకోషినా అయిదు సంవత్సరాల్లో 35 చిత్రాల్లో నటించి యూరప్ అంతటా రికార్డు సృష్టించింది.

తమిళ నటుడు ఎం జి ఆర్ కు సింహాలనుకాని తన చిత్రాల్లో ఉపయోగించడం సరదా.

తమిళ దర్శకుడు కె బాలచందర్ స్త్రీ పాత్ర లేకుండా వ్రాసిన నాటకమే 'మేజర్ చంద్రకాంత్' కానీ సినిమాగా నిర్మించవలసి వచ్చినప్పుడు ఒక స్త్రీ భూమికను పరిచయం చెయ్యాల్సి వచ్చింది.

నటి భారతి ప్రస్తుతం ఒక మహారాష్ట్ర చిత్రంలో నాయికగా నటిస్తూంది. ఈమె మాతృభాష మహారాష్ట్రమేనట.



'బందిపోటు భీమన్న'లో కృష్ణ, మంజుల

పుస్తకాలు

మా ఇంకో అమ్మ కథ

రచన : నటరాజ రామకృష్ణ. నవజ్యోతి పబ్లికేషన్స్. 123 పేజీలు—వెల: రూ. 2—50.

అమ్మకాని అమ్మ "ఇంకో అమ్మ". ధనవంతుడైన ఒక ముసలాయన సంతానంకోసం ఎన్నో(!) పెళ్ళిళ్ళు చేసుకుంటాడు. చివరికి లలిత అనే ఆమె ఆయన కోర్కె తీర్చబోయే లోగా చనిపోతాడు. లలిత గర్భాన్న పుట్టిన మధు కథా నాయకుడు. తల్లి బిడ్డలకు "ఇంకో అమ్మ" మల్లమ్మ పెద్ద దిక్కుగా వుంటుంది. మల్లమ్మ లలితకు సవతి. ధనాశతో చుట్టాలు లలిత చుట్టూ మూగితే మల్లమ్మ చేరనివ్వదు. ఓ అనాథ బాలికను వంద రూపాయలకు కొని, పెంచి మధుకిచ్చి పెళ్ళి చేస్తుంది. కథలో సామాన్య గృహ కల్లోలాలూ, అపార్థాలూ, విపరీతార్థాలూ ఉన్నాయి.

కథలో ఇంకో అమ్మ ఆత్మహత్య చేసుకుంటుంది. దానికి కారణం సరియైన బలంతో నిలవక, పేలవంగా వుంది. ఇతివృత్తం అసలే బలమైనది కాదు. హాస్యం పాలు చాలా ఎక్కువై కొన్నిచోట్ల వెగటిచ్చింది (సంవత్సరం తిరిగేలోగా నాన్నను స్వర్గలోకం ఆహ్వానించింది. పోతూ పోతూ వంశోద్ధారకుణ్ణి నన్ను ప్రసాదించారు—వంటివి) కథలో బలమైన కారణాలు లేకుండా మాత్ర దూషణ చాలా ఎక్కువ స్థాయిలో వుంది. ["నేను బ్రతకను నిన్ను చంపి నేను చచ్చిపోతా" ఆమె గొంతు మిదకి చేతులు పోబోయాయి—వంటివి] కథలో మధు పాత్ర మనతో మాట్లాడుతున్నట్టు, తన కథను నటరాజ రామకృష్ణగారిచేత రాయించుకున్నట్టు వ్రాశారు. కొంత ఎబ్బెట్టుగా ఉన్నాయి

— భూపతి

కొత్త ఇల్లు

రచయిత : తాళ్ళూరి నాగేశ్వరరావు. పేజీలు: 197. వెల రెండు రూపాయలు. దొరుకు చోటు: యం. శేషాచలం అండ్ కో మచిలీపట్నం, మద్రాసు, సికింద్రాబాదు.

గ్రంథకర్త చదువరులకు కొత్తగాదు. చాలా కథలు, నవలు రాశారు.

పుస్తకం చదువుకుంటూ పాత కొత్త కలయికలను గురించి ఎంత చక్కగా చిత్రించారో తెలిసికోవచ్చు. కథలో అనవసరమైన పాత్రలను తీసుకొని వచ్చి పాఠకులను గజిబిజిలో పెట్టలేదు.

ధర్మయ్యని ధర్మరాజుగానే చిత్రించారు. మనమడు దుర్గాప్రసాద్ చదువుకొని సంఘంలోని మార్పులను గమనించి తదనుగుణంగా నడిచాడు. కాని మనమనికి తాత ధర్మయ్యకు మధ్యలోనున్న రఘురామయ్య డబ్బు సంపాదించటం, హోదాలకు పోవడం, తండ్రి ధర్మయ్యను చూచి చూడకుండా వ్యవహరించడం ఈ రోజుల్లో చాలా పల్లెటూళ్ళలో ఏవిధంగా జరుగుతున్నదో అదేవిధంగా కథను మల్చారు

సుమతిని చెడు పిల్లను చేయకుండా మంచి, బాటలోకి లాక్కొచ్చి పాఠకులకు ఆమె ద్వారా చదువుయొక్క విలువ చూపించారు.

కథలో, తెలుగుతనం వుంది చదవ తగిన పుస్తకము


— 'సాధారణ'

శ్రీ సత్యనారాయణ శతకము

కర్త : శ్రీ గాడేపల్లి సోమసుందరశాస్త్రి. డెమ్మీ 27 పుటలు రు. వెల 70 పైసలు. ప్రకాశకులు—పద్మశ్రీ అండ్ కో, చిత్తూరు.

తెలుగు భాషలో శతకాలు ఎన్నో ఉన్నవి కొన్ని సంస్కృతానువాదాలు, కొన్ని స్వతంత్రాలు—స్వతంత్రాల సంఖ్యే ఎక్కువ. అట్టి శతకాల్లో ఇదొకటి. భర్తృహరి సంస్కృతంలో నీతి—శృంగార—వైరాగ్యములు ప్రధానంగా మూడు శతకాలు చెప్పాడు. తెలుగువారూ ఆ పద్ధతినే అనుసరించారు. కొన్ని కేవలం భక్తిని తెల్పేవి, కొన్ని

శృంగార శతకాలూ, కొన్ని నీతులను తెలిపేవి కానవస్తున్నాయి. ఈ శతకంలో తప్పవరంలో వెలసిన శ్రీ సత్యదేవుని సంబోధిస్తూ ఉన్న పద్యాలున్నాయి. రచయిత భక్తినే కాకుండా, వేదాంతాన్నీ, యోగ పద్ధతినీ వివరించే పద్యాలనూ, ఆధునికయుగంలో విజృంభించిన అత్యాచారాలూ, అవినీతులూ, రాజకీయాలూ మొదలయిన వాటినీ వివరించే పద్యాలను కూడా చెప్పారు. ఇది అన్ని విషయాలనూ వివరించేటట్లుండాలని ఆయన ఆశయమేమో! శైలి చాలా సరళంగానే సాగింది. 'సవరణ'లలో చేరని అచ్చు తప్పులే కాకుండా రచనలో కూడా కొన్ని పొరపాట్లు జరిగాయి. ఉదాహరణగా [భాగ్యాల్ని మ్మను జాటగా భరతునిన్ జాతి ప్రత్యక్షంగా' పుట 20 పం. 5] అనే దాన్ని చూడవచ్చు. ఇక్కడ ఛందస్సు పోయింది. ఇక్కడ 'భరతునిన్' లోని 'నిన్' తీసివేస్తే అర్థమూ చెడదు. ఛందస్సూ కుదురుతుంది కాని యతి పోతుంది. ఇలాటి వాటిని మరో ముద్రణలో సవరించుకోవలసి వున్నది.



పుస్తకాలు

అట్టమీద శ్రీ సత్యనారాయణుని వర్ణ చిత్రం చదువరులను ఆకర్షిస్తుంది.

బ్రహ్మ జిజ్ఞాస

ద్వితీయభాగం. గ్రంథకర్త: శ్రీ మ. రిచా. న. రామసుబ్బయ్య, క్రౌను సైజు 12+27+482 పుటలు. వెల రూ. 7—50 ప్రతులకు గ్రంథకర్త c/o శ్రీ ఎమ్. శ్రీరాములు, జిల్లా మునసబు, కర్నూలు

వేదాంత విద్యలో సమగ్ర కృషి చేసి, తాము తెలుసుకున్న విషయాలన్నింటిని సరళమూ సులభమూ అయిన భాషలో శ్రీ రామసుబ్బయ్య గారు వ్రాసిన 'బ్రహ్మజిజ్ఞాస'లో ఇది రెండవ భాగం. మొదటి భాగంలో అయిదు ప్రకరణాలున్నాయి. మొదటి ప్రకరణంలో జ్ఞానయోగం, రెండవ దానిలో రాజయోగం, మూడవ దానిలో కర్మయోగం వివరింప బడ్డాయి. నాలుగో ప్రకరణం భక్తి యోగాన్ని గురించి, అయిదవది ప్రపత్తిని గురించి వివరిస్తున్నాయి. భక్తి ప్రపత్తులను గురించి ఇంత విపులంగా వివరించిన గ్రంథం తెలుగులో యింతవరకూ రాలేదనుకుంటాను.

అద్వైతులు విశిష్టాద్వైతాన్ని గురించి గాని, విశిష్టాద్వైతులు అద్వైతాన్ని గురించి గాని విపులంగా వివరించడం అరుదు. ఈ రెండు మతాలనూ సమపక్షపాతంగా చూచే రచయిత అద్వైత మతాభిమాని అయినా, విశిష్టాద్వైత సంప్రదాయాలను విశదంగా వివరించడం మెచ్చదగినది. భక్తి, ప్రపత్తులకుండే తారతమ్యం సుస్పష్టంగా తెలుసుకోడానికి చివరి రెండు ప్రకరణాలూ చాలా ఉపకరిస్తాయి. విశిష్టాద్వైతంలో కూడా రచయిత చేసిన అపార కృషి ప్రశంసించ దగింది.

ఇది 'బ్రహ్మజిజ్ఞాస' రెండవభాగమయినా దీన్ని, అర్థం చేసుకోవడంలో మొదటి భాగం అపేక్షలేదు దేనికది ప్రత్యేక గ్రంథమే! మొదటిభాగంలో చెప్పిన విషయాలు ఇందులో కూడా సంగ్రహించ బడ్డాయి.

తమ జీవితాన్ని బ్రహ్మ జిజ్ఞాసకోసమే ధారపోసిన యోగివర్యులూ, విద్వత్తల్లజులూ దీన్ని ప్రశంసిస్తూ యోగ్యతా పత్రాలిచ్చారు. సాధారణమైన పుస్తకాలను అట్టే ఆమోద ముద్ర పడదు. అట్టి ప్రశంసలను పొందే అర్హత యీ గ్రంథానికి ఉన్నది. కఠిన విషయాలను సులభ పద్ధతిలో వివరించే శక్తి రచయితకున్నది. అది యీ గ్రంథంలో వ్యక్తమవుతూ ఉన్నది.

శ్రీరామసుబ్రహ్మణ్యంగారు మిగిలి వున్న మూడో భాగాన్ని కూడా త్వరలోనే వెలువరించి బ్రహ్మ జిజ్ఞాసువులకు సంపూర్ణంగా సంతృప్తిని కలిగిస్తారని ఆశిస్తున్నాను.

"అంగీరస"

అల్పజీవి

[నవల రచయిత: శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి ప్రచురణకు: విజయా బుక్స్. మొగల్రాజపురం, విజయవాడ—2. వెల: నాలుగు రూపాయలు.]

శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి నవల 'భారతి'లో చదివి ఆనందించి, చిన్న ప్రింటులో చిన్న పుస్తకంగా ఉన్నప్పుడు చదివి తృప్తి పడి, ఇప్పుడు రూపం చూచి చదివి మెచ్చుకొనిన పాఠకులు, మరొకప్పుడు మరో విధంగా చదివి సంతోషిస్తారు. ఈనాటి పాఠకుల భవిష్యత్తుంతానం భవిష్యత్తంతా మహాభాగ్యంగా చదువుకోంటుంది.

కీ. శే. గోపీచంద్ అసమర్థుని జీవయాత్ర చదివితే ఎంత ఆనందం కలిగిందో, అల్పజీవి చదివితేనూ అంతే! కథానాయకు లిద్దరూ అసమర్థులు, అల్పజీవులు.

నవల చివరి భాగాలు వ్రాసేటప్పుడు కథానాయకుడు సుబ్బయ్యమీద అసహ్యం కలిగిందని రచయిత చెప్పినంత మాత్రాన అందరకు అసహ్యం కలగదు. పాఠకులలో చాలా మందికి జాలి కలుగుతుంది.

సమాజంలోని ప్రతివ్యక్తి ఒక ప్రయోజనం సాధించడానికి సృజింప బడ్డాడు, లేదా నిర్ణయింప బడ్డాడని, నమ్మే, సిద్ధాంత దృష్టితో చూస్తే సుబ్బయ్య పిరికి వాడుగా ధైర్యంలేనివాడుగా, పనికి మాలిన వాడుగా కనిపించవచ్చు. అందువల్ల రచయితకు అసహ్యం కలిగివుండవచ్చు కాని సంఘంలో నిస్సహాయులుగా ఉన్నవాళ్లు అనేకులు. వాళ్ళందరినీ అసహ్యించుకొనే అవకాశం లేదు. ఉంటే హృదయశల్యం. పిరికివాడు, మోనగాడు, వ్యక్తిత్వం లేనివాడు, అనుమానం మనిషి, తన నీడను చూచి తానే బెదరిపోయేవాడు, పీడితుడు, తాడితుడు, బాధాసర్పదష్టుడు సుబ్బయ్య. అందరూ అలా వుండక పోవచ్చు. అయితే సుబ్బయ్య ఉన్నాడు. అతను మనిషి! పాత్ర కాదు!! అల్పజీవి నవలా కాదు! జీవితం!! జీవితంలోని ఒక మనిషిని ప్రేమతో, జాలితో, సానుభూతితో ఆదరంతో చూడటం కంటే చేయగలిగిందేమీ లేదు. శ్రీ రావి శాస్త్రి సుబ్బయ్యను తన సృష్టిగా అల్పజీవిలో పాత్రగా సిద్ధాంత దృక్పథంతో చూడటం వల్ల అసహ్యం కలిగి వుండవచ్చు. అయితే పాఠకులు సుబ్బయ్యను మనిషిగా తమలో ఉన్నవాడుగా చూస్తారు. అందువల్ల అసహ్యం కలగదు. సానుభూతి జాలి కలుగుతాయి. అల్పజీవి ఆనందం కలిగించే చక్కని సృష్టి! భవిష్యత్తరానికి తెలుగువాళ్ళు మిగుల్చుకోగల ఆస్తి!

—మనోరాజ

డాబా పిట్టగోడమీద. వెనుక బల్బులతో తిరుగుతున్న సుదర్శన చక్రం ఉన్న రాధాకృష్ణుల బొమ్మ ఉంది. ప్రక్కల ఉన్న గోడలకూ, కాంపౌండ్ గోడకూ పిడకలు తట్టి ఉన్నాయి చాలా. వాటి కమ్మనైన వాసన ఆ ముందు వాతావరణం అంతా నిండి ఉంది. ఒక ప్రక్కను లాటాకుల పాకలలో ఆరేడు ఆవులూ, గేదెలూ, నాలుగైదు దూడలూ ఉన్నాయి. ముందు వంకుల గోడమీదా డాబాపిట్ట గోడమీదా రకరకాల పూల మొక్కలు కుండీలలో ఉన్నాయి.

మేము అక్కడికి చేరుకునే టప్పటికి దంపతులిద్దరూ ఇంట్లోనే ఉన్నారు. వాళ్ళకు సంతానం లేపోవటాన్ని పిల్లల సందడి లేదు ఆ ఇంట్లో.

గౌరికి ఇంచుమించు నాన్న వయస్సే. లేక అంతకన్న రెండు మూడేళ్ళు ఎక్కువే ఉంటుంది. పచ్చగా పనసపండులా ఉన్న శరీరచ్ఛాయతో భారీగా, అంత ఎత్తుగా, నుదుట పెద్ద కుంకుమ బొట్టుతో, మెడ నిండని నగలతో, సన్నని పెద్ద కొప్పులో తురుముకున్న మల్లె పువ్వు చంద్రకాంతం పూలదండలతో, ... కలిసిన బంగారు రంగు గంధం పూతతో, ... చేసిన వ్రతపరికిణీతో ... ముదర ఆకు పచ్చ పూల పూల ఫోర్‌వాయిల్ చీరతో, జరీ అంచున్న ముదురు నీలి రంగు జాకెట్టుతో, కాళ్ళకు వెండి కడియాలూ అందెలూ, చేతులకు నిండుగా నీలి ఆకు పచ్చ గాజులతో... క్యాలెండర్లలో కనిపించే లక్ష్మీదేవి పార్వతీదేవి బొమ్మలను స్ఫురింపజేస్తున్నది ఆవిడ. ఆవిడ ప్రక్క అమ్మ నిల్చుంటే గంభీరంగా ఉన్న ఒక పెద్ద కొండ ప్రక్కను పార్కులో కృత్రిమంగా కొండపోలికలో తయారుచేసి పూల మొక్కలు పెంచిన చిన్న గుట్ట పెట్టినట్లుగా ఉంది నాకు. బుగ్గలలోనూ కళ్ళల్లోనూ చిందులాడే నవ్వులు చూస్తుంటే తానే ఒక తీయని కలగా జీవితంలో ఆవిడ తేలుతున్నట్లుగా అనిపించింది నాకు.

మా కారు వాళ్ళింటి ముందు ఆగగానే వాళ్ళు విస్తుపోయి ఎవరా అని ముందు చూసినా ఫలానా అని నాన్న తన పరిచయం చేసుకోగానే — చిన్నప్పుడు తనను అందరూ పిలిచే 'పొట్టియ్య' అనుమాట

గోదావరి ...

(38 వ పేజీ తరువాయి)

చెప్పగానే—వెంటనే గుర్తుపట్టి ఎంతో పొంగిపోయి మమ్మలను అందర్నీ ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించారు వాళ్ళు. లక్ష్మణస్వామి నాన్నను కౌగలించుకుని 'నువ్వురా పొట్టీ! ఎవరో అనుకున్నాను! ఇంత పెద్దవాడివయ్యావా? ఎన్నాళ్ళయింది నిన్ను చూసి! వెరీగుడ్! చాలా సంతోషంగా ఉందిరా!' అంటూంటే మా అందరికీ ఎంతో నిండుగా అనిపించింది. మమ్మల్ని మొదట ముందు వరండాలో కూర్చొబెట్టి కాఫీ, బిస్కట్లు, బత్తాయి పళ్ళు ఇచ్చారు వాళ్ళు. ఆ తరువాత గౌరీదేవి మమ్మల్ని తీసుకువెళ్ళి ఇల్లంతా స్వయంగా చూపించింది. సాంబ్రాణివత్తుల వాసనలు ఆలోపల అంతా దట్టంగా అలముకుని ఉన్నాయి అన్ని గదుల్లోనూ లేత నీలి రంగులో ట్యూబ్‌లైట్లు వెలుగుతున్నాయి గోడలనిండా టేకు బద్దీలమీద ముక్కోటి దేవతలలో పేరున్న ముఖ్యమైన దేవుళ్ళందరి బొమ్మలూ, రకరకాల రంగుల చిత్రపటాల్లో ఉన్నాయి. ఒక గదిలో చాలా ఫోటోలు ఉన్నాయి. ప్లాస్టిక్ పూలూ, లతలూ ప్రాకి ఉన్నాయి అన్నిచోట్లా

గోడలమీద. అలాటి వాటిని చూసినప్పుడల్లా మామూలుగా నాకు ఒళ్ళు మంట. అయినా ఆవేళ మటుకు, గౌరిదేవి తన గొంతులోని చైతన్యమూ, చిరునవ్వులోని లావణ్యమూ, పెదవులలోని మాధుర్యమూ, మనస్సులోని మార్దవమూ వాటి అన్నిటిలోనికీ అదృశ్యంగా విద్యుచ్ఛక్తిలా ప్రసరింపజేస్తూ ఉండడంవల్లనో ఏమో ఎంతో సజీవంగా నవనవలాడుతూ హాయిగొల్పుతూ కనిపించాయి. పడక గదిలో డబుల్ మంచమూ, చక్కగా పరిచి ఉంచిన పరుపూ, దిళ్ళూ, సిరిరంగు దోమతెరా, రేడియో, శృంగారోద్దీపకమైన క్యాలెండరు బొమ్మలూ ఉన్నాయి. అటువంటి ఇంట్లో సాధారణంగా ఊపిరి తిరగనట్లు అనిపించవలసినా ఆ రోజు మటుకు గౌరి హృదయ వైశాల్యం దానికీ సంక్రమించి నా మనస్సు ఆకాశంలో స్వేచ్ఛగా విహరిస్తున్నట్లు అనిపించింది నాకు. ప్రొద్దుటినుంచి ఆ ఇంట్లో అడుగుపెట్టేవరకూ బాగా ముడుచుకు పోయినట్లుగా ఉన్న నాన్న కూడా ఎంతో హాయిగా ఊపిరి పీల్చుకుని ఒక్కసారిగా నిండుగా విచ్చుకున్న పెద్ద సూర్యకాంతం పూవులా అయి, ఏ సంవత్సరాలనాటివో ఎన్నినాటి కబుర్లో మాట్లాడటం మొదలుపెట్టారు.

మాటల సందర్భంలో అంది గౌరి: 'జ్ఞాపకముందీ పొట్టయ్యా? ఒకప్పుడు ఒకసారి సంక్రాంతికి నా కోసమని ఎర్రటి గాజులు, బంగారు నీరులో వొంకు పెంకుల అంచులు పోసినవి, తెచ్చిపెట్టావు రెండు? నువ్విక్కడ హైస్కూల్లో చదువుతున్నప్పుడు? ఏదో స్కూల్లో నాటకంలో వేసిన వేషానికి ప్రయిజుగా వచ్చిన ఎబ్బుపెట్టె దుకాణంలో మార్చేసి తెచ్చానని చెప్పావు? ప్రతి సంక్రాంతికి పైకితీసి ఓసారి చూసుకుంటూ ఉంటాను, అవన్నీ పొట్టయ్య చిన్నప్పుడు ఇచ్చినవని! నా బొట్టు పెట్టెలో అడుగున ఉన్నాయి, చూపిస్తాను పద!'

నాన్నను లోపలికి తీసుకువెళ్ళింది ఆవిడ. అమ్మ మొహం చూసాను. ఎక్కడా అసూయ అన్న దాని జాడ కూడా కనిపించలేదు. నాన్న మనస్సు సంతోషంగా ఉన్నందుకు అమ్మ మనస్సూ నిండుగా హాయిగా అయిందనిపించింది నాకు. లక్ష్మణస్వామి

గోదావరి ...

వైపు చూశాను. అతడు రాధాకృష్ణతో రెయిన్‌ఫోర్స్‌డ్ కాంక్రీట్ గురించి ఏదో మాట్లాడుతున్నాడు. ఆ విషయంలో బాగా మునిగిపోయి, ఇంజనీర్లకన్నా కూడా బాగా తెలిసినట్లుగా అతడు మాట్లాడడని ఆ తరువాత రాధాకృష్ణ చెప్పాడు. నాకనిపించింది — చదువుకున్నాం సంస్కారవంతులం అనుకునే నరసింహంగారిలాటి వ్యక్తులకన్నా ఎన్నో మెట్లు పై అంతస్తులో ఉన్నాడు అతడు అని. ఇద్దరికీ ఎంత తేడా!

ఒక పది నిముషాల్లో తిరిగి వచ్చారు గౌరీ, నాన్నా. ఎంత చెప్పినా వినకుండా మమ్మల్ని భోజనానికి ఆ రాత్రి అక్కడే ఉంచేశారు వాళ్ళు.

'బ్రాహ్మణ్ణి మీరు పొట్టయ్యా! అందుకని అయ్యరు హోటలునించి తెప్పించాం భోజనం.' ఆగి చిలిపిదనం కళ్ళల్లో చిందులాడగా అంది ఆమె: 'అక్కడెవళ్ళ చేసినా, ముందు పెద్ద బోర్డుంది కదా బ్రాహ్మణ భోజన హోటేలు అని! అందుకని...'

నాన్న పకపక నవ్వి అన్నారు: 'నాకలాటి పట్టింపులేమీ లేవు! మొదట్లో మొదట్లో మా ఆవిడ పైన వచ్చి మంచినీళ్ళన్నా ముట్టేది కాదుగని క్రమక్రమంగా ఇప్పుడు ఎక్కడ ఎవళ్ళు చేసినా సరే ఏమ్మాటనకుండా తినేస్తుంది ఏదన్నా! ఒక్క మాంసం, చేపలూ, గుడ్లూ ముట్టుకోము అన్నది తప్పిస్తే మరే బాధా లేదు మాకు!'

గౌరి నాలిక కరుచుకుని అంది: 'అన్నన్నా! ముందే అడగవలసింది — అన్నీ చక్కగా నేనే వండి పెట్టేదాన్ని మా పొట్టయ్యకి. వాడి కుటుంబానికి! మడి వంటకి పనికి తగిన వేరే గిన్నెలూ గరిటెలూ ఉన్నాయి మాకు! సరేలే, ముప్పంకాయ కూరంటే ఎంతో ఇష్టం అంటుండేవాడివి చిన్నప్పుడు. చేసిపెడ్తాను తింటావా? అరగంట ఆలస్యం... అంతే!'

పకపక నవ్వి అన్నారు నాన్న: 'అంత కర్మనా గౌరీ!' ఆగి ఆనందం, బాధా రెండూ పెనవేసుకుపోయి వణికే గొంతుతో అన్నారు: 'నీ కిక్కడ బియ్యం, పప్పులూ లేవు సో అవి నన్ను తరిమేసి ఈ ఊళ్ళో మళ్ళీ ఈనాటి ఇంత ఆప్యాయంగా అన్నం పెట్టే చేయి కనిపిస్తుందా అనే వెతుక్కుంటూ వచ్చా నిక్కడికి!'

గౌరి రెప్ప వేయకుండా నాన్నవైపు చూస్తూ అంది: 'అదేమిటి పొట్టయ్యా? నీకేమిటి లోటని? చెప్పవూ, లక్ష్మీదేవిలాటి భార్యా, రత్నాల్లాంటి పిల్లలూ... వస్తానుండు' అని ఆమె లోపలికి వెళ్తుంటే అమ్మ కూడా లేచి ఆమె వెనుకే వెళ్ళింది.

'నువ్వు' 'ఒరే' అన్న పదాలు నాన్న విషయంలో అంత చనువుగా ఎవ్వరూ ఎప్పుడూ ప్రయోగించడం విననందుకు రాధాకృష్ణకు ఆశ్చర్యంగా అనిపించిందట. కానీ నాకు మటుకూ ఎంతో సహజంగా అనిపించింది ఆ ఆప్యాయమైన ఆత్మీయమైన పిలుపు వింటూంటే. నాన్న అలాటి పిలుపులకోసమే తెలుగుదేశం గురించీ తన చిన్నతనంగురించీ మాట్లాడినప్పుడల్లా ఇన్నాళ్ళూ తహ తహ లాడిపోతుండే వారేమో అని కూడా అనిపించింది నాకు. అసలు గౌరిదేవే కనుపించకపోతే ఆదేశం అంటే ఒక రకమైన ద్వేషంతో, ఎప్పుడూ చూడని నిరాశతో నాన్న ఉండిపోయేవారేమో అనుకుంటాను నేను.

ఎంత ప్రయత్నించినా అమ్మను చేయి పెట్టనీయకుండా గౌరి తానే స్వయంగా చేసిన ముప్పంకాయకూరా, అరటికాయ చిప్సూ, కరివేపాకు పచ్చడీ, సన్నబియ్యం వడియాలూ, అన్నీ సుష్టుగా ఆరగించి రాత్రి ఒంటిగంటకు లాడ్జింగ్సు చేరుకున్నాం.

మూడు గంటలకు మెలకువ వచ్చిన నేను పిల్లలందరమూ పడుకున్న మా గది తలుపు తెరుచుకుని బాల్కనీ మీదికి వెళ్ళాను. అవతల ప్రక్కగది బాల్కనీలో నిలబడి ఉన్నారు నాన్న. ఆకాశంమీద చందమామతో దోబూచులాడుతున్నాయి మబ్బులు. మెల్లిగా అన్నాను: 'చాలా బావుంది నాన్నా ఈరాత్రి!'

చిరునవ్వు నిండుకున్న మొహంతో అన్నారు నాన్నా:

'అవునమ్మా, సీతా! చాలా బావుంది. ఎందుకో ఎంతో హాయిగా అనిపిస్తుంది నాకు ఈనాడు! ఆ చిన్ననాటి గోదావరి మరిచిపోయినా గోదావరిమటుకు మరిచిపోలేదు నన్ను!' ●

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.


CASTOR
HAIR OIL
రెమి ®
సౌందర్యసాధనములు